మోజుల్ గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha


Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 211 పేజీలు: 12 వెల: 6.50

ఆర్థికాభివృద్ధి లక్ష్యాల 'జన్‌ధన్'కు పదేళ్లు

తమిళనాడు ఎంపికి రూ. 908 కోట్లు జరిమానా

9లో



బుధవారం కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కల్యాణ్ తదితరులు

# మూడేళ్లలో పోలవరం పూర్తి

- కేంద్రం అందిస్తున్న సాయంతో కుదిరిన నమ్మకం
- రూ. 992 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్
- తాజాగా రూ. 12,127 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్‌లు: మీడియాతో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు,పరిశ్రమలకు సంబంధించి రెండు నోట్స్‌ను కేంద్ర ప్రభుత్వం క్లియర్ చేసిందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అందిస్తున్న సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నా నమ్మకం కలుగుతొందన్నారు.పోలవరం ప్రాజెక్టుకు రూ.12. 127 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరిం చింది. పోలవరాన్ని 2027 మార్చిలోగా పూర్తి చేసేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేసారు. పోలవరం విషయంలో ప్రధాని మోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోలవరానికి కేంద్రం పెండింగ్ నిధులు ఇవ్వాలన్నారు. కేంద్రం ఇవ్వలేదని ఎప్పుడు పోలవరం పనులు ఆపలేదన్నారు.
2019లో పోలవరం ప్రాజెక్టుకు శనిగ్రహం ఆవరించింది. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులకు గ్రహణం పట్టిందన్నారు. 2021 నాటికి పోలవరం పూర్తి చేసి ఉండాలన్నారు.గత ప్రభుత్వ హయంలో కేంద్రం రూ.8వేలు కోట్లు ఇచ్చిందన్నారు. పిపిపి లేఖ కుడా రాసిందన్నారు. అయిదేళ్లగా పురుషోత్తమపట్టణం పట్టిసీమను ఉపయోగించుకోలేదన్నారు.తమ ప్రభుత్వం వాటిని ఉపయుక్తంలోకి తీసుకుని వచ్చిందన్నారు.ప్రధాని నరేంద్రమోడీని, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పాటిల్, అమిత్‌షాలను కలిసామన్నారు, వారికి నమ్మకం కలిగించామన్నారు. మళ్లీ పోలవరాన్ని గాడిలో పెట్టామన్నారు ప్రాజెక్టు పూర్తవుతుందన్న నమ్మకం కలిగిందన్నారు. >>2

## పోలవరం ఎడమ ప్రధాన కాల్వ
# సామర్థ్యం పెంపు

రివర్స్ టెండరింగ్ విధానం, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు

ఇ- కేబినెట్ నిర్ణయాలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమరాష్ట్రంగా నిర్మించే దిశలో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు అడుగులు వేయాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసంచేస్తే మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ఆ దిశలో మనం ప్రజామోద చర్యలు చేపడుతు >>2

# అమరావతికి అక్టోబర్‌లో ప్రపంచ బ్యాంక్ రుణం

## రాజధానిలో పర్యటించిన డబ్ల్యుబి, ఎడిబి ప్రతినిధులు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు అక్టోబరులో రాష్ట్రప్రతిపాదిత నిధులను అందించే అవకాశం ఉంది.వరల్డ్‌బ్యాంకు, ఎడిబి ప్రతినిధుల అమరావతి పర్యటన ముగిసింది. అమరావతి నిర్మాణానికి రుణం సమకూర్చేందుకు ఈ రెండు బ్యాంకులు ముందుకు రావడంతో వాటి ప్రతినిధులు ఈ ప్రాంతంలో ఈనెల 20 నుంచి పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సిఆర్‌డిఎ ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించారు. రెండు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు. సిఆర్‌డిఎ కమిషనర్ కాటమనేని భాస్కర్, అధికారులతో భేటీ అయ్యారు.
అమరావతి బృహత్ ప్రణాళిక మౌలిక వసతుల పరిస్థితి రైతుల ప్లాట్ల అభివృద్ధి కోర్టు కేసులు, రైతుల భాగస్వామ్యం భూసమీకరణలో వారి మద్దతు వరద నిర్వహణ, పర్యావరణం అంశాల గురించి చర్చించారు. వీరు వచ్చే నెల మూడో వారంలో మరో దఫా రానున్నారు. అప్పుడు రుణం గురించి మరింత స్పష్టత రానుంది. ఇప్పటికే అమరావతి పునర్నిర్మాణానికి సంబందించి రూ.15వేల కోట్లకు సిఆర్‌డిఎ డిపిఆర్‌ను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఈనెల 30న విదేశీ రుణాలను పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ విభాగం ఆ నివేదికను పరిశీలించనుంది. అనంతరం ప్రతిపాదనలను ప్రపంచ బ్యాంకు ఏడీబీలకు పంపనుంది అక్టోబరులో ఈ బ్యాంకుల బోర్డు >>2



జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద



శ్రీశైలం డ్యాం నుంచి సాగర్‌కు విడుదలవుతున్న వరద

# 45గేట్లు ఎత్తి దిగువకు..

జూరాలకు పోటెత్తిన వరద

3,03,824 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదు

మళ్లీ తెరుచుకున్న శ్రీశైలం డ్యాం గేట్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త :** కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద పెరిగింది. కర్ణాటలోని ఎగున నుంచి జూరాల డ్యాంకు భారీగా వరద నీరు వచ్చిచేరుతున్నది. బుధవారం జూరాలకు సాయంత్రం 6గంటల వరకు అందిన సమా చారం మేరకు 2,44,000 క్యూసెక్కుల వరద చేరగా 45గేట్లు ఎత్తి స్పిల్ వేద్వారా 2,86,740 క్యూసెక్కులు దిగువకు వదిలారు. పవర్ హౌజ్ ద్వారా 14వేల892క్యూసెక్కులు వదిలారు. జూరా లలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీ లకు గానూ ప్రస్తుతం 8.512టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడమ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 650, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 50, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 3,03,824 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.
- నారాయణపూర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మధ్యాహ్నం 1గంట సమాచారం మేరకు ప్రాజెక్టుకు 1,55,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు అయింది. దీంతో ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 178910 క్యూసెక్కులు దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.16మీటర్లు, 28.49 టిఎంసిల నీట్టిమట్టం ఉన్నది.

**శ్రీశైలం డ్యాం 4గేట్లు ఎత్తివేత**

శ్రీశైలం జలాశయం ఏట్లు మళ్లీ తెరుచుకున్నాయి. ఈ ఏడాది ఇది రెండోసారి. బుధవారం సాయంత్రం 6గంటలకు డ్యాం అధికారులు అందించిన సమాచారం మేరకు జలాశయానికి జూరాల గేట్ల ద్వారా 2,85,000,పవర్‌హౌజ్ ద్వారా 25,585, సుంకేసుల ద్వారా 1,368క్యూసెక్కుల వరద వచ్చి చేరగా మొత్తంగా 3,11,953క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ఏపీ పవర్ హౌజ్‌కు 30,826క్యూసెక్కులు, తెలంగాణ పవర్ హౌజ్‌కు 37822క్యూసెక్కులు విడుదల చేయగా స్పిల్‌వే ద్వారా 1,12వేల300 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు.

రూ. 175 కోట్ల అక్రమ లావాదేవీలు

## హైదరాబాద్‌లో ఎస్‌బిఐ మేనేజర్ సహా
# ఇద్దరు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** నగరంలోని షంషీర్‌గంజ్ ఎస్‌బిఐలో వెలుగుచూసిన 175 కోట్ల రూపాయల అక్రమ లావాదేవీల కేసుకు సంబంధించి బ్యాంకు మేనేజర్ సహా మరో నిందితుడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన నిందితుల సంఖ్య నాలుగుకు చేరింది. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న సైబర్ నేరగాళ్ల ముఠా కు చెందిన సైబర్ కేడీలు ఇటీవల భారత్‌లో అమాయకులను ముంచి కొల్లగొట్టిన వందల కోట్ల రూపాయల నిధులలో 175 కోట్ల రూపాయలను పాతబస్తీలోని షంషీ ర్‌గంజ్ ఎస్‌బిఐ నుంచి ఆరు కరెంటు ఖాతాల ద్వారా డ్రా చేయడం తెలిసిందే. ఈ ఆరు ఖాతాలు ఆరుగురు సామాన్యులవిగా తేలింది. ఈ ఖాతాలను విజయనగర్ కా లనికి చెందిన మహమ్మద్ షోయబ్ తాఖీర్ (34), మొగల్‌పురాకు చెందిన మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్ (49) అనే ఇద్దరు ఆటో డ్రైవర్లు తెరిపించినట్లుగా తేలిం ది. తమకు తెలిసిన ఈ ఆరుగురికి కొంతమేర డబ్బులు ఆశచూపి కరెంటు ఖాతాలు తెరిపించి వీటిద్వారా 175 కోట్ల రూపాయలను కాజేయడం విదితమే. ఇలా కాజేసి న డబ్బులను మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లు క్రిప్టో కరెన్సీ సహా ఇతర మార్గాల ద్వారా దుబాయ్‌లో వున్న తమ బాస్‌లు సైబర్ కే డీలకు పంపారు.

# వైఎస్సార్సీకి భారీ షాక్

## రాజీనామా దిశలో
# ఎంపి మోపిదేవి



**విజయవాడ, ఆగస్టు28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీకి రాజీనామా చేసే దిశలో ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ ఉన్నట్లు కీలక సమాచారం.ఆయన వైకాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరనున్నట్లు చెబుతున్నారు.ఈ విషయంలో వెంకటరమణ గురువారం స్పష్టతను ఇవ్వనున్నట్లు సమాచారం.మోపిదేవి వెంకటరమణ మాజీ సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడు.గత ప్రభుత్వంలో ఆయన కొంత కాలం మంత్రిగాను పనిచేసారు. అనంతరం వైకాంగ్రెస్‌పార్టీ ఆదేశాలను అనుసరించి ఆయన మంత్రి పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లారు.2019 ఎన్నికల్లో ఆయన శాసనసభ ఎన్నికల్లో గెలవకపో వడంతో అప్పటి సిఎం >>2

## ఎమ్మెల్సీ పోతుల
# సునీత గుడ్‌బై



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి అనుహ్యంగా శాసనమండలి సభ్యురాలు రాజీనామా చేసారు.దీంతో పాటు ఎమ్మెల్సీ పోతుల సునీత పదవికి రాజీనామా చేశారు. పార్టీకి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌కు లేఖ పంపారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు శాసనమండలి కార్యదర్శికి లేఖ అందజేశారు. సునీత 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీకి,శాసనమండలి సభ్యత్వా నికి రాజీనామా చేసి అప్పటి అధికార వైకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికలకు కొద్ది నెలల నుంచే ఆమె వైకాంగ్రెస్‌పార్టీలో అంతర్గత కలహాల పట్ల అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అభ్యర్దుల ఎంపిక,పార్టీలో కొందరు నేతల వ్యవహార సరళిని ఆమె అప్పటి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. దాంతో ఆమె ఎన్నికల్లో అంత ఉత్సా హంగా పనిచేసిన పరిస్థితి లేదు.ఈ క్రమంలో పోతుల సునీత వైకాంగ్రెస్ పార్టీకి,ఎంఎల్‌సీ పదవికి రాజీనామా చేసారు.

# దేశంలో మరో 10 పారిశ్రామిక నగరాలు

రూ.28,602 కోట్లతో అభివృద్ధి

మరో 234 ఎఫ్ఎం రేడియోలు

భారతీయ రైల్వేలకు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులు

ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్రకేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పథకం కింద కేంద్రం 12 పారిశ్రామిక నగరాలను ఎంపికచేసింది. ఈ పారిశ్రామికనగరాలు బీహార్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్నాయి. మొత్తం 28,602 కోట్లతో వీటిని అభివృద్ధిచేసేందుకు నిర్ణయించింది. వీటిని అభివృద్ధిచేయడం ద్వారా 1.52 లక్షలకోట్ల పెట్టుబడులు వస్తాయని, తద్వారా పదిలక్షల ఉద్యోగాలు సృష్టించేందుకు వీలవుతుందని కేంద్రం అంచనావేసింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆమోదం తెలిపింది. దేశీయంగా ఉత్పత్తిరంగాన్ని అభివృద్ధిచేసి ఉపాధి కల్పనను పెంచేందుకుగాను ఈ నగరాలను వృద్ధిచేస్తామని వివరించింది. పదిరాష్ట్రాలపరిధిలోఈ ఆరు పారిశ్రామిక కారిడర్లు, పారిశ్రామిక పార్కులుఉంటాయి. ఇవన్నీ కేవలంపారిశ్రామిక నగరాలుగానే అభివృద్ధిచేయాలని వీటితోపాటు నివాసిత, వాణిజ్య సంస్థల ఏర్పాట్లు కూడా ఉంటాయని కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతాలన్నీ కూడా పారిశ్రామిక నగరాలకు మణిహారంగా నిలుస్తాయని చెప్పారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనుగుణంగా అంతర్జాతీయ వాణిజ్య సరఫరాచెయిన్‌లో భారత్ పాత్రను మరింత శక్తివంతంచేస్తుందని మంత్రి వివరించారు. ఎన్ఐసిడిపిగా చెపుతున్న ఈ ప్రాజెక్టులో 28,602 కోట్లు పెట్టుబడులు ఉంటాయి. ఈ పారిశ్రామిక ప్రాంతాలన్నీ కూడా ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పుర పాటియాలా, మహారాష్ట్రలోని డిఘి, కేరళలోని పాలక్కడ్, యుపిలో ఆగ్రా, ప్రయాగరాజ్, బీహార్‌లోని గయా, తెలంగాణలో జహీరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు, కొప్పర్తి, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్,పాలి నగరాలున్నాయి. ప్రజల రాకపోకలు, రవాణా సేవల పరంగా కూడా మరింతగా తీర్చిదిద్దుతాయి. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో భాగంగా ఈప్రాజెక్టులను చేపడుతున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు. ఈ ప్రాజెక్టులకు అదనంగా ఇప్పటికే నాలుగు ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. మరో నాలుగు ప్రస్తుతం పూర్తయ్యేదశలో ఉన్నాయి. వీటితోపాటే కేబినెట్‌లో మరో 234 చోట్ల ఎఫ్ఎం రేడియోలు ఏర్పాటుచేసేందుకు ఆమోదం లభించింది. ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి, హైడ్రో విద్యుత్‌ప్రాజెక్టుల కోసం రాష్ట్రప్రభుత్వాలు ఈక్విటీ భాగస్వామ్యం ప్రోత్సహించాలని కేబినెట్ నిర్ణయించింది. కేంద్ర ఆర్థికసాయం కోసం ఈక్విటీ భాగస్వామ్యం కూడా తప్పనిసరి అని తేల్చారు. వ్యవసాయ రంగ మౌలికవనరుల నిధిని మరింతగా విస్తరించేందుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది.అలాగే భారతీయ రైల్వేల్లో మల్టీ ట్రాకింగ్‌ప్రాజెక్టు ఏర్పాటుకు కూడా ఆమోదం తెలిపింది.

# కడప పారిశ్రామికాభివృద్ధికి 'ఇండస్ట్రియల్ హబ్' మంజూరు

- రూ. 2137 కోట్లతో ఏర్పాటు: కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్
- 54 వేల మందికి ఉపాధి




**రాజంపేట అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పారిశ్రామిక హబ్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కడప ప్రగతికి ఇండస్ట్రీయల్ హబ్ మణిహారంగా మారనుంది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం దేశవ్యాప్తంగా 12పారిశ్రమిక హబ్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. అందులో కడప జిల్లాలో కొప్పర్తిలో పారిశ్రామిక హబ్‌ను 2137కోట్ల వ్యయంతో ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటన చేశారు. 2596ఎకరాల్లో పారిశ్రామిక అభివృద్ధి చేపడతామని పేర్కొన్నారు. తద్వారా 54వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కాగా జూలై 24న కేంద్ర బడ్జెట్‌లో కడపలో పారిశ్రామిక ప్రగతికి కీలక నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మళా సీతారామన్ ప్రకటించిన విశయం తెలిసిందే. అయితే బడ్జెట్‌లో తీసుకున్న ఈ నిర్ణయం తాజాగా కేంద్ర మంత్రి ప్రకటనతో పారిశ్రామిక ప్రగతి పరుగులకు అవకాశం ఏర్పడింది. వైసీపీ హయాంలో కడప పారిశ్రామిక ప్రగతి ఆశించిన స్థాయిలో జరగలేదు. కొంతమేరకు పనులు జరిగిన కొన్ని కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక పార్క్‌లో ఏర్పాటుఅయిన ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదు.
ఏపీఐఐసీకి కొప్పర్తి పారిశ్రామిక పార్కులు 9వేల ఎకారాల భూములు అందుబాటులో ఉన్నాయి. వైజాగ్, చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా కొప్పర్తి పారిశ్రామిక వాడను కూడ హబ్‌గా ప్రకటించిన నేపథ్యంలో మహర్దశ లభించే అవకాశం ఉంది. ఇప్పటికే కొప్పర్తి పారిశ్రామిక వాడలో డిక్సన్ కంపెనీ ఉత్పత్తులు ప్రారంభించి 2300మందికి ఉపాధి కల్పిస్తోంది. అలాగే మౌళిక సదుపాయాలు కూడ కల్పించేందుకు ఇప్పటికే అడుగులు పడ్డాయి. బ్రహ్మంసాగర్ నుంచి నీటి సౌకర్యం కూడ ఏర్పాటుచేశారు. పారిశ్రామిక ఉత్పత్తులను రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ కూడ ఏర్పాటుచేసేందుకు టెండర్లు కూడ పూర్తయ్యాయి. తాజాగా కేంద్రం ప్రకటన కడప పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో దోహదం చేయనుంది.

# హైదరాబాద్‌కు చేరుకున్న కవిత

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలల పాటు తీహాడ్ జైల్లో వుండి మంగళవారం నాడు బెయిల్‌పై విడుదలైన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బుధవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. అంతకు ముందు ఆమె లిక్కర్ స్కాంకు సంబంధించి ఢిల్లీ ట్రయల్ కోర్టులో వర్చువల్‌గా ఢిల్లీ లోని బిఆర్ఎస్ కార్యాలయం నుంచి హాజరయ్యారు. ఈ కేసు విచారణ వాయిదా పడిన తరువాత ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం ఢిల్లీ నుంచి బయలుదేరి సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. కవిత వెంట ఆమె సోదరుడు మాజీ మంత్రి కెటిఆర్, మరో మాజీ మంత్రి హరీష్ రావు, భర్త అనిల్ కుమార్, ఎం పి వృద్దిరాజు రవిచంద్ర తదితరులు వి మానంలో హైదరాబాద్‌కు వచ్చారు.

29-8pg2exHMNWJQE.qxd:29-8pg2exHMNWJQE.qxd 01/01/01 8:15 AM Page 1



# సామర్థ్యం పెంపు

>> న్నామన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. కాగిత రహితంగా ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం ఈ-క్యాబినెట్ నిర్వహించింది. ఆ తర్వాత వచ్చిన వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు. తిరిగి ఈ విధానాన్ని టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం మళ్లీ దాన్ని పునరుద్ధరించింది. మంత్రి మండలి అజెండా మొదలుకొని నోట్స్ వరకు ప్రభుత్వం ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందచేసింది. ఈ-క్యాబినెట్ నిర్వహణపై మంత్రుల పిఎలకు సాధారణ పరిపాలనకు శాఖ ఇప్పటికే శిక్షణ ఇచ్చింది. అయినప్పటికి క్యాబినెట్ భేటీకి ముందు కొద్దిసేపు మంత్రులకు శిక్షణ ఇచ్చారు. మంత్రిమండలి వైకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని క్యాబినెట్ రద్దు చేసి, గతంలో ఉన్న సంప్రదాయ టెండరింగ్ పద్ధతినే పునరుద్ధరించే ప్రతిపాదనపై సుదీర్ఘకాలం చర్చించింది. సాగునీటి సంఘాల ఎన్నికలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసే వీలుంది. పోలవరం ఎడమ ప్రధానకాల్వ సామర్థ్యం 6వేల క్యూసెక్కులకు పెంపుపైనా చర్చించారు. ఆ దిశలో మంత్రి మండలి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ పైనా చర్చించింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని మంత్రి వర్గం రద్దు చేసింది. పాత విధానం లోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అబ్కారీ శాఖ పునర్వవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దుకు ఆమోదం తెలిపింది. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో తొలగింపు, నాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అంగీకారం తెలిపింది. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ పనుల్లో ప్రస్తుత కాంట్రాక్ట్ సంస్థనే కొనసాగించేందుకు అనుమతినిచ్చింది.

వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ క్యాబినెట్ భేటీ నిరుద్యోగులకు శుభవార్తను తెలిపే దిశలో నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి ఎపి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే పౌరసర ఫరాల శాఖకు సంబంధించి 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటైన క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై క్యాబినెట్‌లో చర్చ సాగింది. 2014లో చివరిసారిగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫొటోలతో కూడిన పాసు పుస్తకాల స్థానంలో కొత్తగా 21 లక్షల పుస్తకాలను రైతులకు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే గత ప్రభుత్వం 77 లక్షల సర్వే రాళ్ళపై ముద్రించిన ఫొటోలను చెరిపి వాటిని వినియోగించుకునే విషయం పైనా చర్చసాగింది. కొత్తగా 2,774 రేషన్ షాపుల ఏర్పాటుపై క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. విజన్ 2047 రూపకల్పనపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

ఎపిలో కొత్త మద్యం పాలసీ తెచ్చే అంశంపైనా క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలు వచ్చాయి. ఉచిత ఇసుక విధానాన్ని సులభతరం చేసేందుకు తీసుకునే నిర్ణయాల పైనా క్యాబినెట్‌లో మంత్రులు, ముఖ్యమంత్రి చర్చించారు.

**మంత్రుల వందరోజుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టు**

వంద రోజుల పనితీరుపై మంత్రులకు ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వనున్నట్లు సిఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. జనసేన మంత్రుల రిపోర్టు పవన్ కల్యాణ్‌కు అందజేస్తామని చెప్పారు. కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు వివాదాస్పదంగా వ్యవహరించడంపై చంద్రబాబు సీరియస్ అయినట్టు తెలిసింది. కొందరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని మండిపడ్డారు. కుటుంబ సభ్యుల ప్రవర్తన మితిమీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు ఎమ్మెల్యేలదే అని వెల్లడించారు. ఒకరిద్దరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వం చేసే మంచి అంతా పోయి నేతల తీరే హైలెట్ అవుతోందని సిఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం క్యాబినెట్ భేటీ ముగిశాక అంతర్గతంగా రాజకీయ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.

రివర్స్ టెండరింగ్ విధానంపై ముఖ్యమంత్రి మంత్రుల మధ్య కీలక చర్చ జరిగింది. గత ప్రభుత్వం మాయ చేయడానికే రివర్స్ టెండరింగ్ విధానం ప్రవేశపెట్టిందని మంత్రులు అభిప్రాయ పడ్డారు ఇసుక పాలసీ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టే ఏ అంశంలోను మంత్రులు వేలు పెట్టవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కుటుంబసభ్యుల ప్రాధాన్యత తగ్గించాలని ఆదేశించారు.

అన్నా క్యాంటీన్స్. అమరావతి రాజధాని నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమి 2.0ను అమలులోకి తెస్తున్న నేపథ్యంలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం పెంచాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశంలో మాట్లాడుతూ మన నిర్ణయాలు అభిప్రాయాలు నేరుగా సిఎం చంద్రబాబుకే తెలపాలన్నారు. శాఖా పరమైన నిర్ణయాల విషయంలోను ముఖ్యమంత్రి అనుమతి అనంతరమే ప్రకటన చేయాలన్నారు.



బుధవారం హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణారావులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

# హైకోర్టుకు ఇద్దరు శాశ్వత జడ్జిలు

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణారావు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వారితో ప్రమాణం చేయించారు. ఇప్పటి వరకు వీరిద్దరూ అదనపు న్యాయమూర్తులుగా ఉన్నారు. వారిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని ఈ నెల 13న సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల ఆమోద ముద్ర వేశారు. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. డిగ్రీ వరకు అక్కడే చదివారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 2008లో నేరుగా జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. ఫ్యామిలీ కోర్టు, ఎస్సీ, ఎస్టీ కోర్టు, సిబిఐ కోర్టు, వ్యాట్ ట్రిబ్యునల్ చైర్మన్, విశాఖపట్నం, ప్రకాశం, తూర్పు గోదావరి జిల్లాలకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందారు.


జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణారావు స్వస్థలం కృష్ణాజిల్లా చల్లపల్లి. 1994లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2007లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందారు. మరోసారి పదోన్నతిని పొంది 2016 నుండి అదనపు జిల్లా జడ్జిగా శ్రీకాకుళం, తిరుపతిలో న్యాయసేవలు అందించారు. గుంటూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తుండగా హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందారు.

# మూడేళ్లలో పోలవరం పూర్తి

>> చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కేంద్రానికి ధన్యవాదాలు, పోలవరం చాలా సున్నితమైన ప్రాజెక్టు, అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలన్నారు. గోదాట్లో మునిగిన పోలవరం మళ్లీ గట్టెక్కింది. ఇప్పుడు కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించడం మంచిదని విదేశీ నిపుణులు తెల్చి చేప్పారు. రూ.992 కోట్లుతో కొత్త డయాఫ్రమ్‌వాల్ నిర్మిస్తామన్నారు. 41.15 మీటర్ల ఎత్తులో మొదటి దశ ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలన్నది మా లక్ష్యం అన్నారు. పోలవరం నిర్మాణం త్వరిత గతిన నిర్మించే దిశలో ప్రభుత్వం అడుగులు ఉంటాయన్నారు. పరిశ్రమల విషయంలో మన ప్రభుత్వం పెట్టిన నోట్స్‌ను కేంద్రం అంగీకరించిందని సిఎం చంద్రబాబునాయుడు ఇదే మీడియా సమావేశంలో తెలిపారు..దేశంలో మొత్తం 12 పారిశ్రామిక కారిడార్‌లు నిర్మిస్తుంటే ఎపిలో మూడు కారిడార్‌లు అందులో ఉన్నాయన్నారు. వీటి విలువ మొత్తం రూ.28వేల కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించా రన్నారు. కడప జిల్లా కొపర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పారిశ్రామిక హబ్‌లు వస్తున్నట్లు తెలిపారు. కృష్ణ పట్టణానికి కుడా అనుమతి నిచ్చారు. నక్కపల్లి ఫార్మా క్లస్టర్ కుడా వస్తోంద న్నారు. ఇవన్ని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కారణమవుతాయన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రానికి మంచి రోజు అని చంద్రబాబు అన్నారు

# ఎంపి మోపిదేవి

>> జగన్ ఆయనకు ఎంఎల్‌సి పదవి కట్టబెట్టి మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అయితే అప్పటి మంత్రి వర్గంలో ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవిలను శాసనసభ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలిపారు. రాజ్యసభ సభ్యునిగా మోపిదేవి వెంకటరమణ వ్యవహరిస్తున్నారు.



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం

# అక్టోబర్‌లో ప్రపంచ బ్యాంక్ రుణం

>> సమావేశాలు జరగనున్నాయి. వాటిలో అమరావతి నిర్మాణానికి సంబంధించి రుణ ప్రతిపాదనలపై చర్చించి ఖరారు చేసే అవకాశముంది. అమరావతి ప్రాంతంలో పర్యటన ముగిసిన అనంతరం సిఎం చంద్రబాబును ప్రపంచబ్యాంకు ప్రతినిధులు కలిసి, రుణం మంజూరు పట్ల సముఖత వ్యక్తం చేసారు.

# ఎపిని ఇంధన సామర్థ్య రాష్ట్రంగా మార్చుతాం

## - సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను బెస్ట్ ఎనర్జీ ఎఫిషియంట్ రాష్ట్రంగా మార్చుతామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టామని అన్నారు. సచివాలయంలో ఈఈఎస్ఎల్ సీఈఓ విశాల్ కపూర్, ఆ సంస్థ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ పెంచడానికి చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. పిఎంఎవై పథకంలో భాగంగా ఇళ్లకు ఇంధన సామర్థ్య పరికరాలు సబ్సీడీలో అందించడం, సబ్సీడీలో ఈ సైకిల్ ప్రభుత్వ ఉద్యోగులకు విద్యుత్ పరికరాలు సబ్సీడీలో అందజేయడంతో పాటు పలు అంశాలపై ఈఈఎస్ఎల్ సంస్థ ప్రతినిధులు సీఎంతో చర్చించారు. ఎలక్ట్రిక్ సైకిళ్లను సబ్సీడీలో డ్వాక్రా మహిళలకు విద్యార్థులకు అందిస్తామని ఈఈఎస్ఎల్ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎలక్ట్రికల్ సైకిల్ మోడల్స్‌ను సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఈఈఎస్ఎల్‌తో గృహ నిర్మాణ, ఇంధన, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మున్సిపల్ సహా పలు కీలక విభాగాలు కలిసి పనిచేస్తాయన్నారు. ఇందన సామర్థ్యంలో రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఆర్థికంగా పర్యావరణ పరంగా లబ్ది చేకూరేలా విధానాలు ఉండాలని, ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈఎస్ఎల్ ప్రతినిధులకు సూచించారు. ఆర్టీసీలో కూడా పెద్ద ఎత్తున విద్యుత్ వాహనాలను ప్రమోట్ చేస్తున్నామని, ప్రభుత్వ భవనాల్లో కూడా సోలార్ వినియోగం పెంచబోతున్నట్టు తెలిపారు. ఎనర్జీ జనరేషన్‌తో పాటు సేవింగ్ కూడా ముఖ్యమని సీఎం అన్నారు. స్వల్పకాలి ప్రయోజనాలతో పాటు దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. గతంలో రాష్ట్రంలో 25 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటుచేశామని, కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటి నిర్వహణను గాలికొదిలేసిందని అన్నారు. దీని వల్ల 60 శాతం వీధి దీపాలు మాత్రమే వెలుగుతున్నాయని అన్నారు. త్వరలో మళ్లీ ఎల్ఈడీ దీపాల వెలుగులు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వివరించారు.

# వైఎస్సార్సీ నుంచి వెళ్లే ప్రసక్తి లేదు..

## -ఎంపి విజయసాయి



**విశాఖపట్నం ఆగస్టు 28, ప్రభాతవార్త:** తాను వైఎస్సార్సీ పార్టీకోసం అంకితభావంతోపాటు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసానని ఎంపి విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఒక సంస ద్వారా వ్యాప్తి చెందుతున్నటువంటి నిరాధా రమైన ఆరోపణలు తాను ఖండిస్తున్నానని వైఎస్సార్సీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి తెలియ పరిచారు. రాష్ట్రంలో తనను ఎదుర్కొనలేక తనను అడ్డంపెట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేసారని ఇప్పటికి వాటిని నిరూపించలేక పోయారని ఆయన తెలిపారు. ఒక ప్రముఖ మీడియా విభాగంలో తాను వైఎస్సార్సీ నుండి వైదోలగి మరో రాజకీయ పార్టీలో చేరుతున్నాట్లు వస్తూన్నా వార్తలు అవాస్తవమని ఆయన తెలిపారు.

# సిఎం చంద్రబాబుతో బిజెపి నేతల కీలక భేటీ

**విజయవాడ.ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండున్నర నెలలు దాటింది. ఇక నామినేటెడ్ పదవులపై టీడీపీ నాయకులు పలు ఆశలు పెట్టుకున్నారు. పొత్తులో భాగంగా ఎంఎల్ఏ సీట్లు త్యాగం చేసిన టిడిపి సీనియర్ నేతలు, మాజీ మంత్రులు కీలక నామినేటెడ్ పదవులు దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. అయితే ప్రభుత్వంలో టీడీపీ భాగస్వామ్యంగా ఉన్న జనసేన, బీజేపీ నేతలు కూడ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు. దీంతో నామినేటెడ్ పదవుల నియామకాలలో ప్రతిష్టంబన కొనసాగుతోంది. ఈ తరుణంలో బిజెపి కీలక నేతలు టిడిపి అధినేత, సిఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఇది రాజకీయంగా ప్రాధాన్యతను సంచరించుకుంది. సిఎం చంద్రబాబుతో బిజెపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేష్వరి భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు కూటమిలో నెలకొన్న అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. అలానే నామినేటెడ్ పదవుల్లోను బిజెపి నేతలకు ప్రాధాన్యతనివ్వాలని కోరినట్లు సమాచారం. చంద్రబాబుతో భేటీకి ముందు విజయవాడ లోని పురంధరేశ్వరి నివాసంలో బిజెపి నేతలు సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీ సిఎం రమేష్, రాష్ట్ర మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్‌రాజు, విప్ ఆదినారాయణరెడ్డి, ఎంఎల్‌ఏలు సుజనా చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డివ, డాక్టర్ పార్థసారధి, ఎన్.ఈశ్వరరావు, రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ తదితరులు పురంధరేశ్వరి నివాసంలో సమావేశమయ్యారు. తాజారాజకీయ పరిణామాలతో పాటు రాష్ట్రంలో పార్టీనిబలోపేతం చేయడం, నామినేటెడ్ పదవులు, జిల్లాల వారీగా ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

# వేములవాడలో ఇక నిత్యాన్నదాన సత్రం

**వేములవాడ, ప్రభాతవార్త:** తిరుమల తరహాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్న దాన సత్రాన్ని ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిఆరు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి మంత్రి బుధవారం రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న కార్తీక మాసంలోగా భక్తులకు నిత్యాన్న సత్రం అందుబాటులోకి తీసుకు వచ్చేందుకుప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు. రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ ఆలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామనిస్పష్టం చేశారు. రాజన్న కోడెల సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సిఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తుల కోసం బ్రేక్ దర్శనాన్ని అమలులోకి తీసుకు వచ్చామని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా. 1.38,
ఆరుద్ర సా. 4.39,
వర్జ్యం తె. 5.17-6.58,
దు.ఉ. 10.12-11.02, 2) మ. 3.12-4.02,
శుభసమయం : ఉ. 7.40-8.20,
సా. 4.15-5.20
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృషభం:** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. మిత్రుల కలయిక.

**కర్కాటకం :** గతంలో పోగొట్టుకున్న వస్తువులను దక్కించుకొంటారు. బాధ్యతలు రెట్టింపు కాగలవు.

**సింహం:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లాభిస్తాయి. సద్వినియోగం చేసుకోండి.

**కన్య :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**తుల :** వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. నూతన వస్తు, వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మకరం:** సోదరుల నుండి ధనలాభం పొందుతారు. కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పనులు సకాలంలో పూర్తి.

**మీనం :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat, KOKRAJHAR

Results of 28/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 272650
2nd Prize Rs.7000/- 52344
3rd Prize Rs.3500/-
08134 12945 18560 26197 37763
50469 67609 75162 96112 97350
4th Prize Rs.200/-
0831 0947 1807 4414 4791
5286 5397 6366 7943 8893
5th Prize Rs.100/-
0119 0290 1124 1362 1886
2470 3426 3830 4281 4910
6th Prize Rs.50/-
0397 2073 3671 5132 7086 8769
0506 2164 3680 5189 7139 8773
0534 2313 3982 5192 7214 8821
0625 2713 4129 5282 7224 8934
0661 2738 4202 5363 7389 9075
0790 2802 4231 5639 7420 9111
0857 2840 4466 5658 7705 9224
1098 2979 4574 5848 7735 9493
1263 3021 4630 5884 7795 9506
1280 3035 4714 5926 7869 9530
1343 3107 4921 6056 7921 9535
1415 3140 4938 6088 7955 9553
1529 3198 4952 6189 8214 9606
1583 3209 4973 6361 8242 9641
1640 3260 5010 6480 8257 9899
1663 3446 5053 6553 8290
1757 3567 5129 6602 8416

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 553220
2nd Prize Rs.7000/- 60568
3rd Prize Rs.3500/-
04115 12153 13838 18218 22194
23026 31581 59676 61608 98194
4th Prize Rs.200/-
1709 2381 4604 4837 6399
6749 7715 8105 8622 8794
5th Prize Rs.100/-
1110 1257 2559 2565 3615
3979 5094 5601 7148 7358
6th Prize Rs.50/-
0042 1832 2925 5098 6680 8317
0159 1926 2935 5149 6692 8569
0314 1954 2994 5224 6736 8606
0330 1969 3090 5225 6836 8626
0406 1977 3166 5440 6984 8722
0756 1999 3535 5522 7322 8803
0864 2151 3547 5528 7449 8837
0897 2165 3548 5604 7548 8850
0957 2224 3787 5778 7616 8936
1013 2288 3795 5781 7669 8992
1038 2430 4049 5836 7701 9040
1178 2452 4247 6330 7777 9268
1319 2466 4252 6362 7779 9648
1447 2531 4321 6367 7799 9736
1621 2545 4407 6525 7802 9775
1627 2652 4456 6541 8065
1743 2780 4552 6591 8232

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 371826
2nd Prize Rs.7000/- 50301
3rd Prize Rs.3500/-
07474 18571 19426 21310 25697
32461 48096 57084 85401 97674
4th Prize Rs.200/-
1195 1196 2101 5132 5621
6948 7891 8068 8805 9999
5th Prize Rs.100/-
2542 2696 4385 4566 4654
4774 5010 6169 6406 8603
6th Prize Rs.50/-
0043 1741 3237 5468 7358 8678
0047 1778 3428 5546 7405 8749
0054 1786 3433 5598 7491 8866
0225 2007 3513 5772 7499 8879
0422 2102 3571 5818 7579 8894
0453 2105 4072 6108 7684 8918
0552 2111 4319 6184 7726 8941
0638 2211 4416 6267 7772 8973
0740 2380 4539 6415 7841 9008
0742 2487 4568 6493 7913 9268
0863 2844 4806 6537 7991 9428
0964 2845 4878 6704 8065 9462
1279 2927 5017 6705 8114 9623
1500 2992 5077 7087 8194 9798
1560 2993 5221 7146 8413 9956
1626 3122 5329 7182 8578
1719 3205 5465 7226 8588

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 716146
2nd Prize Rs.7000/- 80100
3rd Prize Rs.3500/-
15496 27328 28276 32145 39862
42325 55441 81036 82164 89631
4th Prize Rs.200/-
1624 2211 2763 4111 4587
4706 5909 6101 7176 7424
5th Prize Rs.100/-
1062 2018 2047 2176 3388
6133 7531 7780 8942 9282
6th Prize Rs.50/-
0116 1415 3386 4826 6489 9084
0149 1528 3467 5010 6498 9146
0191 1793 3546 5040 6528 9181
0215 1844 3560 5086 6592 9290
0218 2023 3664 5112 6696 9335
0282 2035 3723 5219 6851 9408
0334 2056 3791 5244 7009 9430
0537 2235 3798 5410 7222 9431
0691 2270 3900 5430 7406 9462
0751 2305 3920 5571 7605 9479
0895 2443 3935 5645 7824 9634
1016 2602 4048 5717 7881 9706
1240 2986 4270 5723 7901 9813
1304 3126 4357 5856 8114 9901
1334 3183 4501 6226 8715 9970
1349 3213 4522 6238 9005
1406 3266 4790 6313 9023

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 957439
2nd Prize Rs.7000/- 37732
3rd Prize Rs.3500/-
06233 17481 19364 22958 39289
49803 51105 55450 60049 96056
4th Prize Rs.200/-
0085 0681 1066 2435 3054
3345 3766 5159 5344 6114
5th Prize Rs.100/-
0407 0525 0889 3676 4386
6557 7141 7699 8333 9779
6th Prize Rs.50/-
0050 2215 3433 5074 7065 8745
0176 2297 3472 5137 7101 8820
0599 2348 3698 5282 7107 8871
0603 2431 3789 5403 7413 8883
0665 2486 3944 5485 7509 8966
0747 2575 4130 5859 7554 9058
0873 2658 4180 6010 7777 9110
0875 2740 4242 6023 7827 9126
0904 2765 4344 6098 7861 9270
1259 2799 4346 6279 7868 9318
1409 2860 4347 6347 7932 9386
1466 2976 4757 6371 8105 9680
1648 3040 4829 6468 8131 9864
1761 3366 4831 6573 8282 9899
1878 3389 4876 6891 8325 9993
1976 3393 5063 6980 8339
2179 3411 5072 7058 8696

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 244180
2nd Prize Rs.7000/- 66456
3rd Prize Rs.3500/-
03139 09815 09958 12833 18018
44603 45397 55280 78773 79793
4th Prize Rs.200/-
0167 0249 2189 2663 4374
5106 5186 6591 7625 8807
5th Prize Rs.100/-
0542 2112 4962 5169 6309
8757 8782 8837 9100 9732
6th Prize Rs.50/-
0023 1877 3932 5482 7494 8853
0166 1927 4199 5554 7753 8916
0207 2007 4363 5876 7800 8936
0242 2382 4411 6033 7825 8950
0402 2557 4418 6104 7919 9003
0455 2678 4433 6184 7932 9080
0563 2816 4527 6326 7970 9322
0758 2829 4542 6443 8175 9611
0883 2905 4634 6544 8304 9618
0889 3059 4673 6763 8330 9650
1109 3175 4711 6873 8336 9660
1140 3218 4925 6994 8561 9713
1600 3408 5188 7155 8623 9739
1681 3555 5198 7317 8746 9825
1700 3598 5295 7320 8803 9984
1707 3836 5374 7335 8821
1866 3894 5403 7438 8823

## THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat, KOKRAJHAR

Results of 28/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 853230
2nd Prize Rs.7000/- 33840
3rd Prize Rs.3500/-
03676 03814 09061 09594 19361
42055 51361 62525 62544 80732
4th Prize Rs.200/-
1187 2565 2647 4848 4931
5114 5155 5531 7806 9213
5th Prize Rs.100/-
0963 1634 2291 4148 4728
5006 5068 5619 7020 8608
6th Prize Rs.50/-
0022 1656 2932 5344 7595 8933
0173 1790 3282 5348 7636 9046
0272 1901 3486 5666 7683 9127
0293 1950 3489 5896 7922 9163
0294 2074 3556 6065 8013 9292
0313 2103 3623 6341 8095 9316
0419 2205 3912 6433 8115 9330
0525 2267 4182 6495 8121 9484
0568 2298 4194 6650 8216 9545
0982 2356 4321 6850 8222 9592
1027 2389 4444 6859 8277 9639
1268 2433 4534 6871 8293 9761
1350 2686 4742 7073 8357 9863
1376 2729 4813 7100 8539 9873
1407 2758 5231 7107 8625 9996
1506 2791 5242 7242 8654
1611 2918 5328 7287 8662

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 177648
2nd Prize Rs.7000/- 92710
3rd Prize Rs.3500/-
04975 17861 31960 41451 54587
55897 60286 69501 83949 99366
4th Prize Rs.200/-
0017 1042 5003 6511 6930
7159 7880 8616 8809 9302
5th Prize Rs.100/-
1323 1363 1965 3083 4254
5081 7338 7382 9519 9747
6th Prize Rs.50/-
0048 2262 3630 5155 7268 8582
0054 2288 3727 5316 7274 8641
0108 2322 3766 5416 7693 8714
0241 2336 3855 5555 7727 8718
0626 2380 4020 5557 7790 8794
0680 2610 4114 6043 7812 8847
0744 2634 4396 6054 7918 8969
0861 2646 4444 6198 8051 9101
0869 2759 4488 6298 8120 9197
1804 2808 4496 6305 8212 9754
1810 2867 4656 6443 8276 9768
1931 2875 4739 6885 8331 9865
2074 3191 4876 7118 8364 9872
2080 3231 4902 7125 8411 9890
2097 3442 4908 7135 8508 9932
2211 3536 4937 7140 8531
2242 3543 4948 7157 8564

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745648
2nd Prize Rs.7000/- 28512
3rd Prize Rs.3500/-
04860 50122 55184 65895 72103
91653 91809 92532 94043 97807
4th Prize Rs.200/-
0945 3128 5711 6170 7096
8323 8393 8660 9406 9850
5th Prize Rs.100/-
1147 3426 3783 3785 5392
5456 5697 5718 6552 9911
6th Prize Rs.50/-
0162 2770 4061 5543 6601 8794
0451 2852 4229 5637 7001 8872
0596 3093 4324 5738 7065 8983
0634 3228 4527 5800 7156 9006
0688 3232 4534 5869 7261 9125
1049 3283 4554 5966 7485 9172
1231 3443 4597 6017 7582 9206
1419 3519 4744 6198 7588 9286
1449 3523 4770 6287 7642 9377
1655 3621 4829 6318 8005 9544
1714 3728 4962 6331 8039 9571
1873 3736 4975 6367 8068 9589
2013 3759 5061 6467 8091 9697
2233 3825 5255 6482 8195 9773
2245 3920 5388 6510 8202 9907
2487 3930 5438 6521 8243
2717 3984 5506 6534 8607

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 948981
2nd Prize Rs.7000/- 61774
3rd Prize Rs.3500/-
15382 26294 26505 26812 48202
59429 61446 72571 83607 94463
4th Prize Rs.200/-
0727 1899 3182 3685 4672
4879 8106 8658 8819 9117
5th Prize Rs.100/-
1731 4230 5356 5551 5801
6647 8685 9356 9367 9557
6th Prize Rs.50/-
0064 2196 3526 5171 6564 8451
0085 2307 3540 5275 6729 8964
0093 2352 3541 5520 6872 9049
0509 2371 3650 5648 7082 9296
0533 2506 3721 5825 7167 9335
0861 2551 3727 5920 7192 9414
0956 2607 3776 5959 7216 9440
1220 2657 4117 6130 7314 9479
1294 2751 4162 6136 7843 9499
1346 2772 4305 6180 7883 9513
1453 2872 4312 6186 7884 9569
1624 2897 4505 6195 8032 9763
1664 3069 4548 6220 8186 9798
1708 3158 4668 6443 8272 9904
1765 3161 4682 6458 8283 9913
1978 3468 4882 6519 8314
2026 3521 4949 6552 8384

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 469125
2nd Prize Rs.7000/- 82497
3rd Prize Rs.3500/-
14584 25436 25851 36596 47155
47626 58561 69270 71648 93397
4th Prize Rs.200/-
0115 0919 1177 3054 3101
3776 5448 5824 8213 9806
5th Prize Rs.100/-
0524 1830 2104 3540 6357
6636 7307 7401 8003 8836
6th Prize Rs.50/-
0109 1306 2725 4391 6460 8450
0265 1307 2732 4412 6595 8488
0272 1407 2893 4464 6748 8506
0493 1533 3226 4852 6802 8646
0497 1558 3228 4895 6829 8682
0508 1562 3266 5183 6943 8941
0548 1596 3430 5513 7125 9181
0696 1671 3445 5565 7186 9212
0803 1762 3514 5604 7193 9276
0813 1882 3759 5711 7196 9288
0823 1958 3836 5893 7263 9455
0828 2000 4035 5942 7389 9678
1006 2164 4191 5970 7450 9696
1076 2242 4333 6046 7617 9852
1079 2302 4342 6051 7794 9915
1172 2547 4349 6124 7975
1175 2588 4354 6364 8262

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 385900
2nd Prize Rs.7000/- 84764
3rd Prize Rs.3500/-
03485 10647 23271 26525 26924
44901 57025 62363 76007 79887
4th Prize Rs.200/-
1403 1424 3943 4933 6053
6243 6428 7212 7635 7805
5th Prize Rs.100/-
0068 1822 2585 4501 5080
6661 7276 8036 8378 8908
6th Prize Rs.50/-
0177 1720 3222 5038 7153 8977
0367 1780 3294 5321 7226 8996
0417 1869 3521 5355 7400 9045
0716 2030 3593 5366 7506 9090
0746 2170 3781 6042 7521 9139
0761 2241 3907 6054 7854 9165
0809 2451 3911 6109 7953 9182
0873 2503 4100 6419 8385 9335
1210 2696 4443 6607 8496 9387
1266 2708 4479 6642 8587 9403
1306 2787 4514 6652 8623 9679
1589 2829 4545 6668 8697 9735
1620 2854 4561 6773 8706 9816
1625 3022 4799 6837 8708 9914
1647 3095 4882 6838 8713 9942
1676 3124 4963 7010 8928
1702 3146 5002 7082 8956

## ఇచ్ఛాపురంలో స్వల్పంగా కంపించిన భూమి

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఆగస్టు 28 ప్రభాతవార్త** :శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో భూమి స్వల్పంగా కంపించింది. బుధవారం వేకువజామున 3.42 సెకన్ల సమయంలో రెండు సెకన్ల పాటు 4.2 సెకన్ల సమయంలో ఒక సెకను పాటు భూమి కంపించింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రత్తకన్న, గొల్లవీధి, తోటూరు, లాలాపేట, తదితర ప్రాంతాల్లో భూమి కంపించినట్లు గుర్తించామని స్థానికులు చెబుతున్నారు. అయితే ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజలకు మంచి చేసే దిశలో చర్యలు : మంత్రి పార్థసారథి



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సుపరిపాలనను అమలవుతుందని ఏపీ సమాచారశాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. మంత్రి మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనలన్నింటికి ఆమోదం లభించిందనారు. కొత్తగా ఏర్పాటు చేసే రేషన్ దుకాణాలోట్ల ఈ - పాస్‌మిషన్లు కొనుగోలుకు రూ.11.51 కోట్ల నిధులు విడుదలకు ఆమోదం లభించిందన్నారు. సాగు నీటి సంఘాలకు త్వరలోనే ఎన్నికలను నిర్వ హించాలని మంత్రిమండలిలో నిర్ణంయంచడం జరిగిందన్నారు. సీఎం పేషీ, సీఎంవో అధికారుల పేషీల్లో 71 పోస్టు భర్తీకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుందన్నారు. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను ఆమోదిస్తామన్నారు., చిత్తశుద్ధితో అమరావతి, పోలవరం ప్రాజెక్టులను నిర్మించాలని సీఎం చంద్రబాబు అనుకున్నారు. ఆ దిశలో కేంద్రానికి వాస్తవ పరిస్థితులు వివరించారు. కేవలం రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రులు అమిత్‌షా, పాటిల్‌ను కలుసు కున్నారు. కేంద్రం పోలవరం విషయంలో రాష్ట్ర ప్రతిపాదనలకు అంగీకరించింది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అంగీకరించింది. మూడుఇండస్ట్రీయల్ కారిడార్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి



**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఆగస్టు 28 ప్రభాతవార్త** అమెరికాలో ఎంఎస్ చదువుతున్న తెలుగు విద్యార్థి బీచ్‌లో మృతి చెందినట్లు కుటుంబీకులకు సమాచారం అందింది. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం మండపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తోన్న పెదిని కవిరాజురెడ్డి కుమారుడు పెదిని రూపేష్‌రెడ్డి (25) అమెరికాలోని డెలావర్‌లో ఉంటున్నాడు. హారీష్ బర్గ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ (సాఫ్ట్‌వేర్) చదువుతున్నాడు. పది నెలల క్రితమే అక్కడికి వెళ్లాడు. బుధవారం సాయంత్రం సరదాగా స్నేహితులతో కలిసి జార్జ్ లేక్‌కి బోటు షికారు కోసం వెళ్లాడు. మొత్తం ఆరుగురు స్నేహితులు అందరూ భారతీయులే కాగా ఆంధ్రా తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. అత్యంత ప్రమాదకరమైన ఈ సరస్సులో బోటింగ్ చేస్తూ సరస్సు మధ్యలో రాయిపై ఫోటోలు దిగేందుకు వెళ్లారు. ఫోటోలు తీస్తుండగా రూపేష్‌రెడ్డితో పాటు తెలంగాణకు చెందిన రాజీవ్ అనే మరో స్నేహితుడు సరస్సులో జారిపడ్డాడు. వీరిలో రాజీవ్‌కు ఈత రావడంతో మిగిలిన స్నేహితులు రక్షించగలిగారు. రూపేష్ ఈత రాక సరస్సులో మునిగిపోవడంతో కొద్దిసేపటికి మృతి చెందాడు అమెరికా పోలీసుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అమెరికా రెస్క్యూటీం గాలించి మృతదేహాన్ని గుర్తించారు. రూపేష్ మేనమామ కాతిల హేమసుందర్‌రెడ్డి అక్కడికి సమీపంలోని న్యూజెర్సీలో ఉద్యోగం చేస్తున్నారు. ఒడిశా మాతుబందనకు చెందిన కవిరాజురెడ్డి స్థానిక పంజావీధిలో నివాసం ఉంటున్నారు. మృతుడు తల్లి పెదిని దనవతి గాయనిగా సుపరిచితురాలు.

రూపేష్ చెల్లి రూపిక కూడా కిజికిస్తాన్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో డాక్టర్ వృత్తి కొన సాగిస్తున్నారు. ఏకైక కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు బోరు విలపిస్తుండడంతో వీరిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. మృతదేహం ఇచ్ఛాపురం చేరు కునేందుకు రెండు రోజుల సమయం పడుతుందని చెప్పారు.

## ప్రాణాంతకంగా మారిన జాతీయ రహదారి

### ఒకే రోజు మూడు ప్రాణాలు బలి

### రూరల్ పరిధిలో ఒకరు, పప్పూరు పరిధిలో ఇద్దరు



నాయనపల్లి రాజేష్ ఫైల్‌ఫొటో



యాడికి వద్దె శ్రీనివాసులు ఫైల్‌పొటో

**తాడిపత్రి, ఆగస్టు 28, ప్రభాత వార్త:** గుత్తి-తాడిపత్రి-కడప జాతీయ రహదారి బుధవారం ప్రాణాంతకంగా మారింది. గుత్తి-తాడిపత్రి మధ్యన పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి టోల్‌గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆర్జాస్ స్టీల్ కంపెనీ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. తాడిపత్రి మండలం బోడాయిపల్లికి చెందిన పుల్లమ్మ కొడుకు వివేకానంద(18) తాడిపత్రిలోని భవన నిర్మాణ పనులకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న స్కార్పియో వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యాడికికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులు(33), నాయనపల్లికి చెందిన బేల్దారి వద్దే రాజేష్(33)లు తాడిపత్రి వైపు నుంచి యాడికికి ద్విచక్ర వాహనంలో వస్తున్నారు. పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి టోల్‌గేటు -రైల్వేగేటు మధ్యకు రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు ఒకదానిపై ఒకటి పడిపోవడం, జోరున వర్షం కురుస్తుండటంతో మొదట ఆనవాళ్లు గుర్తించడం కష్టంగా మారింది. స్థానికుల సహకారంతో పోలీసులు ఎట్టకేలకు వివరాలు కనుక్కొని కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. యాడికికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులుకు ఆరేళ్ల తర్వాత కలిగిన ఆరు నెలల బిడ్డ, భార్య ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేటి నుంచి సీమలో పలు రైళ్లకు హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాతవార్త**రైలు ప్రయాణికుల సౌకర్యార్థం రాయలసీమ మీదుగా వివిధప్రాంతాల మధ్య తిరిగే పలురైలు సర్వీసులకు నేటి (గురువారం) నుంచి ఆరు మాసాలపాటు ప్రయోగాత్మకంగా హాల్టింగ్ (స్టాపింగ్) సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. ముంబై నుంచి నాగర్ కోయిల్‌వెళ్లే నెంబర్ 16339 ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 29 నుంచి, నాగర్ కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబర్ 02 నుంచి పీలేరు స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించారు. అలాగే తిరుపతి-కొల్హాపూర్- తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 30 నుంచి నందలూరు, ఓబుళవారి పల్లె స్టేషన్‌లోను, విశాఖపట్నం-క డప-శాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 17488/87 తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి నెంబరులోను, తిరుపతి- నిజామాబాద్- తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 12793/94 రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 నుంచి ఓబుళవారిపల్లె స్టేషన్‌లోను, కాచిగూడ నుంచి మధురై వెళ్లే నెంబర్ 22715 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 07 నుంచి,
మధురై నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 22716 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 08 నుంచి పీలేరు స్టేషన్‌లలో హాల్టింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## తిరుమల సమాచారం

## ఉత్సాహంగా కృష్ణాష్టమి ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో కృష్ణాష్టమి పర్వదినం మరుసటిరోజు బుధవారం సాయంత్రం సాంప్రదాయబద్దంగా ఉట్లోత్సవం జరిగింది. శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై ఆలయం లోపల నుండి వెలుపలకు వచ్చి తొలుత ఆలయం ముందు ఏర్పాటుచేసిన ఉట్లను యువకులు కొట్టగా పర్యవేక్షించారు. అక్కడ నుండి మెల్లగా మాఢవీధుల్లో విహరిస్తూ కోలాహలంగా యువకులు ఉట్లను కొట్టగా స్వామివార్లు ఉత్సాహంగా ముందుకు కదిలారు. అంతకుముందు మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా పెద్దజీయంగారి మఠంకు వేంచేపుచేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. రాత్రి 8గంటల వరకు ఎంతో ఉత్సాహంగా ఉట్లోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, ఆలయ పేష్కార్ శ్రీహరి ,అర్చకులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## టిటిడికి ఆటోక్లినిక్ వాహనం విరాళం




**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షమంది యాత్రికులు వస్తున్న తిరుమల ఘాట్‌రోడ్లపై ప్రయాణించే భక్తుల వాహనాలు మరమ్మతుకుగురైనా, ప్రమాదాలకు గురైనా వాటిని వెంటనే తిరుపతికి తరలించేందుకు వీలుగా ఆటోక్లినిక్ వాహనం అందుబాటులోకి వచ్చింది. బుధవారం ఉదయం చెన్నైకి చెందిన ట్రిటికో ఇంజనీరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ కార్తీక్ 8క్షల రూపాయలు విలువగల ఆటోక్లినిక్ లారీని విరాళంగా అందజేశారు. ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణావిభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డిఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకంగా ప్రథమచికిత్సాకేంద్రాలు

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4నుండి 12వరకు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా భక్తులకోసం 8చోట్ల ప్రథమచికిత్సా కేంద్రాలను టిటిడి ఏర్పాటుచేస్తోంది. బ్రహ్మోత్సవాలకు అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన వైద్యసేవలకు ఈ అదనపు ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటుచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే తిరుమల,తిరుపతిలో శాశ్వతంగా ఆరు డిస్పెన్సరీలు,ఆరు ప్రథమ చికిత్సా కేంద్రాలలో భక్తులకు, ఉద్యోగులకు, స్థానికులు టిటిడి వైద్యసేవలందిస్తోంది. కాగా బ్రహ్మోత్సవాల్లో భక్తులకోసం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో రెండు, రాంభగీచా అతిధిగృహాలు, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదకేంద్రం, శిలాతోరణం, బాటగంగమ్మ ఆలయం, పాపవినాశనం, 7వమైలు ప్రాంతాల్లో అ అదనపు చికిత్సా కేంద్రాల్లో ప్రముఖ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుతున్నారు.

## కపిలేశ్వరాలయంలో రేపు లక్షకుంకుమార్చన

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శివాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం (రేపు) కామాక్షి అమ్మవారికి లక్షకుంకుమార్చన జరగనుంది. శుక్రవారం ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆలయంలో గణపతిపూజ, లక్షకుంకుమార్చన నిర్వహిస్తారు.
సాయంత్రం 6గంటల నుండి స్వామిఅమ్మవార్లు తిరువీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు.

## నేత్రదానంతో మరికొందరికి చూపు

### వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ పిలుపు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** మనిషి మరణానంతరం తన నేత్రదానంతో మరికొందరికి చూపు రప్పించవచ్చని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్, జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్ పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ నిర్వహిస్తున్న జాతీయ నేత్రదాన పక్షత్సవాల ప్రచార పోస్టర్ కరపత్రాన్ని ఆయన మంగళగిరి ఎసిఐఐసి భవన సముదాయంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 1312 మిలియన్ల మంది ప్రజలు నల్లగుడ్డు దెబ్బతినడం వల్ల అంధత్వంలో బధపడుతున్నారని చెప్పారు. వారికి నల్లగుడ్డు మార్పిడి శస్త్ర చికిత్సద్వారా తిరిగి చూపు తెప్పించవచ్చన్నారు. అందువల్ల ఆందరూ నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలియజేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం సంవత్సరానికి కేవలం 60 వేల నుండి 70వేల వరకూ మాత్రమే కార్నియా ను సేకరిస్తున్నామని ఆయన వివరించారు. మరణానంతరం మనం చేయగలలిగింది ఒక్క నేత్రదానమేనని, కావున అందరూ ముందుకు వచ్చి నేత్రదానానికి అంగీకార పత్రాలు అందచేయాలని ఆయన సూచించారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో ర్యాలీలు,
సమావేశాలు, విద్యా ర్థులతో క్విజ్ కాంపీటీషన్ల వంటి వాటిని నిర్వ హించి ప్రజల్లో నేత్రదాన ఆవశ్యకత పై అవగా హన పెంపొందించాలని ఆయన ఎన్‌పిసిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్‌ను ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమం లో అడిషనల్ డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు ,ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్ నూతన పిఎఫ్‌ఎగా వివేకానంద



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాత వార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపల్ ఫైనాన్స్ అడ్వైజర్‌గా యస్. వివేకానంద బాధ్యతలు చేపట్టారు. ఈ పదవిలో పని చేస్తున్న ఎ.వెంకటరెడ్డి పదవి విరమణ గావించడంతో ఆయన స్థానంలో రైల్వే నిర్మాణాల విభాగంలో ముఖ్య పరిపాలన అధికారిగా పని చేస్తున్న వివేకానందను రైల్వే జోనల్ పిఎఫ్‌ఏ బదిలీ చేశారు. భారతీయ రైల్వే అకౌంట్స్ సర్వీసెస్ 1989వ బ్యాచ్‌కు చెందిన వివేక రైల్వేలో అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఛత్తీష్‌ఘడ్‌లోని బిలాస్ పూర్ కేంద్రంగా పని చేసే ఆగ్నేయ మధ్య రైల్వే జోన్‌లో పిఎఫ ఏగా, సింగరేణి కాలరీస్‌లో అకౌంట్స్ హెచ్‌ఆర్ విభాగం డైరెక్టర్‌గా, ఆంధ్రప్రదేశ్ భారీయంత్రాల ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థలో (ఏపిహెచ్‌ఎంఇఎల్) చైర్మన్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేశారు.

## హోం మంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:**స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది యొక్క డ్రస్ కోడ్‌ను మార్చుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ డ్రెస్ కోడ్ మార్చినందుకుగాను డాక్టర్ త్రివిక్రమ్ వర్మ డిజి ఎస్.పి.ఎఫ్, శ్రీ బివి రామిరెడ్డి ఐజి ఎస్.పి.యఫ్ ఆధ్వర్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది హోమ్ మంత్రి వంగలపూడి అనిత వారితో కృతజ్ఞతలు తెలిపారు. వారు మంత్రి అనిత కార్యాలయంలో ఆమెను కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. విజయవాడ జోన్ కమాండెంట్ ముద్దాడ శంకర్రావు , విజయవాడ అసిస్టెంట్ కమాంటెండ్ పి.వి.ఎస్.ఎన్. మల్లికార్జునరావు. సెక్రటేరియట్ సి.ఎస్. ఓ కె.కృష్ణమూర్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### - మీ రక్షణకు మేమున్నామంటూ మహిళా పోలీసుల భరోసా



**తిరుపతి,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో మహిళలు,యువతులు, విద్యార్థినుల రక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పోలీసు డిజిపి సిహెచ్ ద్వారకతిరుమలరావు ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, మహిళా పోలీసులు ప్రత్యేకంగా వాహనాల్లో నగరమంతా తిరుగుతూ పలు రకాల నేరాల పై మహిళలు,యువతులకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు,యాత్రికుల రక్షణకు మేమున్నామంటూ భరోసాకల్పించేలా ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్,టిటిడి వసతి సముదాయాలు, బస్టాపులు, విద్యాకేంద్రాల పరిసరాల్లో నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్‌క్రైమ్, లోన్‌యాప్స్, మాయమాటలతో లోబరుచుకోవడం వంటి వాటిపై ,ఒంటరి మహిళలు, యువతులు రక్షణ కు చర్యలు వివరిస్తున్నారు. ఏదేని అత్యవసర సమయాల్లో బాధితులు, యువతులు 100, 112కు ఫోన్‌చేసి సమాచారం అందిస్తే సకాలంలో పోలీసుల సాయం పొందవచ్చని మహిళ పోలీసులు చైతన్యం కలిగిస్తున్నారు.

## అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ రూ.5 లక్షల విరాళం



అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ సీఎం చంద్రబాబుకు రూ.5 లక్షల విరాళం అందిస్తున్న దృశ్యం

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్లకు గుంటూరు నగరానికి చెందిన విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ రూ.5 లక్షలు విరాళమిచ్చారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలిగా సుదీర్ఘంగా సేవలందించి ఆమె ఉద్యోగ విరమణ చేశారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చెక్కు అందజేశారు. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఆమె స్ఫూర్తిని కొనియాడారు.

మరింత అన్న క్యాంటీన్లు నిర్వహణకు సహకరించాలని కోరారు.

## దిగుమతి అధికారులతో ప్రమోషన్లు ఢమాల్

### మున్సిపల్ అధికారులు, సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి

**కాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త** రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో గత ప్రభుత్వం కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులను దిగుమతి చేసుకొని వారికి ఉన్నత పదవులు అంటగట్టి తమ పబ్బం గడుపుకున్నారని దాంతో మున్సిపల్ శాఖలో ఉన్న ప్రమోషన్ రావాల్సిన వారికి అన్యాయం జరిగిందనే అసంతృప్తి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘం మంత్రిని కలసి ఈ సారి బదిలీ ల్లో ఇతర శాఖల వారిని దిగుమతి చేసుకునే విదానాలకు స్వస్తి చెప్పి ఎంతో కాలంగా ప్రమోషన్లకు నోచుకొని వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి బదిలీలను చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే 26 మంది కమిషనర్లను బదిలి చేసారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ మున్సి పాలిటిల్లోని నాయకులు తమకు అనుకూలంగా తాము చెప్పినట్లు నడచుకునే కమిషనర్లను ఎంపిక చేసుకున్నారు.

**50 మంది ఇతర శాఖల అధికారులు:** రాష్ట్రంలోని 123 మున్సిపాలిటిల్లో 50 మంది అధికారులకు కమిషనర్లుగా పదోన్నతులు పొందాల్సి ఉంది. అయితే గత కొంత కాలంగా మున్సిపల్ శాఖలోని వారికి ప్రయోషన్లు ఇవ్వక ఇతర శాఖల వారిని దిగుమతి చేసుకొని శాసనసభ్యులు పరిపాలన సాగించారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటిల్లో పరిపాలన స్థంభించింది. అభివృద్ధి మరుగున పడింది. నిధులు దుర్వి నియోగమయ్యాయి. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏకంగా టిడ్కో ఇళ్ళు 236 అమ్ముకున్నారు.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సమోదిత కార్యాలయం : కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏవైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/ రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు / హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | గుంటూరు- అరండేల్‌పేట LNGUN0HL-08230036060 | బాలస్వామి కుంభా (ఋణగ్రహీత) వెంకట రమణ కుంభా (సహ ఋణగ్రహీత) | 21-ఆగస్టు-2024 | రూ.449203/- (రూపాయలు నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల మూడు మాత్రమే) | పల్నాడు జిల్లా-522409, తాళ్ళచెరువు గ్రామం, తాళ్ళచెరువు గ్రామ పంచాయతీ ప్రాంతం, అచ్చంపేట మండలం, క్రోసూర్ ఉప-జిల్లా, సర్వారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, తాళ్ళచెరువు గ్రామ పంచాయత్, తాళ్ళచెరువు గ్రామం, అన్ని బిగింపులు, అమరికలతో ఆర్‌సిసి ఇల్లుతో స్థలం యొక్క 145.2 చ.గజాలు యొక్క విస్తీర్ణం, అస్సెస్మెంట్ నం.453, డివిజన్ నం.258, 2-185 (పన్ను రసీదు ప్రకారం) ఇం.నం.2-132 (డాక్యుమెంట్స్ ప్రకారం) కలిగి వున్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. క్రింది విధంగా హద్దులు:- తూర్పు: పంచాయత్ బజార్ పడమర : కుంభా నాగేశ్వరరావు యొక్క ఇల్లు ఉత్తరం : కుంభా తిరుపతయ్య యొక్క స్థలం దక్షిణం : నల్లగొండ పెద్ద గోపయ్య యొక్క ఇల్లు. |

ప్రదేశం : గుంటూరు, ఆం.ప్ర.
తేదీ : 29.08.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

స్నేహంపై ఆధారపడిన వ్యాపారం కన్నా వ్యాపార పరంగా ఏర్పడిన స్నేహమే మంచిది.

-సిడ్నీ స్మిత్

# 'తెలుగు'పై ఆర్భాటమేనా?

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి అందరు పెద్దలు పదేపదే చెప్తూనే ఉంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరిఎందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపిలేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగుభాష పరిస్థితి కూడా ఏమంత ఆశాజనకంగాలేదు. భారతదేశంలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో మొన్నటివరకు మూడోస్థానంలో ఉన్న తెలుగు నేడు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగు ప్రస్తుతం నిరాదరణకు లోనవుతుందేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ వాత్సాల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రపంచ మహాసభల గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భాష కోసం ఒక మహాసభ ఏర్పాటు చేయడం దేశంలో మొదటిసారిగా 1975లో తెలుగుకోసమే ప్రారంభమైంది. ఆ తర్వాతనే పొరుగునున్న తమిళులు తమ భాషకోసం సభలు ఏర్పాటు చేయడం ఆరంభించారు. 2017లో తెలుగు మహాసభలను తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున నిర్వహించింది.ఇదంతా తెలుగు భాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగు వెలుగు నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం,అందువల్ల సామాన్యప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి పరిశీలిస్తే ఆవేదన కలగక తప్పదు. ఇదంతా పరాయి ప్రభువులో, మరెవరో చేస్తున్నది కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం.ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిన మాట వాస్తవం కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులను గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడవచ్చు.అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపైన అభిమానం పెంచుకోవడం తప్పు కాదు. మాతృభాషగా విశేష స్థానాన్ని కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం క్షమించరాని విషయం. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో అధికశాతం ఉన్నత విద్యతోసహా సాంకేతిక శాస్త్రం, వైద్య విద్యకు సంబంధించి పుస్తకాలన్నీ తమతమ భాషల్లో తయారు చేసుకుంటున్నారు. కానీ భారత్‌లో ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగు బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించేపాఠశాలలు కనుమరుగైపోతున్నాయి.ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగులో తమ భావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే రోజులు దాపురించాయి. అలాని పాలకులు తెలుగుకు ఏమీచేయడం లేదనిచెప్పడం లేదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు.1966మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగును అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీతెలుగులోనే ఉండాలని నిర్దేశించారు.ప్రాథమికస్థాయి నుంచే తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. అవన్నీ పక్కనపెట్టి నేడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. జీవిత సారాంశాన్ని ఒడబోసి రచించిన సుమతీ,వేమనలాంటి శతకాలు మరుగునపడిపోతున్నాయి. రానురాను తెలుగు కనుమరుగైపోతున్నదని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారు లేకుండాపోయారు. ఇదంతా ఒకఎత్తయితే తెలుగు అమలుకు ఏర్పాటుచేసిన అధికార భాషా సంఘాలు అలంకారప్రాయంగా తయారయ్యాయి. తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం,అశ్రద్ధ సామాన్యులకు సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. సాక్ష్యాత్తు గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ చేసిన సర్వేలోవిస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆంగ్ల భాష అంతగా రాని కిందిస్థాయి పోలీసు ఉద్యోగులతో చార్జ్‌షీట్లు తయారు చేయడం, ప్రధానంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలను తర్జుమా చేయడంలో విఫలం కావడం, న్యాయస్థానాల ముందుకు వచ్చేసరికి బాధితులు చెప్పేదానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాలు ఉండడంతో అనేక కేసులు వీగిపోతున్నాయి. ఒక్కపోలీసు శాఖలోనే కాదు. ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆంగ్లంలో జరుగుతుండడంతో సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమావేశాల్లో చాలా వరకు తెలుగులో మాట్లాడడం, ఆదేశాలు ఇవ్వడం తెలుగు అభిమానులకు ఎంతో ఆనందం కలిగించింది. న్యాయస్థానాల్లో తీర్పులు కూడా పూర్తిగా తెలుగులోనే ఇవ్వగలిగితే బాధితులకు అర్థమయ్యే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధిగా కృషి చేస్తే ఎంతో మేలు చేసినవారవుతారు.

విషయం తెలిసిన వాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు, తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.



తిరువళ్లువర్

ధైర్యం ఒక ఆయుధం. దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయి.



డబ్ల్యు విల్సన్

## ప్రజావాక్కు



### వ్యాధులను అరికట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యాతోపాటు విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో కుటుంబాలకు కుటుంబాలే మంచానపడుతున్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం లోపించడం వల్ల పరిస్థితి ఇంకా తీవ్రంగా మారింది. గత పది రోజులనుండి పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. ప్రతిసంవత్సరం సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడంలేదు.ప్రభుత్వం అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా ఉన్నాయి. డెంగ్యూ,విషజ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయనీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైనన్ని మందుల, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్యపరికరాలు లేవు. ప్రభుత్వ ఆస్పత్రులు కూడా రోగులతో నిండిపోతున్నాయి.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### సిపిఎస్ కాదు ఓపిఎస్ అమలు చేయాలి

ఇటీవల కేంద్రం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకువచ్చిన జిపిఎస్‌లు ఓపిఎస్‌కు ప్రత్యామ్నాయంకాదు.ఉద్యోగులు కోరుకుంటున్నది ఓపిఎస్ మాత్రమే అని, అదే అమలుచేయాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకాన్ని ఉద్యోగులు కోరుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల దయతలచాలని అనుకుంటే పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి. ఉద్యమాలు ఉధృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఓపిఎస్ అమల్లోకి తీసుకురావాలి. ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని తీసుకురావాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### బిజెపి విలక్షణ పార్టీకాదు

పశ్చిమబెంగాల్‌లో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన ప్రతిపక్ష బిజెపికి బాగా కలిసొచ్చింది. దీన్ని అవకాశంగా చూసుకుని మమత ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని ఆపార్టీ ప్రయత్నిస్తుంది. రాష్ట్రపతిపాలన విధించే ఆలోచన కూడా చేస్తుంది. దేశవ్యాప్తంగా ఆందోళనలు విస్తరించడం ఇవన్నీ పథకం ప్రకారం జరిగినవే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పారదర్శకంగా ఉండాలి

ఇటీవల తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం తమఎన్నికల హామీలో భాగంగా కొత్త రేషన్‌కార్డులు జారీ కోసం ప్రక్రియ మొదలెట్టింది. ఇది ముమ్మాటికి హర్షణీయం. ఇందులో ఆచితూచి వ్యవహరించాలి. కొత్త కార్డులజారీ పారదర్శకంగా ఉండాలి. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదిగో అదిగో అని ప్రజలను ఊరించింది.కానీ జారీచేయలేదు. ఇక ఈప్రభుత్వం జారీ చేసేందుకు కృషి చేస్తుంది. ఇక్కడ ఆలోచించాల్సిన అవసరం కొంత ఉంది. ఈకొత్తరేషన్ కార్డులు ఇష్టానుసారంగా కాకుండా అసలైన అర్హులకే చెందాలి. అంతేకానీ పార్టీల వారికి అధికారం పార్టీ నేతలకువారి అనుచరులకు అందకుండా అడ్డుకోవాలి. రాష్ట్రంలో ఎంతోమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. అటువంటి వారికి మాత్రమే ఈకార్డులు అందేలా జాగ్రత్త పడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### వృత్తి సురక్షితమైతేనే సమాజానికి ఆరోగ్యం

కోల్‌కత్తా హత్యోదంతం నేపథ్యంలో జూనియర్ డాక్టర్ల నిరసనలు, చర్చల ద్వారా దేశవ్యాప్తంగా ఆస్పత్రుల్లో సిబ్బందిపై దాడుల అంశం తెరపైకి వచ్చింది. వైద్యులపై, ఆస్పత్రులపై దాడులు అనాదిగా వస్తున్నా, అవి మరింతగా ఆందోళనకర స్థాయిలోపెరగడం దేశవ్యాప్తసమస్యగా మారింది.వీటికి అడ్డుకట్ట వేయడం సమాజ ఆరోగ్యానికి తక్షణ అవసరం. డాక్టర్లు, ఇతర సిబ్బంది రోగులపట్ల సానుభూతితో ఉండాలి. తగు సమయమిచ్చి ఓదార్పు చూపించాలి. తోటిడాక్టర్ గానీ,ఆస్పత్రి గానీ ఒక రోగిపట్ల అమానుషంగా వ్యవహరిస్తే ఒక బాధ్యత కల వృత్తి నిపుణునిగా స్పందించి రోగివైపు నిలబడాలి. తప్పించి కొలీగ్ పేరుతో తప్పుని అన్యాయంగా వెనకేసుకు రాకూడదు. పవిత్రమైన వైద్యవృత్తి సురక్షితమైతేనే సమాజానికి ఆరోగ్యం.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ఆస్పత్రుల సంఖ్యను పెంచాలి

గత ప్రభుత్వం ముందుచూపుతో హైదరాబాద్ నలుమూలాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. అయితే ఉత్తర తెలంగాణలో ఎంజిఎం మీద చాలా ఒత్తిడి పడుతుంది. మళ్లీ ప్రైవేట్ ఆస్పత్రులలో కోతలుపెరిగాయి అని వివిధ నివేదికలు తేటతెల్లం చేస్తున్న నేపథ్యంలో ఆస్పత్రుల సంఖ్య మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఏప్రభుత్వమైనా అధికారంలో ఉన్నప్పుడు మునుపటి ప్రభుత్వం ప్రారంభించిన మంచిని కొనసాగించి ముందుకు అడుగు వేయాలి..

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలుగు భాషకు పునర్వైభవం తేగలమా?

**అంతర్జాతీయ భాషగా ప్రపంచ దేశాల ప్రజలు ఆదరిస్తున్న ఆంగ్ల మాధ్యమాన్ని ఉపాధి కోసం స్వీకరించడం సమంజసమే. అయితే ఇదేసందర్భంలో మన మాతృభాషను విస్మరించడం అసమంజసం. 'హస్తినకు రాజైనా అమ్మకు కొడుకే కదా' అనే తెలుగు నానుడి అర్థవంతమైన భావాన్ని స్ఫూరింప చేస్తున్నది. ఇతర దేశాల్లో స్థిరపడ్డ తెలుగు వారు తెలుగు భాషా ఔన్నత్యం చరిత్ర పుటల్లో గత జ్ఞాపకంగా ఒదిగిపోతున్న సూచనలుస్పష్టంగా అగుపిస్తున్నాయి. తెలుగు భాష క్రమేపీ పతనావస్థకు చేరుకోవడానికి కారణాలేమిటి? అంతరించిపోతున్న తెలుగు భాషను పునరుద్ధరించి పూర్వవైభవాన్ని తేగలమా? అనే సందేహం భాషాభిమానుల హృదయాల్లో సంఘర్షణకు దారితీస్తున్నది. ఆగస్టు 29 తేదీ గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతి తెలుగువాడి నాడి తెలుగుదనంతో స్పందించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

కవుల కలాల్లో, కావ్యాల వర్ణనలో, సాహితీ ప్రియుల స్పందనలో, గాయకుల గళాల్లో ప్రతిధ్వనించే తెలుగు పదాలు తెలుగు భాష ఔన్నత్యానికి ప్రతీకలు.గద్యంలోను,పద్యంలోను,జనజీవన గమనంలోను తొణికిసలాడే 'తెలుగు' సకల భాషల్లో శ్రేష్ఠమైనదిగా బహుభాషా కోవిదులు భావించడం తెలుగు భాషకున్న ప్రాధాన్యతను చాటి చెబుతున్నది. ఇంతటి మహోజ్వల చరిత కలిగి శిఖరాన్ని తాకిన తెలుగు భాష ఔన్నత్యం నేడు శిధిలావస్థకు చేరడం హృదయ శల్యంలా భావించక తప్పదు. తెలుగు భాషకు సుమారు 2400 సంవత్సరాల చరిత్రఉంది. తెలుగు భాష అత్యంత ప్రాచీన భాషగా చాటిచెప్పడానికి నిర్దిష్టమైన చారిత్రక ఆధారాలున్నాయి. ద్రావిడ భాషల్లో తెలుగు భాషకున్న విశిష్టత గురించి ప్రత్యేకించి వివరించనక్కరలేదు. భారత దేశంలోని అనేక ప్రాంతాల్లో తెలుగుభాష మనుగడలోఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తెలుగుభాష రాజ భాషగా వ్యాప్తిలో ఉన్నది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని యానాంలో వేల సంఖ్యలో తెలుగు మాట్లాడే ప్రజలున్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లోను, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లోను, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్నిచోట్ల తెలుగు భాష మాట్లాడే ప్రజలున్నారు. దేశంలో ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు నాల్గవ స్థానం ఆక్రమించింది. హిందీ, బెంగాలీ, మరాఠీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడే భాషగా తెలుగు భాష పేరొందింది. త్రిలింగ అనే పదం నుంచి 'తెలుగు' ఏర్పడినట్టు కొందరుచెబుతారు. క్రీ.పూ నుండే తెలుగు భాష ఉనికిలో ఉంది. ప్రపంచంలో ఉత్తమ లిపి కలిగిన రెండవ భాషగా తెలుగు ఎంపికైనది. శాత వాహనుల కాలంలోనే తెలుగు భాష ఉద్భవించినట్టు కొన్ని శాసనాల వలన అవగతమవుతున్నది. తెలుగు వ్యాకరణం తెలుగుభాష మాధుర్యాన్ని తెలియ చేస్తున్నది.తెలుగు గ్రంథాలు తెలుగు వారసత్వ సంపదకు నిలయాలు. తెలుగు సాహిత్యం వీనులకు విందు కలిగిస్తూ, తెలుగుభాషకు సాటి మరొకటి లేదనే సత్యాన్ని చాటి చెబుతున్నది. తెలుగులో ఒక పదాన్ని పలికే తీరులో ఎన్నో భావాలు ప్రస్ఫుటమవుతాయి. ఒకే పదానికి ఎన్నో అర్థాలు, ఒకే పద్యానికి ఎన్నో భావాలు స్ఫూరిస్తాయి. తెలుగు వాక్యాలు భావ వ్యక్తీకరణను వివిధ రకాలుగా పలికిస్తాయి. తెలుగు భాషలో ఉన్న అవధాన ప్రక్రియ మరే భాషలోను రాణించిన దాఖలాలు లేవు. అచ్చులతో అంతమయ్యే తెలుగు భాషా పదాల మాధుర్యం సాహితీ సృష్టికి ఒక అరుదైన వరం. తెలుగు తెలుగు, తమిళ, కన్నడ, మళయాళం వంటి దక్షిణ భారత దేశంలోని భాషలన్నీ మనకు తెలియకపోయినా, ఆయా భాషలు మాట్లాడుతున్నప్పుడు చాలా వరకు వాటి అర్థాన్ని గ్రహించగలగడం విశేషం. ప్రపంచంలో సుమారు ఏడువేల భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మంది ప్రజలు కేవలం 23 భాషలనే మాట్లాడుతున్నారని అంచనా. అయితే 26 అక్షరాల ఆంగ్ల భాష బలవంతంగా రుద్దబడి, నేడు అంతర్జాతీయ భాషగా ప్రపంచాన్ని శాసిస్తున్నది.ఆంగ్ల భాష మాట్లాడేవారి సంఖ్య ప్రపంచంలో సుమారు 145 కోట్లు కాగా, మ్యాండరిన్ చైనీస్‌ను 113 కోట్ల మంది, హిందీని 61 కోట్ల మంది, స్పానిష్‌ను 55 కోట్ల మంది మాట్లాడతారు. ఫ్రెంచ్ భాషను 31 కోట్ల మంది మాట్లాడతారు. 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా పిలవబడే అద్భుతమైన ఐదు




వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాషను ప్రపంచంలో సుమారు 10 కోట్ల మంది మాట్లాడతారని, తెలుగు రాష్ట్రాల్లో గత జనాభా లెక్కల ప్రకారం 8 కోట్ల మందికి పైగా మాట్లాడతారని తెలుస్తున్నది. అమెరికాలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య ప్రస్తుతం 12 లక్షల దాటింది. గత 8సంవత్సరాల కాలంలో దాదాపు ఈసంఖ్య రెట్టింపుగా చెప్పవచ్చు. అమెరికాలో విదేశీ భాషలు మాట్లాడే భాషల్లో తెలుగుభాష 11వస్థానం ఆక్రమించినట్టు వార్తాకథనాలు సూచిస్తున్నాయి.ఒక్క కాలిఫోర్నియాలోనే సుమారు 2 లక్షల మంది తెలుగు ప్రజలున్నారు. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగు 14వ స్థానం ఆక్రమించింది. అచ్చులు, హల్లులు, ఉభయాక్షరాలుగా పొందికగా ఏర్పడిన తెలుగు భాషా వైభవాన్ని వర్తమాన తరం మరిచిపోయి ఆంగ్లభాషా వ్యామోహంలో పారవశ్యం చెందుతున్నది. పరభాష పైత్యంలో తెలుగు భాషను విస్మరించి, ఆనందించడం,ఆధునికమా? అజ్ఞానమా? అత్యంత అరుదైన, అమృత తుల్యమైన తెలుగుభాషా సంపద ఇక చరిత్రకే అంకితమా? తెలుగుభాషను తృణీకరించి, పరభాషా పలుకులతో తరిస్తున్న నేటితరం పోకడను మార్చగలమా? ఒకప్పుడు తెలుగు భాషలో నూటికి 80మార్కులు సాధించడమే గగన కుసుమంలా ఉంది. భాష విషయంలో ఉపాధ్యాయులు అత్యంత శ్రద్ధ చూపేవారు. తెలుగు ప్రశ్నాపత్రాల మూల్యాంకనంలో చాలా కచ్చితంగా ఉండేవారు. అక్షర దోషాల విషయంలో మార్కుల కోత ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితులు మారిపోయాయి. నేటి విద్యార్థులు తెలుగు భాషలో నూటికి నూరు శాతం మార్కులు సాధిస్తున్నారంటే తెలుగు భాష వికసిస్తున్నదని అర్థమా? తెలుగుభాష వెలుగొందుతున్నదని భావమా? ఈధోరణి భావ్యమా? హాస్యాస్పదంగా మారిన పరీక్షా పత్రాల మూల్యాంకనంలో సమూల మార్పులు రాకపోతే, తప్పులతో తెలుగుభాషను తప్పుదారి పడుతుంది. అధిక మార్కులతో లేని తెలుగు ప్రతిభను చాటిచెప్పాలని యత్నించడం తెలుగు భాషకు ద్రోహం చేయడమే. ఇలాంటి ధోరణి వలన తెలుగుభాషను విద్యార్థులు సరిగా పట్టించుకోవడం లేదు. తెలుగు భాషను కాపాడుకునే విషయంలో ప్రభుత్వాలు కఠినమైన నిబంధనలు పాటించాలి. తెలుగు రాష్ట్రాల స్థానికత్వం కలిగిన విద్యార్థులు ఏ మాధ్యమంలో చదివినా తెలుగు సబ్జెక్టును తప్పనిసరి చేయాలి.అదృశ్యమైన తెలుగు అక్షరాలను పునరుద్ధరించి తెలుగు భాషా సౌందర్యాన్ని ఇనుమడింపచేయాలి. ఆధునిక తెలుగు భాషలో విసర్గలు వాడుకలో లేవు. కొన్ని అక్షరాలు అంతరించిపోయాయి. భాషను సరళీకరణ చేయడం కోసం కొన్నిఅచ్చులు, హల్లులను తీసివేసి వాడుతున్నాం. కొన్ని అక్షరాలు వాడుకలో ఉన్నా వాడడం మానేసాం. ఆంగ్ల పదాలను తెలుగు పదాలతో కలిపి భాషను ఖూనీ చేస్తున్నాం. 26 అక్షరాల ఆంగ్ల వర్ణమాలలో మార్పులేదు. కానీ 56 అక్షరాల తెలుగు వర్ణమాల కుదించుకుపోయింది. భాషా సౌలభ్యం పేరుతో, ఆధునీకరణ పేరుతో తెలుగు భాషలో కొన్ని అక్షరాలు తీసేసి పలకడం వలన భాషా మాధుర్యం దెబ్బతింటున్నది. భాషా పరిరక్షణ కోసం గతంలో ఉద్యమాలు జరిగిన సంఘటనలు చూశాం. కాని నేడు తెలుగు భాషను బతికించడం మాని, పరభాషల వైపు వ్యామోహం పెంచుకుంటున్నాం. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఆంగ్లభాషను అభ్యసించడంలో తప్పు లేదు. అంతర్జాతీయ భాషగా ప్రపంచ దేశాల ప్రజలు ఆదరిస్తున్న ఆంగ్ల మాధ్యమాన్ని ఉపాధి కోసం స్వీకరించడం సమంజసమే. అయితే ఇదేసందర్భంలో మన మాతృభాషను విస్మరించడం అసమంజసం. 'హస్తినకు రాజైనా అమ్మకు కొడుకే కదా' అనే తెలుగు నానుడి అర్థవంతమైన భావాన్ని స్ఫూరింప చేస్తున్నది. ఇతర దేశాల్లో స్థిరపడ్డ తెలుగు వారు తెలుగు భాషా ఔన్నత్యం చరిత్ర పుటల్లో గత జ్ఞాపకంగా ఒదిగిపోతున్న సూచనలుస్పష్టంగా అగుపిస్తున్నాయి. తెలుగు భాష క్రమేపీ పతనావస్థకు చేరుకోవడానికి కారణాలేమిటి?అంతరించిపోతున్న తెలుగు భాషను పునరుద్ధరించిపూర్వ వైభవాన్ని తేగలమా? అనే సందేహం భాషాభిమానుల హృదయాల్లో సంఘర్షణకు దారితీస్తున్నది. ఆగస్టు 29 తేదీ గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతి తెలుగువాడి నాడి తెలుగుదనంతో స్పందించాలి. •

# క్రీడా మాంత్రికుడు 'ధ్యాన్‌చంద్'

సి.మెహర్‌కుమార్

భారతదేశ క్రీడా చరిత్రలోనే కాకుండా ప్రపంచ క్రీడా చరిత్రలో నేడు భారతదేశానికి ఒక ప్రత్యేకమైన క్రీడా స్వర్ణయుగం. ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడాపోటీ ఒలింపిక్స్‌లో భారత దేశ జాతీయపతాకాన్ని ఎగురవేసిన ఎందరో మహనీయులు క్రీడాస్ఫూర్తి, దేశభక్తి చాటినవారిలో ముఖ్యులుగా 'మేజర్ ధ్యాన్‌చంద్'ను చెప్పుకోవచ్చును. భారత జాతీయ క్రీడ ఏది అనగానే వెంటనే మనకు గుర్తొచ్చేది 'హాకీ'. అలాగే 'హాకీ క్రీడామాంత్రికుడు' ఎవరు? అని అడిగిన వెంటనే గుర్తుకు వచ్చే వ్యక్తి 'ధ్యాన్‌చంద్'. వృత్తిపరంగా సిపాయిగా అయినా ప్రవృత్తిరీత్యా మంచి హాకీ క్రీడాకారుడుగా కీర్తికెక్కిన ఆయన అసలుపేరు 'ధ్యాన్‌సింగ్'. అయితే ఆర్మీలో సిపాయిగా పనిచేస్తున్న రోజుల్లో పగటిపూట హాకీ ప్రాక్టీసు చేసేందుకు సమయం దొరికేదికాదు. దానితో రాత్రి వేళల్లో ఆయన హాకీని ప్రాక్టీసు చేస్తుండేవాడు. అది చూసిన ఆయన కోచ్ 'బొలెతివారి', బ్రిటీష్ అధికారులు ఆయనకు ముద్దుగా 'ధ్యాన్‌చంద్' అన్నారు. హిందీలో చంద్ అనగా చందమామ అని అర్థం. అలా రాత్రి చంద్ వెన్నెలల్లో ప్రాక్టీసు చేస్తు అతని ఆత్మవిశ్వాసాన్ని చాటుకున్నాడు. మేజర్ ధ్యాన్‌చంద్ 1905వ సంవత్సరం ఆగస్టు29వ తేదీన రాజపుత్రులవంశంలో అలహాబాద్‌లో జన్మించాడు. తండ్రి వృత్తిరీత్యా భారతదేశాన్ని పాలించే బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుభేదారునిగా పనిచేసేవాడు. ధ్యాన్‌సింగ్ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన తర్వాత కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల వల్ల తన తండ్రి ఆర్మీలో సిపాయిగా చేరమని ప్రోత్సహించాడు. 1922సంవత్సరం ఆర్మీలో సిపాయిగా చేరి 1926 సంవత్సరం వరకు ధ్యాన్‌చంద్ తన రేజ్‌మెంట్ తరపున ఆడి విశేష ప్రతిభను కనపరచాడు. 1925 జీలంలో జరుగుతున్న పంజాబ్ ఇండియన్ ఇన్‌ఫాన్‌ట్రీ హాకీ టోర్నమెంట్‌లో చివరి నాలుగు నిమిషాల్లో ఓడిపోయే పరిస్థితిలో ఉండగా నాలుగునిమిషాల్లో మూడు అద్భుతమైన గోల్స్ చేశాడు.



ధ్యాన్‌చంద్

క్రీడామైదానంలో ఉన్న ప్రేక్షకులు, ప్రత్యర్థులు, అధికారులు ధ్యాన్ చంద్ అద్భుత ఆటతీరును, క్రీడా నైపుణ్యానికి, ఎంతగానో మెచ్చు కుంటూ 'హాకీ క్రీడామాంత్రికుడు'గా పొగిడారు.1936లో బెర్లిన్ ఒలింపిక్స్‌కు భారతహాకీ టీం కెప్టెన్‌గా తొలిసారిగా హాంగేరితో ఆడిభారత్ 4-0గోల్స్, అమెరికాతో 7-0 గోల్స్ తో, జపాన్‌పై 9-0గోల్స్‌తో సెమీఫైనల్స్‌లో ఫ్రాన్స్‌తో 10-0గోల్స్‌తో ఫైనల్లో జర్మనీలో 8-1గోల్స్‌తో స్వర్ణపతకం సాధించి వరుసగా భారత్ మూడుసార్లు ఒలింపిక్‌లో స్వర్ణం సాధించారు. భారతీయ జెండా విజయగర్వంతో జర్మన్ నియంత హిట్లర్ ముందురెపరెపలాడింది. జర్మన్ నియంత ఆడాల్ఫ్ హిట్లర్‌తో కూడా రియల్లీయుఆర్ గ్రేట్ ప్లేయర్ మిస్టర్ ధ్యాన్‌చంద్ అని ప్రశంసలు అందుకున్నారు. హిట్లర్ మా జర్మనీ ఆర్మీతో పనిచేయండి మీకు అత్యున్నత పదవి, అధికారం ఇస్తా నీవు మాదేశం తరపున ఆడు మీకు మంచి జీతం అందిస్తాను అంటూ హిట్లర్ స్వయంగా కాఫీ కప్పును ధ్యాన్‌చంద్‌చేతికి అందించాడు. దానికి ధ్యాన్‌చంద్ సార్ నాకు నా భారతదేశం తరపున ఆడడం గర్వకారణంగా ఉంటుంది.దయచేసి నన్ను మన్నించండి. అంటూ వినయంగా హిట్లర్ ప్రతిపాదనను తిరస్కరించాడు. దానికి హిట్లర్ నీకు దేశభక్తి చాలా ఎక్కువ అనుకుంటా.అని హిట్లర్ ధ్యాన్ చంద్‌తో హృదయ పూర్వకంగా అభినందన తెలిపాడు. ఈ విధంగా తన దేశభక్తిని కూడా చాటిన క్రీడాకారుడుగా క్రీడా చరిత్రలో నిలచిపోయాడు.1956లో ఆర్మీటో మేజర్ హోదాను పొంది అదే సంవత్సంలో విరమణ తర్వాత ధ్యాన్‌చంద్ పాటియాలో హాకీ ఛీఫ్‌కోచ్‌గా పనిచేశాడు. ధ్యాన్‌చంద్ తన 22ఏళ్ల క్రీడాజీవితంలో ప్రపంచంలోనే ఏక్రీడాకారుడు చెయ్యలేనంతగా వెయ్యిగోల్స్ చేసి రికార్డు సృష్టించాడు. భారత ప్రభుత్వం1956లో పద్మభూషణ్ అవార్డుతో సత్కరించారు. 1979 డిసెంబర్ 3వతేదీన ఢిల్లీలో మరణించాడు. 1980 డిసెంబర్ 4న తొలివర్ధంతి సందర్భంగా భారతీయ తపాలా శాఖ ధ్యాన్‌చంద్ స్మృతికి చిహ్నంగా తపాల బిళ్లను విడుదలచేశారు.1994 ఆగస్టు 29న భారత ప్రభుత్వం ధ్యాన్ చంద్ జయంతిని జాతీయక్రీడాదినోత్సవంగా ప్రతి ఆగస్టు 29న జరుపుకోవాలని నిర్ణయించింది.2002 నుంచి భారత ప్రభుత్వం క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ క్రీడాఅవార్డులు ప్రదానం చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా 2013న భారత ప్రభుత్వం పద్మభూషణ్ మేజర్‌ధ్యాన్‌చంద్‌కు భారత అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఎన్నిక చేయడంలో ఎటువంటి సందేహంలేదు. ఇది క్రీడాచరిత్రకే ఒక మైలురాయిగా చరిత్రలో నిలచి దేశక్రీడాకారుల ఆత్మవిశ్వాసానికి, దేశభక్తికి, నిరంతరకృషి,పట్టుదల ప్రేరణగా జాతీయపతాకానికి శిరస్సు వంచి నమస్కరించాల్సినరోజు కావడం విశేషం.

# గ్రూప్-1పై ముదురుతున్న కేసులు!

భాస్కర్ యలకంటి

ఇప్పటికేరెండు సార్లు రద్దయి మూడోసారి ప్రిలిమ్స్ పరీక్ష రాసి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన గ్రూప్-1 అభ్యర్థులు పలు కేసుల విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క కొంతమంది కొత్తగా మెయిన్స్ రాసే అవకాశం వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. మరోపక్క మెయిన్స్ రాయడానికి అవకాశం వచ్చిన మరి కొందరు అవకాశం కోల్పోతామేమోనని ఆందోళనలో ఉన్నారు. మొదటి కేసుకి అబ్జెక్షన్ మీద వేయబడింది. అభ్యర్థులు ఆశిస్తున్నట్లుగా కీ లో మార్పులు వస్తే కచ్చితంగా ఇప్పుడు ఉన్న మెయిన్స్ జాబితాలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అంటే కొత్తగా కొంతమందికి అవకాశం రాగా ఇప్పటికే అవకాశం వచ్చిన కొందరు ఆ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. రెండో కేసును పరిశీలిస్తే 2022 నాటికి ఉన్న పోస్టులు 503. ఇప్పుడు కొత్తగా వచ్చిన పోస్టులు 60. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తగా నోటిఫికేషన్ వేయడం వల్ల ఇప్పుడు ఉన్న కొత్త నోటిఫికేషన్‌లో మొత్తం 563. పాత నోటిఫికేషన్‌లో 2022 నాటికి విద్యార్హత గల వారికి మాత్రమే 503 పోస్టులకు అవకాశం ఉంటుందనేది ఒక వాదన. అంటే 2022 తర్వాత గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు 503పోస్టులలో అవకాశం ఇవ్వకూడదు అన్నమాట. అలా జరిగితే ఇప్పటికే కొత్తగా అర్హత సాధించిన సుమారు మూడువేల కొత్త అభ్యర్థులలో కనీసం రెండువేల మంది అభ్యర్థుల వరకు అర్హత కోల్పోయే అవకాశంఉంది. అంటే పాతవారికి ఆ అవకాశం వస్తుందన్నమాట. దీనికి న్యాయపరమైన ఆధారాలు అంత బలంగా లేనప్పటికీ వాదన మాత్రం బలంగానే వినబడుతుంది. ఏదైనా ఒక్క ఆధారం దొరికినా ఈ కేసుకు బలం చేకూరుతుంది. ఇదే కేసులో మరోపక్క 503 పోస్టులతో విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌లో ఆరుశాతం ఎస్టీ రిజర్వేషన్ కోటా ఉన్నది. ఇప్పుడు ఆ ఎస్టీ కోటా పది శాతంగా ఉండడం వల్ల కొత్త నోటిఫికేషన్‌లో పేర్కొన్న మొత్తం 563 పోస్టులకు ఎస్టీ రిజర్వేషన్లు పదిశాతంగా ఇవ్వడం సహేతుకం కాదు అంటే రెట్రాస్పెక్టివ్ వర్తించదు అనేది బలమైన వాదన. దీనికి సంబంధించిన న్యాయపరమైన పలు ఆధారాలు కూడా ఉన్నాయి. కాబట్టి పదిశాతం ఎస్టీ కోటాను లెక్కలోనికి తీసుకుంటే కేవలం 60 పోస్టులకు మాత్రమే తీసుకోవాల్సి వస్తుంది. అలాగే జరిగితే కొంతమంది ఎస్టీ అభ్యర్థులు ప్రత్యేకించి షార్ట్‌ఫాల్ అయినవారు అర్హత కోల్పోయే అవకాశం ఉంది. ఈ రెండు కేసులు ఇప్పటికే హైకోర్టులో వాదనలు నడుస్తూ వాయిదా వేయడం జరిగింది. ఇవేకాక పలు కేసులు హైకోర్టులో త్వరలో ఫైల్ కాబోతున్నాయనేది ప్రధాన చర్చనీయాంశం. గతంలో అనగా2022లో జీవో 55తో నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు కొత్తగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జీవో 55కు బదులుగా జీవో 29ను తీసుకురావడం జరిగింది.అంటే అప్పుడు రిజర్వేషన్ల వారీగా 1:50 చొప్పున లెక్కించి మెయిన్స్‌కు అర్హత జాబితాను ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు మాత్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న అన్ని పోస్టులకు గాను1:50 చొప్పున ఓపెన్‌లో అందరికీ అర్హతఇచ్చి ఆయా రిజర్వేషన్లలో షార్ట్‌ఫాల్ అయిన వారిని అదనంగా తీసుకోవడం జరిగింది. అలాచేయడాన్ని సవాలుచేస్తూ ఈ కేసు ఫైల్ కాబోతున్నది. ఇటీవల వెలువడ్డ దీపేందర్ యాదవ్, సౌరవ్ యాదవ్ కేసులోనూ అన్ని స్టేజీలలో రిజర్వేషన్ ఉండాలి అని తీర్పు ఇవ్వడం జరిగింది. అలా జరిగితే మొత్తం మీద ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన వారిలో కొంతమంది ప్రత్యేకించి ఓసి, బిసి-బి, బిసి-డి అభ్యర్థులు అర్హత కోల్పోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో కీలక తీర్పు ఇచ్చింది. పది శాతం కోటా అనేది ఓపెన్ పోస్టులోనే తీసుకోవాలనేది దాని సారాంశం. అదే జరిగితే ఉన్న ఫలంగా ఇప్పటికిప్పుడు ఈడబ్ల్యూఎస్ పోస్టులు సగానికి సగం తగ్గుతాయన్నమాట. అంటే ఓపెన్ కోటా 36శాతానికి బదులుగా 41 శాతంగా మారుతుంది. దీనికి సంబంధించిన కేసులో 'సబ్జెక్టు టు ఫైనల్ ఆర్డర్' అని ఇవ్వడం కూడా జరిగింది. ఇందిరా సాహ్నిలో నిర్దేశించిన 50శాతం కోటా అనువర్తింపచేస్తే 10శాతం రిజర్వేషన్‌కాస్త ఆరుశాతంగా మారే అవకాశం ఉంది. దీనికి సంబంధించి కూడా సబ్జెక్టు టు ఫైనల్ ఆర్డర్ రావడం జరిగింది. ఇది కూడా అమలు అయ్యే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఓపెన్ కోటా 41 శాతం నుండి 45 శాతానికి పెరిగే అవకాశం ఉంది.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో వెనుకబాటుతనాన్ని లెక్కించకుండా, జనాభాను నిర్దేశించకుండా రిజర్వేషన్లు కల్పించడం సహేతుకం కాదని బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాల విషయాలలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుల వల్ల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కూడా పదిశాతం కంటే ఇంకా తక్కువకు తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా బిసి, ఎస్సీ,ఎస్టీ వర్గాలకు తప్ప మిగతా వాటికి వర్తింపచేసే రిజర్వేషన్లు అన్నీ కూడా హారిజంటల్ రిజర్వేషన్ మాత్రమే. కాబట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పలుమార్పులకు గురి కాబోతున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ హారిజంటల్‌గా అమలు అయితే 50 శాతం ఓపెన్ కోటా వస్తుంది. పై కేసులన్నింటినీ పరిశీలిస్తే అన్ని కేసులు ఒకవేళ సక్సెస్ అయితే ఓపెన్ కోటా 60-65 శాతం వచ్చే అవకాశం ఉందని, మెయిన్స్‌కు ఎంపిక చేయబడ్డ జాబితాలో చాలా మార్పులు వచ్చే అవకాశం ఉందని, మెయిన్స్‌రాసే అవకాశం వచ్చిన చాలామంది అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని, మెయిన్స్‌కు అర్హత రాని చాలా మందికి కొత్తగా అర్హత పొందే అవకాశం ఉందని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. •

## ఫిట్ ఇండియా ఆకృతిలో పాల్గొన్న ఎయంజి విద్యార్థులు

చిలకలూరిపేట,ఆగస్టు28,(ప్రభాతవార్త):



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడుజిల్లా డిఇఓ.డిఇజి సురేష్ ఆదేశాల మేరకు ఎయంజి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బుధవారం ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఫిట్ ఇండియా స్కూల్ అక్షరాల ఆకృతిలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎయంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయంజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కృపానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలేరమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు బాలాజీ

నాదెండ్ల,ఆగస్టు28,(ప్రభాతవార్త):



మండలంలోని గన్నావారిపాలెం గ్రామంలో బుధవారం పోలేరమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా, కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ఇతోధికంగా సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక హోమాలు,పూజలు నిర్వహించారు. బాలాజీతో పాటు జనసేన నాదెండ్ల మండల అధ్యక్షుడు కొసనా పిచ్చయ్య, బండికట్ల రాజగోపాల్,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో మోడరన్ విద్యార్థి జస్వంత్‌కు గోల్డ్ మెడల్

చిలకలూరిపేట,ఆగస్టు28,(ప్రభాతవార్త):



విశాఖపట్నంలోని గాజువాకలోని అగ్నికుల క్షత్రియ కళ్యాణమండపంలో జరిగిన అమరపిని ఎన్షియంట్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024 పోటీలలో స్థానిక మోడరన్ స్కైలార్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి డి జస్వంత్ కటా మరియు టీంకటా విభాగాలలో ప్రథమస్థానం సాధించి గోల్డ్‌మెడల్స్ పొందారు. కాగా బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థి జస్వంత్‌ను మోడరన్ విద్యాసంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, కరాటే ఉపాధ్యాయులు బి రాజా, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామసభలో ఉపాధిహామీ కూలీలు సమస్యలు పరిష్కరిస్తాం

కొల్లిపర,ఆగస్టు 28 (ప్రభాతవార్త



ఉపాధిహామీకూలీలు గ్రామసభలో తెలిపిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు జిల్లా అంబుడ్స్ పర్సన్ ఎంఎస్ కౌముది అన్నారు.బుధవారం మండల పరిధిలోని తూములూరు,కొల్లిపర గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించారు.గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన కౌముది ఉపాధిహామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఫీల్డ్ అసిస్టెంటు పనితీరు బాగాలేదని అతనిని విధుల నుంచి తొలగించాలని ఉపాధిహామీ కూలీలు దరఖాస్తు ద్వారా గ్రామసభలో ఆమె దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా కౌముది మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించటం కోసమే గ్రామల్లో గ్రామసభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రామసభలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

- జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్

కొల్లిపర,ఆగస్టు 28 (ప్రభాతవార్త):



సేంద్రియ వ్యవసాయ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించటానికి అవకాశం ఉందని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సేకరణలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.శ్రేష్ట ఎఫ్‌పిఓ ఛైర్మన్ నెల్లె కుటుంబరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వప్నిల్ పవార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తే ఆ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు.రైతులు పంట మార్పిడి చేయటం అలవాటు చేసుకోవాలన్నారు.అనంతరం మండలంలోని మున్నంగి,కొల్లిపర,తూములూరు తదితర గ్రామాల్లో అరటి,పసుపు పంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో ఉద్యానవన శాఖాధికారి ఉషా,శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు..డైరెక్టర్ ఉయ్యూరు సాంబిరెడ్డి,బొంతు గోపాలరెడ్డి,దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ప్రత్యేక వ్యాపార జోన్లు

గుంటూరు నగరపాలకసంస్థ,ఆగస్టు 28,(ప్రభాతవార్త) :



నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వీధి వ్యాపారులకు ప్రత్యేక జోన్లు ఏర్పాటుకు అనువైన స్థలాల గుర్తింపుకు నగరపాలక సంస్థ,అదనపు కమిషనర్,సిటీ ప్లానర్,సూపరింటెండెంట్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో 3కమిటీలను ఏర్పాటు చేశామని వీధి వ్యాపారులు కూడా ఆయా జోన్లకు వెళ్లడానికి సహాయత్తం కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.రోడ్డుమార్జిన్లు ,ఫుట్ పాత్‌ల ఆక్రమణలకు గుర్తై వాహనాల రాకపోకలకు అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి వస్తుందన్నారు.జోన్ల ఏర్పాటుకు ముందు వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందిస్తామని, ఆయా జోన్లలోనే క్రయ విక్రయాలు చేసుకునేలా వీధి వ్యాపారులు సహకరించాలని కోరారు.జీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులనుద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ జోన్ల ఏర్పాటు అయ్యేవరకు నగరంలో ప్రధాన రోడ్లపైట్రాఫిక్ కు అడ్డంగా ఉన్న వీధి వ్యాపారులకు ముందుగా తెలిపి,రోడ్ మార్జిన్ అతిక్రమించకుండా చూడాలని,వీధి వ్యాపారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.జీఎంసీ సిబ్బంది వీధి వ్యాపారుల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.వీధి వ్యాపారులు కూడా నగర పాలక సంస్థ సిబ్బందికి సహకరించి నిబంధనలు పాటిస్తూ,వారికార్యకలాపాలు నిర్వహించు కోవాలన్నారు.క్షేత్రస్థాయిలో సమస్య ఉత్పన్నమైన ఎడల నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. జోన్ల ఏర్పాటైన పిదప నిర్దేశిత ప్రాంతాలకు తరలివెళ్ళేందుకు సమాయత్తం కావాలన్నారు.

## విశిష్ట వ్యక్తులకు వాగ్దేవి పురస్కార ప్రధానం

గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,(ప్రభాతవార్త) :


స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయప్రాంగణం అన్నమయ్య కళావేదికపై రామరాజు ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశిష్ట వ్యక్తులకు వాగ్దేవి పురస్కార ప్రధానోత్సవ సభ జరిగింది.సభకు రామరాజు ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,అతిథులుగా మిర్యాల్యాద్దు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, రంగస్థల నటుడు రచయిత డాక్టర్ నరాలశెట్టి రవికుమార్,ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,గవర్నమెంట్ టెక్స్ట్ బుక్స్ ప్రింటింగ్ ప్రెస్ డిప్యూటీ డైరెక్టర్ డి.రవికుమార్,ట్రేక్ ఇన్స్పెక్టర్ బి.మధుసూధనరావు తదితరులు పాల్గొని జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఛైర్మన్ గుడిబండి వెంకటరెడ్డి సంకలనం చేసిన కుటుంబం కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు.ప్రముఖ రంగస్థల నటుడు దర్శకుడు నూతలపాటి సాంబయ్య కవితా సంపుటికి స్వీకర్తగా వ్యవహరించారు.వయొలిన్ విద్వాంసులు పి.నందకుమార్,రంగస్థల నటి ఎం.సాయిప్రియ,సబ్‌ట్రెజరీ అధికారి జిత్తు మల్లికార్జునరావులను వాగ్దేవి పురస్కారంతో ఘనంగా సత్కరించారు.సభానంతరం నవభారత్ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగ కళాకారులు నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది.కార్యక్రమాన్ని డి.తిరుమలేశ్వరరావు,సయ్యద్ జానీభాషా,జి.మల్లికార్జునరావులు పర్యవేక్షించారు.



# గుంటూరు వార్త

## రాజకీయాలలోకి యువకులు ముందుకు రావాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగస్టు28,(ప్రభాతవార్త:



ప్రత్యక్ష రాజకీయాలలోకి యువకులు ముందుకు రావాలని, అందుకు అవగాహన పెంచుకొని భవిష్యత్‌కు ఆశాకిరణాల్లాగా తయారుకావాలని స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను కలసిన ఓబిసి జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి కుమారుడు ఆదిమూలం బాలకృష్ణకు తెలిపారు. బుధవారం ప్రత్తిపాటిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా గురుస్వామి తన కుమారుడు బాలకృష్ణతో కలిశారు. ఈ సందర్భంగా బాలకృష్ణను ప్రత్తిపాటి, జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీలు అభినందించారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవు

- వినాయక పందిళ్ళకు సింగిల్ విండో ద్వారా అనుమతులు
- మంగళగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఉత్తరవీధి ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

మంగళగిరి,ఆగస్టు 28,(ప్రభాతవార్త :



చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులపై చర్యలు తప్పవని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖమంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఉత్తరవీధి ముఖద్వారాన్ని మంత్రి ప్రారంభించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రిబ్బన్ కట్ చేశారు. తుల్లిమిల్లి రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా వడ్డించారు. అనంతరం స్థానికులతో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టినవారంతా రెడ్‌బుక్‌లో ఉన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించింది. మీడియాకు, ప్రజాప్రతి నిధులకు, పులివెందుల ఎమ్మెల్యేకు కూడా స్వేచ్ఛ వచ్చిందన్నారు. ఇసుక విధానాన్ని ఇంకా మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని,ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై సమీక్షించడం జరిగింది. ఆరోగ్యశ్రీ రద్దుచేస్తారంటూ వైకాపా దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.రద్దుచేస్తే జీవో చూపించాలని,ఆరోగ్యశ్రీతో పాటు కేంద్రం చెపడుతున్న వైద్య కార్యక్రమాలతో అనుసంధానం చేసి మరింత బలోపేతం చేయటమే మా లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో అవలంభించిన విధానాలను సమీక్షించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం . ఇంగ్లీషు మీడియం రద్దు చేస్తామని ఎక్కడా చెప్పలేదని, మాతృ భాషను విస్మరించకూడదనేది మా సంకల్పం,దశల వారీగా ప్రక్షాళన చేస్తామని వివరించారు.వినాయక విగ్రహాల ఏర్పాటుకు గతంలో 6,7గురి వద్దకు వెళ్ళి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి,వినాయకపందిళ్ళకు అనుమతుల కోసం 2014-19 మధ్యఅవలంభించిన సింగిల్‌విండో విధానాన్ని పునరుద్దరిస్తాం.

### మంగళగిరిలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తాం..

మంగళగిరిలో ట్రాఫిక్ నియంత్రణ,రోడ్ల విస్తరణపై కేంద్ర ప్రభుత్వం సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకోసం విజిబుల్, ఇన్ విజిబుల్ పోలిసింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తాం. ఎయిమ్స్ అభివృద్ధికోసం రోజువారి అవసరాలకు తగ్గట్లుగా నీటి సరఫరా చేస్తామన్నారు.హైడ్రా అంశం తెలంగాణాకు సంబంధించింది.మంగళగిరిలో దశాబ్దాలుగా ప్రభుత్వం స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చాం. ఆ హామీకి కట్టుబడి ఉన్నామన్నారు. రాజధాని అమరావతిలో ఎక్కడన్నా ఆక్రమణలు జరిగితే అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీకోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



నరసరావుపేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త :

పల్నాడు జిల్లాలో ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు పర్యటించనున్నారు. వారి పర్యటనకు సంబంధించి మండలంలోని కాకాని గ్రామం వద్ద జెఎన్‌టియు కళాశాల ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు బుధవారం పరిశీలించారు. కళాశాల ఆవరణలోని హెలిప్యాడ్‌ను, ప్రధాన సభా స్థలాన్ని వారు పరిశీలించారు. హెలిప్యాడ్‌కు సంబంధించి అధికారులకు వారు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయాశాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్, ఎస్పీ వెంట జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు,ఆర్డీవో సరోజ, రోడ్లు భవనాలశాఖ అధికారి రాజానాయక్ ఉన్నారు.

### సిఎం పర్యటనపై కలెక్టర్ సమీక్ష ...

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కలెక్టర్ కార్యాలయంలో బుధ వారం సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలిచ్చారు. సిఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ మొదటిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు ఉండకూడదన్నారు. వన మహోత్సవానికి సంబంధించి జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాల్టిలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో మొక్కలు సరఫరా చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే అధికారులకు, ప్రజలకు తాత్కాలిక టాయిలెట్లు, త్రాగునీటి వసతి, విద్యుత్ సరఫరా వంటివి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు.

## పాలనలో సరికొత్త అధ్యాయం

- అవినీతిని సహించేది లేదంటూ అధికారులు, నాయకులకు హెచ్చరికలు
- అవినీతికి పాల్పడుతున్న నాయకులను పక్కనపెడుతున్న వైనం
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, ఆగస్టు 28 (ప్రభాతవార్త




రాజకీయానికి కొత్త అయితే కాదు గానీ ఎమ్మెల్యేగా మొట్టమొదటి సారి గెలుపొంది బాధ్యతలు చేపట్టిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాలనలో సరికొత్త అధ్యాయానికి తెరలేపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని, తద్వారా ప్రజలకు పారదర్శకమైన పాలనను అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన జారీ చేస్తున్న ఆదేశాలు అటు అధికారులను, ఇటు ప్రజాప్రతినిధులను పరుగులు పెట్టిస్తున్నాయి. నియోజకవర్గంలో వ్యక్తిగత స్వార్థంతో పనిచేసే నాయకులను, అవినీతికి పాల్పడుతున్న అధికారులను పాలనకు దూరంగా ఉంచడంపై నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

**అవినీతిపై ఉక్కుపాదం...**

ఇక తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన జూలకంటి అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ప్రతి కార్యాలయంలో ప్రతి అధికారికి అవినీతికి పాల్పడితే సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. బదిలీలకై తమ వద్దకు వచ్చే అధికారులను అవినీతికి పాల్పడకుండా ఉంటానంటేనే తన నియోజకవర్గంలో పోస్టింగ్ ఇప్పిస్తానని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు సమస్యలపై కార్యాలయాలను సంప్రదిస్తే చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని తెగేసి చెబుతున్నట్లు సమాచారం. ఇక నియోజకవర్గంలో వ్యక్తిగత స్వార్థాలకు పాల్పడుతున్న నాయకులను దూరంగా పెట్టడంపై ఆయా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న దందాలు, దాదాగిరీలు, మోసాల విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తన వద్దకు రావద్దు అంటూ ప్రజలను మోసం చేస్తే సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేయడంపై అతని బాధితులు ఎమ్మెల్యే చర్యలను కొనియాడుతున్నారు. నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలను అంతమొందించేందుకు, పారదర్శకమైన పాలనను అందించేందుకు శాసనసభ్యుడు చేపడుతున్న చర్యలను నియోజకవర్గ ప్రజలు సర్వత్రా స్వాగతిస్తున్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, ఆగస్టు 28, (ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకేను అందించి సత్కరించారు. అనంతరం నియోజక వర్గానికి సంబంధించిన వివిధఅంశాలను తెలియజేశారు. అదే విధంగా పల్నాడు జిల్లా కేంద్రంలో ఈనెల 30న జరిగే వనమహోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల గురించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పల్నాడు కేంద్రంలో జరిగే వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హాజరౌతున్నారని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించి చర్చించేందుకు కలిసినట్లు తెలియజేశారు. అదే విధంగా ఇతర ముఖ్య నాయకులకు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. నియోజకవర్గానికి సంబంధించి త్రాగు నీరు, ఇతర వ్యవస్థలకు సంబంధించిన కార్యక్రమాలపై ప్రణాళికలు అందజేయడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సహకారాన్ని,నిధులను సిఎం చంద్రబాబు నుండి కోరడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ వెంటనే నిలిపివేయాలి

గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,(ప్రభాతవార్త :

రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు నివాసగృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.స్మార్ట్ మీటర్లు బిగించడమే కాకుండా ప్రీపెయిడ్ విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్నదని ఇకనుండి సెల్‌ఫోన్ల తరహాలోనే స్మార్ట్ మీటర్లుకు కూడా రీచేసుకోవాల్సి ఉంటుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.తక్షణమే ఆదాని,షిర్డీసాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు రద్దుచేయాలని, బిగించిన మీటర్లను తొలగించాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

## శిఖర ప్రతిష్ట పూజలలో మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :



ఆధ్యాత్మిక సంపదకు ఆలవాలమై ద్వితీయ తిరుపతిగా బాసిల్లుతున్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వైకుంఠపురం నందు కళాన్యాస పూర్వక శిఖర ప్రతిష్ట పూజలు బుధవారం వైభవంగా ముగిశాయి. వైఖానస ఆగమ పండితులు వేదోక్తంగా ఈనెల 26వ తేది నుండి ప్రారంభించిన పూజలలో ప్రధానంగా ఆలయ గర్భగుడిలో స్వామివారికి, అమ్మవారికి విశేష పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి విశేషంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం స్వామివారి శాంతి కళ్యాణ పూజలలోను, శిఖర కలశ పూజలలోను మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని భక్తి శ్రద్దలతో పూజా విధులు నిర్వహించారు. తొలుత ఆలయ ధర్మకర్తల మండలి ఆలయ కార్యనిర్వహణ అధికారి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సాదర స్వాగతం పలుకుగా వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శిఖరంపై కలశాలకు పూజా విధులు నిర్వహించి అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వేద పండితులు వేదోక్తంగా ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో ఎం.తిమ్మానాయుడు



మంత్రికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా మనోహర్‌మాట్లాడుతూ తుళ్ళూరు బాల నరసింహగౌడ్ ఆలోచన నుండి పుట్టినది వైకుంఠపురం దేవస్థానం అని ఆ రోజున ఆలయ భక్తి శ్రద్దలతో భీజం వేశారని, ఆ తరువాత అనేక మంది భక్తులు దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి చెందుతుందని ఈ విశేష కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించడం తమకెంతో సంతృప్తిగా ఉందని అన్నారు. అదే విధంగా భక్తుల మనోభావాలను కాపాడుతూ ఆలయ అభివృద్ధిలో అందరూ సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని మరింత మెరుగైన సేవలు భక్తులకు అందించేందుకు తన వంతుగా ప్రభుత్వం నుండి నిధులు సేకరించే విషయంలో చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. తెనాలి ప్రాంత వాసులందరికీ వైకుంఠపుర వాసుని శుభాశీస్సులు ఎల్లవేళలా లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు, పలువురు పట్టణ ప్రముఖులు, ఆధ్యాత్మిక చింతనాపరులు పాల్గొన్నారు.

## తెలంగాణాకు సంగం డెయిరీ విస్తరణ

పొన్నూరు, ఆగస్టు 28,(ప్రభాతవార్త



సంగం డెయిరీ కార్యకలాపాలను తెలంగాణా రాష్ట్రానికి విస్తరించే లక్ష్యంతో నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామంలో అత్యాధునిక యంత్ర సామాగ్రితో డెయిరీని ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించిన ట్రెయిల్ రన్ సంగం డెయిరీ ఛైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్-జ్యోతిర్మయి దంపతులు చేతుల మీదుగా పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన మిర్యాలగూడ డెయిరీ నుంచి నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలకు డెయిరీ ఉత్పత్తులను వినియోగదారులకు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ డెయిరీ ప్లాంట్‌కు అనుబంధంగా తెలంగాణా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఆరు చిల్లింగ్ సెంటర్లను త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మూడు లక్షల లీటర్ల కెపాసిటీకి విస్తరించే విధంగా మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్, ఉన్నతాధికారులు, సంగం డెయిరీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ జోనల్ క్యారమ్స్ టోర్నమెంట్ చీఫ్ రిఫరిగా అబ్దుల్ జలీల్ నియామకం



**గుంటూరు స్పోర్ట్స్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**
కడపలో జరిగే ఎల్ఐసీ జోనల్ క్యారమ్స్ టోర్నమెంట్‌కు ఆంధ్ర క్యారమ్స్ సంఘం కార్యదర్శి,ఎల్వీఆర్ క్లబ్ సభ్యులు అబ్దుల్ జలీల్‌ను టోర్నమెంట్ చీఫ్ రిఫరిగా నియమించారు.పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణా కర్నాటకలోని 17డివిజన్ల క్రీడాకారులు పాల్గొననున్నారు.2013లో ఇంటర్నేషనల్ క్యారమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన జలీల్ ఇంటర్నేషనల్ క్యారమ్స్ రెఫరిగా అర్హత సాధించారు.2009లో ఆలిండియా కా ్యరమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన కోచస్‌ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో కూడా ఇండియన్ శిక్షకుల ప్యానల్‌కి అర్హత సాధించారు.జలీల్ చిన్ననాటి నుంచి క్యారమ్స్ ఆడి అనేక మెడల్స్ రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో సాధించారు.జలీల్ చీఫ్ రెఫ్రిగా నియామకం పట్ల ఎల్వీఆర్ క్లబ్ సభ్యులు,కార్యవర్గం,కార్యదర్శి యాగంటి దుర్గారావులు అభినందించారు.

## అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసరాలు

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,ప్రభాతవార్త**
మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పేద,సామాన్య వర్గాల ప్రజలు రోజువారి నిత్యావసరాలు కొనుగోలు చేయలేక ఆర్థికంగా చితికిపోతున్నారని అవగాహన సంస్థ ఆందోళన ప్రకటిస్తుంది.సార ్వత్రిక ఎన్నికల అనంతరం కూడా ధరలు అదుపులోకి రాలేదని వ్యాపారస్తులు ధరలను ఏడాపెడా పెంచేస్తున్నారని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.కూటమి ప్రభుత్వం స్పందించి నిత్యావసర సరుకులధరలు నియంత్రణకు చర్యలుతీసుకోవాలని సంస్థవిజ్ఞప్తి చేస్తుంది.

## తనదైన సాహిత్యశైలితో అపూర్వ రచయితగా పేరు తెచ్చుకున్న కాశీభట్ల వేణుగోపాల్

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**
కాశీభట్ల వేణుగోపాల్ అనే పేరు తెలుగు సాహిత్యంలో సుపరిచితమేనని తన రచనల ద్వారా మనిషిలోని చీకటి కోణాల ఆవిష్కర్తగా సాహితీప్రియుల్లో,పాఠకుల్లో మంచిపేరు తెచ్చుకున్న ఆ అపూర ్వ రచయిత ఈ మధ్యనే మరణించి సాహితీలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేశారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.కాశీభట్ల రచనల్లోని చైతన్య స్రవంతి వల్ల అతడిని హత్తుకునే వాళ్ళు కొందరైతే బండకేసి బాదిన వాళ్ళు కోకొల్లలు ఉన్నారని అయితే ఎక్కువమంది ఆయన భాషా పాటవానికి అచ్చెరువొందారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.

## సిఐడి రాష్ట్ర స్టాండింగ్ కౌన్సిల్ ఝాన్సీలక్ష్మీ తొలగింపు

**గుంటూరు లీగల్,ఆగస్టు 28,ప్రభాతవార్త**
రాష్ట్రవా ్యప్తంగా సిఐడి పోలీసులు నమోదు చేసిన కేసులను పర్యవేక్షించే స్టాండింగ్ కౌన్సి ల్,ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సోమసాని ఝాన్సీ లక్ష్మిని ఆ విధుల నుండి తొలగిస్తూ సిఐడి అదనపు డిజిపి జారీ చేసిన ఉత్తర్వులు బహిర్గతమయ్యాయి.2022మే నెలలో గత వైసిపి ప్రభుత్వం, గుంటూరుకు చెందిన న్యాయవాది ఝాన్సీ లక్ష్మిని మూడేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు జారీచేసింది.ప్రస్తుత ప్రభుత్వం ఆమెకు నెలరోజుల గౌరవవేతనం ముందస్తుగా చెల్లించి,విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రవ్యాప్తంగా పలు కోర్టులు, న్యాయశాఖకు సంబంధించిన వివిధ విభాగాల్లో, పలు హోదాల్లో నామినేట్ పద్దతి ద్వారా విధులు నిర్వహిస్తున్న వారు ఎక్కువశాతం ఇప్పటికే రాజీనామా చేశారు.కొంతమంది ఆ పదవులను అంటిపెట్టుకొని ఉండటంతో వారిని తొలగిస్తూ,ఆయా శాఖల అధికారులు ఉత్తర్వులు జారీ చేస్తున్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారపు వడ్డానం

**కారంపూడి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



కారంపూడి పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వేగ జ్యూయలర్స్ అధినేత యేచూరి మణిదీప్ దంపతులు బుధవారం వజ్రంతో కూడిన బంగారపు వడ్డాణాన్ని అందజేశారు. దేవాలయం వరకు మంగళవాయిద్యాలతో తీసుకువచ్చి అమ్మవారికి అందజేశారు. ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం నేతలు మణిదీప్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు, యేచూరి సత్యనారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు భద్రతపై అవగాహన సదస్సు

**వెల్దుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త**



గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలికలకు ఉమెన్స్ సేఫ్టీపై ఎస్సై సత్యనారాయణ అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలు నడచి వెళ్తున్నా, వాహనాలపై వెళ్తున్నా ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, మాట్లాడినా వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎక్కడికైనా వెళ్లే సమయంలో ఎవరినైనా తోడుగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సమయంలో 100 లేదా 112 కు సమాచారం ఇవ్వాలన్నారు. దీనివల్ల వెంటనే పోలీసులు వారికి రక్షణగా నిలబడతారని తెలిపారు. మహిళల జాగ్రత్తలపై ప్రభుత్వం, పోలీసు శాఖ కృతనిశ్చయంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకిచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:**




చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు గ్రామంలో రైతులు పంట కాలువ సమస్యను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. రైతుల యొక్క కష్టాలను తెలుసుకున్న ధూళిపాళ్ళ తక్షణమే స్పందించి కాలువపై స్వయంగా పర్యటించి కాలువ ప్రారంభం నుంచి చివరి సాగుభూమి వరకు చూశారు. కాలువ పూడిపోవడంతో సాగునీరు పారక భూములు పంట పండక అల్లాడుతున్న విషయాన్ని గుర్తించారు. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూటికాడను, ముళ్ళపొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. నరేంద్రకుమార్ ఆదేశానుసారం అధికారులు తూటికాడను తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో రైతులు ఎమ్మెల్యే ధూళిపాళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో మా గోడు పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవం

### - వేదమంత్రాలతో మార్మోగిన శ్రీ వీరాంజనేయస్వామి ప్రాంగణం

**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:**



కళ్యాణం.....కమనీయం....శ్రీ వేంకటేశ్వరుని పరిణయం....చూతము రారండి అంటూ భక్తులు పెద్ద ఎత్తున శ్రీ స్వర్ణ వెంకటేశ్వరస్వామివారి దేవాలయానికి క్యూ కట్టారు. పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయం, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహించారు. దేవాలయం నిర్మాణదాతలు లింగమల్లు మోహన రఘుకుమార్-స్వర్ణలత కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ముత్యాల తలంబ్రాలను అందజేశారు. నిర్మాణదాతలుగా ఆలయ మర్యాదలు అందుకున్నారు. అర్చకస్వామి రాజాకృష్ణమాచార్యులు నేతృత్వంలో పలువురు అర్చకస్వాములు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు ఉత్సవంలో పాల్గొని తన్మయత్వాన్ని పొందారు. స్వామి,అమ్మవార్ల ఆశీస్సులు అందుకున్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో భక్తులకు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## సంగం డైరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**
మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో సంగం డైరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక సహకార సంఘం భవనంలో పాడి రైతులకు బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం డైరీ మేనేజర్ టి.వీరేంద్రకుమార్, ప్లాంట్ ఇన్‌ఛార్జి కిరణ్‌కుమార్, సహకార సంఘం అధ్యక్షులు ఎ.రాంబాబు, సభ్యులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, గ్రామ పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొత్తం 85 మంది పాడి రైతులకు రూ.2,22000వేలు పంపిణీ చేశారు.

## రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జన సేవా సంఘం,గుంటూరు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం యానాది కాలనీలో నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో పలు అంశాలపై పెద ్దలు బహు జన మహాసభ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడటం జరిగింది.గుంటూరులో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య, సీసీ కెమెరాలు పునరుద్దరణ,ఫుట్ పాత్‌పై వ్యాపార ఆక్రమణలు,మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ పై తల్లిదండ్రులకు కౌన్సి లింగ్ కొన్ని విషయాలపై చర్చించడం జరిగింది.అయితే కార్యక్రమంలో బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు భగత్‌సింగ్,జూపూడి శ్రీనివాసరావు,వర ్ధన్,సత్యనారాయణ,బహుజన మిత్ర సేవాసంఘ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాచిగోళ్ళ రవితేజ,అహ్మసాధి,మిథునచక్రవర్తి,మెన్నెం సునీల్,తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతరగతి ప్రజల అరణ్యరోదన

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**



నేటి భారతీయ సమాజంలో పేదవారు అని చెప్పుకోలేక అలాగని ధనికులం అని చెప్పుకోలేక త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్న కొట్లాది మంది మధ్యతరగతి ప్రజల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని అవగాహన సంస్థ సమావేశంలో పాల్గొన్న వక్తలు అన్నారు.సంస ్థ కార్యాలయంలో "45శాతం ఉన్న మధ్యతరగతి ప్రజల అరణ్యరోదన అన్న అంశంపై చర్చ జరిగింది.చర్చలో రాడికల్ హూ ్యమనిస్టు నాయకుడు కె.చంద్రశేఖర మాట్లాడుతూ 1990తర్వాత దేశంలో అమల్లోకి వచ్చిన సరళీకృత ఆర్ ్ధిక విధానాల వలన దేశంలో 45శాతం ఉన్న మధ్యతరగతి ప్రజలు తమ సంపాదనలో నూటికి 60శాతం పైగా విద్య వైద్యం కోసం వెచ్చించడం జరుగుతుందని దీంతో అప్పుల ఊడిలో కూరుకుపోతున్నారన్నారు.ఆర్థిక విశ్లేషకులు వి.వి.రావ్ మాట్లాడుతూ దేశంలో వివిధ రంగాల్లో వ్యవసాయ,పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తూ దేశస్థుల జాతీయ ఉత్పత్తిలో కీలకపాత్రదారులు మధ్యతరగతి వారేనని ఎంతో శ్రమించి తమ పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దేది వీరేనని ఇలాంటి సేవలందిస్తున్న మధ్యతరగతి పౌరులకు ప్రభుత్వాలు ఇకనైనా సరైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య ట్యాక్స్‌పేయర్స్ నాయకులు బసవగుప్తలు ప్రసంగించారు.

## హాస్యంతో ప్రేక్షకులను గిలిగింతలు పెట్టిన నటుడు పద్మనాభం

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,ప్రభాతవార్త**



ఆహార్యం,సంభాషణా చాతుర్యంతో హాస్యరస పోషణలో ప్రత్యేక ఒరవడిని సృష్టించిన పద్మనాభం తెలుగు ప్రేక్షకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతాడని అవగాహన హాస్యవల్లరి బృంద సభ్యులు నివాళులర్పించారు. సంస ్థ కార్యాలయంలో సినీనటుడు పద ్మనాభం జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సినీరంగ విశ్లేషకులు,అసోసియేట్ డైరెక్టర్ కనగాల జయకుమార్ మాట్లాడుతూ నలుపు తెలుపు సినిమాల కాలం నుంచి కలర్‌ఫుల్,డిజిటల్ సినిమాల వరకు సినీ ప్రేక్షకుడిని నవ్వుల్లో ముంచెత్తి,అప్పుడప్పుడూ అక్కడక్కడా నవరసాల రుచి చూపించిన పద్మనాభంని తెలుగు వారెప్పుడూ మర్చిపోరన్నారు.ప్రముఖ నాటక రచయిత బి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ పాతాళభైరవి,కులగోత్రాలు,గులేబకావళి కథ,తదితర చిత్రాల్లో పద్మనాభం పోషించిన పాత్రలు ఆయన నటనావైశిష్ట్యాన్ని చాటి చెప్పే కొన్ని మచ్చుతునకలు మాత్రమేనన్నారు.హాస్యవల్లరి కోఆర్డినేటర్ వి.వి.రావ్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో మంచితనం శ్రుతిమించితే ఎంత ప్రమాదకరమో పద్మనాభం జీవితమే ఉదాహరణ అని చివరిరోజుల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు.కార్యక్రమంలో గాయనీ గాయకులు రాజశేఖర్,సాయిబాబు,భాగ్యలక్ష్మి,తదితరులు పద్మనాభం చిత్రపటానికి నివాళులర ్పించారు.

## సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

**గుంటూరు స్పోర్ట్స్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**
01-09-2024ఆదివారం ఉదయం 8గంటలకు స్థానిక ఎల్ఈఎం స్కూల్ గ్రౌండ్‌లో జిల్లా సబ్ జూనియర్ బాలుర,బాలికల బాల్ బ్యాడ్మింటన్ జట్ల టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ జరుగుతాయని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర ్శి ఈ.శివశంకర్ తెలిపారు.ఎంపికైన జట్లు తూర ్పు గోదావరి జిల్లా అన్నవరం మండలం గ్రామంలోని సత్యదేవ జూనియర్ కాలేజీ గ్రౌండ్స్‌లో సెప్టెంబర్ 13నుంచి 15వరకు జరిగే అంతర్‌జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారన్నారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2.1.2009 లోపు జని ్మంచినవారై ఉండాలి,ఆధార్ కార్డు,జనన ధృవీకరణ పత్రాన్ని తీసుకొని జిల్లా నిర్వహణా కార్యదర ్శి శివశంకర్‌కు 01-09-2024 ఆదివారం ఉదయం 8గంటలకు రిపోర్టు చేయాలన్నారు.ప్రతి పాఠశాల నుండి ఏడుగురు క్రీడాకారులకు మాత్రమే అనుమతి ఉందని,మరిన్ని వివరాలకు 9396990666 నంబర్‌లో స ంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఈఎన్‌టి సమస్యలపై నిర్లక్ష్యం తగదు

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**





వృద్ధాప్యంలో చెవి,ముక్కు,గొంతు సమస్యలు అధిమవుతాయని వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అనేక ఆరోగ్యసమస్యలు ఎదురవుతాయని అవగాహన సంస ్థ ఆరోగ్య సభలో సీనియర్ ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అన్నారు.సంస్థ కార్యాలయంలో చెవి,ముక్కు,గొంతు వ్యాధులపై జరిగిన ఆరోగ్యసభకు సంస ్థ సభ్యులు టి.వి.సాయిరామ్ అధ్యక్షత వహించారు.డాక్టర్ రామ చంద్రారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వినికిడి లోపాలు,చెవిలో హోరు,తలతిరగటం,ముక్కువెంట రక్తం కారటం,గొంతులో మార్పుల్లాంటివి సాధారణ ఈఎన్‌టి సమస్యలుగా చెప్పుకోవచ్చన్నారు. సైనోసైటిస్ ఉన్నవాళ్ళలో ముక్కులో కేన్సర్ గడ్డలు వచ్చినా,రక్తం కారుతున్నా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.చలిలో తిరగటం,వర్షంలో తడవటం, దుమ్ములో తిరగటం చేయకూడదన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యసభకు హాజరైనవారు అడిగిన సందేహాలను డాక్టర్ రెడ్డి నివృత్తి చేశారు. అనంతరం డాక్టర్ రెడ్డిని సంస ్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస ్థసీనియర్ సభ్యులు కృష్ణాజీ, శివరామకృష్ణయ్య తదితరులు ప్రసంగించారు

## ప్రభుత్వ నిర్ణయం పట్ల అర్చక సమాఖ్య హర్షం

**తెనాలి, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ తమ శాఖపరంగా నిర్వహించిన చర్చల్లో అర్చకులకు వేతనాలు పెంచడం హర్షణీయమని అర్చక సమాఖ్య నాయకులు టి.అనంతాచార్యులు హర్షం వెలిబుచ్చారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అనంతాచార్యులు మాట్లాడుతూ రూ.10వేలు వేతనం తీసుకుంటున్న అర్చకులకు రూ.15వేలు వేతనం ప్రకటించడం, దూపదీప నైవేద ్య పథకానికి గతంలో రూ.5వేలు ఉండగా మరో రూ.5వేలు కలిపి రూ.10వేలు చేయడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా ఎంతో మంది వేదాన్ని అభ్యశించి ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న వారు ఉన్నారని వారిని గుర్తించి తగు ప్రోత్సా హం కల్పించాలన్నారు. దూపదీప నివేదిన పథకం క్రింద చేర్చవలసిన ఆలయాలు మరికొన్ని ఉన్నాయని వాటిని కూడా ఆ పథకంలో చేర్చి ఆలయాలను పూజా విధులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పలువురు అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్త్యాలరాజా 52వ వర్ధంతి

**విజయపురిసౌత్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



శ్రీరాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్, ముక్త్యాలరాజా 52వ వర్ధంతిని కేసీపీ సిమెంటు ఫ్యాక్టరీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా విజయపురిసౌత్‌లో జరుపుకున్నారు. నాగార్జునసాగర్‌లో నెలకొల్పిన రాజా విగ్రహానికి పూలమాలలు వేసి ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు వి.వెంకటరమణ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూలపురుషులు ముక్త్యాలరాజా అని కొనియాడారు. ఆనాడు బంజరు భూములుగా ఉన్న పొలాలు నేడు సిరులు పండించే భూములుగా మారడానికి ఆయన చేసిన కృషి అని తెలిపారు. సర్ ఆర్థర్ కాటన్ చెప్పినట్లు ద్రవ రూపంలో ఉన్న బంగారం అనే సూక్తిని బలంగా నమ్మిన వ్యక్తి ముక్త్యాలరాజా అని అన్నారు. తన సొంత నిధులను వెచ్చించి ఖోస్లా కమిటీకి సాగర్ డ్యాం ప్లాన్, అడవిలో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేశారన్నారు. కార్యక్రమంలో కేసీపీ సీనియర్ డీజీఎంలు కె.రామకోటేశ్వరరావు, కె.ఆనందరెడ్డి, హెచ్ఓడీ జి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఐఎన్‌టీయూసీ యూనియన్ ప్రెసిడెంట్ శివయ్య, యూనియన్ జనరల్ సెక్రటరీ జీఎల్ నారాయణ పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం

**మంగళగిరి,ఆగస్టు 28,ప్రభాతవార్త :**



నిర్మల ఫార్మసీ కళాశాల్లో స్టూడెంట్ కౌన్సి ల్ సెల్,మంగళగిరి గ్రామీణ పోలీస్ డిపార్ట్‌మెంట వారి సంయుక్తాధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యవక్తగా ట్రైనీ డీఎస్పీ ఎం.భార్గవి విచ్చేసి విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు.ఎం.భార్గవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందుతుందని,అదేవిధంగా సైబర్ క్రైమ్స్ కూడా పెద్ద సవాలుగా మారుతున్నాయని,వీటిపై విద్యార్థులు అవగాహన కల్పించుకొని వారి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని వివరించారు.అపరిచితుల నుండి ఫోన్ కాల్స్,మేస్సె జెస్,ఈమెయిల్ ద్వారా ఎటువంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని, ముఖ్యంగా ఓటిపిలను షేర్ చేయొద్దని, పాస్‌వర్డ్‌లను ఎంచుకునే విధానం,వాటిని భద్రపరచుకునే విధానాలు పై వివరించారు.అంతేకాకుండా బాలికలు సోషల్ మీడియాలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో,వారి ప్రొఫైల్స్ పిక్చర్ ్స,వ్యక్తిగత సమాచారం పై తీసుకోవాల్సి న జాగ్రత్తలను,మెళకువలను వివరించారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జి.నిర్మలజ్యోతి,ప్రిన్సి పాల్ డాక్టర్ బి.పాల్‌రెడ్డి స్నేహ మహిళా మండలి అధ్యక్షురాలు వల్లభనేని వాణి,స్టూడెంట్ కౌన్సి ల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సౌజన్య,స్టూడెంట్స్ యాంటీ ర్యాగింగ్ సెల్ కోఆర్డినేటర్ స్వాతి,కళాశాల విభాగాధిపతులు,జాతీయ సేవా పథకం విద్యార్థిని విద్యార్ ్థులు బి-ఫార్మసీ,ఫార్మా డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ గ్యాప్ పొలంబడి పై రైతులకు అవగాహన

**నందిగామ ఆగస్టు 28 ప్రభాతవార్త:**
నందిగామ మండలంలోని గొల్లమూడి గ్రామంలో బుధవారం ఇండ్ గ్యాప్ పొలంబడి నిర్వహించినారు. ఈ కార్యక్రమం పున్నవల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సమన్వయంతో ఏర్పాటు చేశారని సహాయ వ్యవసాయ సంచాలకు డా.ఐ కె. శ్రీనివాస్ తెలిపారు. నందిగామ డివిజన్‌లో చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల మరియు వీరులపాడు మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున 2024-25 సం॥ లో పొలంబడి నిర్వహించనున్నట్లు చెప్పారు. గొల్లమూడి గ్రామంలో నిర్వహిస్తున్న ఇండ్ గ్యాస్ పొలంబడి కార్యక్రమంలో వరి సాగులో మేలైన వ్యవసాయ పద్దతులపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో సమగ్ర వరి పంట యాజమాన్యం పై అనగా సమగ్ర ఎరువుల యాజమాన్యం సమగ్ర నీటి యాజమాన్యం, సమగ్ర కలుపు యాజమాన్యం మరియు సమగ్ర సస్య రక్షణ యాజమాన్యం పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు పురుగుల నివారణకు , విరానారు, వేరులను సుడోమోనాస్ ద్రావణంలో ముంచుట, వరి నారు కొనలను కత్తిరించడంపై ప్రదర్శన చేసి చూపించుట జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.ఎన్.ఐ ఖాసిమ్, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు మరియు రైతు ఉత్పత్తి దారుల సంఘం సిఇఓ తేజ పాల్గొన్నారు. రైతులను ఇండ్ గ్యాస్ పొలంబడి సర్టిఫికేషన్ నిబంధనల మేరకు రైతు ఉత్పత్తి దారుల సంఘంలో రిజిస్టర్ చేయడం జరిగినది.

## దాహం కేకలనుంచి రక్షించండి..సిపిఎం నేతల వినతి..

**నందిగామ ఆగస్టు 28 ప్రభాతవార్త:**
నందిగామ మండల పరిధిలోని లింగాలపాడు గ్రామ ఎస్సీ ఎస్టీ కాలనీలో నెల రోజులైనా ప్రజలకు త్రాగునీరు అందించలేదని సిపిఎం ఆరోపించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో ఎస్ సి ఎస్ టి కాలనీలలో నెల రోజుల నుండి మంచి నీరు సదుపాయంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ నందిగామ సిపిఎం పార్టీ అద్వర్యంలో బుధవారం నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేవారు. గుక్కెడు మంచినీరు కోసం పొరుగు గ్రామాలు వెళ్లి మంచినీరు కోసం పొరుగు గ్రామాలు వెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సి న దుస్థితి నెలకొందని, మంచినీరు లేక ఉప్పుడనీరు తాగి ప్రజలు ఫ్లోరైడ్ బారిన పడుతున్నారని తెలిపారు. తక్షణమే మంచినీరు సమస్య పరిష్కారం చేయడాలని డిమాండ్ చేశారు. లింగాలపాడు గ్రామంలో పారిశుధ్యం బాగాలేదని ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని గ్రామంలో పారిశుద్యం మెరుగు పరచాలని గేదెలు రోడ్ల మీద కట్టేయడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. తక్షణమే లింగాలపాడు ఎస్ సి ఎస్ టి కాలనీ లలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని మంచినీరు సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. డ్రెయినేజీ సిస్టమ్ మెరుగుపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు గోపినాయక్ లాజర్ వేల్పుల ఏసోబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి కృష్ణారెడ్డి మరెన్నో పదవులు పొందాలి.. ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**ఎ కొండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పటిష్టతకు అభివృద్ధికి ఎ కొండూరు మండల పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి, గడ్డి రోజారాణి దంపతులు ఎంతో శ్రమించారని ప్రస్తుతం పార్టీ అధికారంలో ఉన్నందున మరెంతో కష్టపడి పార్టీలో మరెనో ్న పదవులు పొందాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆకాం క్షించారు. కృష్ణారెడ్డి బర్త్‌డే వేడుకల సందర్భంగా టిడిపి శ్రేణులతో నాయకులతో కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాసరావు కృష్ణారెడ్డి, రోజారాణి దంపతులను శాలువలతో ఘనంగా సత్కరించి కేక్ కట్‌చేసి కృష్ణారెడ్డికి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్య కర్తలు, మహిళలు,అంగన్‌వాడీ కార్యకర్తలు కె.సుజాత,లక్ష్మి పద్మ పాల్గొని బర్త్‌డే విషెస్ తెలిపారు.

## గురుకులాల్లో 3నెలలుగా జీతాలు రాక ఉద్యోగుల గిలగిల.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి

**ఎ కొండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల / కళాశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి గత 3 నెలలుగా ప్రభుత్వం జీతాలు విడుదల చేయకపోవడంతో ఎన్‌టిఆర్ జిల్లా కృష్ణాజిల్లాల్లో గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ గురుకులాల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్, పార్ట్‌టైం కుకింగ్, క్యాటరింగ్ వాళ్లు పనిచేస్తున్నారు. గత మూడు నెలలుగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కూటమి ఏర్పడ్డాక తమకు ప్రతినెలా 1వ తారీకు జీతాలు అందుతాయని ఆశించిన ఈ ఉద్యోగులకు తీరా నిరాశే మిగిలింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో 3 నెలలుగా జీతాలు రాక ఇంటి అద్దె, కిరాణా షాపుల్లో సరుకులు తదితర వాహనాల ఈఎంఐ'లు చెల్లించాల్సి రావడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని దీనివల్ల తమ 3 నెలల జీతాలు వడ్డీలకే సరిపోతాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ గురుకులాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి వెంటనే జీతాలు చెల్లించాలని, పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అన్నమో రామచంద్రా అని రోడ్డున పడకముందే ఆదుకోవాలని తిరువూరు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీగిరిరాజు కృష్ణమూర్తి స్మారక,ఆంధ్రరాష్ట్ర రెండవ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ 2024-25

**గుంటూరు స్పోర్ట్స్,ఆగస్టు 28,ప్రభాతవార్త :**
ఆంధ్రరాష్ట్ర క్యారమ్ సంఘ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా క్యారం సంఘ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర క్యారమ్ చాంపియన్‌షిప్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పావులూరి శ్రీనివాస్,గౌరవాతిథిగా చెరుకూరి కాంతయ్య,ప్రత్యేక అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,షేక్ అబ్దుల్ జలీల్ విచ్చేసి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.శ్రీగిరిరాజు కృష్ణమూర్తి జ్ఞాపకార్ ్థంగా కుటుంబ సభ్యులు నగదు రూ.25000లు క్రీడాకారులకు అందజేశారు.మంచి నైపుణ్యం ప్రదర్శించి జిల్లా మరియు రాష్ట్రానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సీఆర్ క్లబ్ కార్యదర్శి పావులూరి శ్రీనివాస్ ప్రసంగించారు.సిఆర్ క్లబ్ యాజమాన్యాన్ని అన్ని ఏర్పాట్లు చేసినందుకు అభినందించారు.ఆంధ్రరాష్ట్ర క్యారమ్ సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 150మంది క్రీడాకారుల్లో మొదటి 6స్థానాలను ప్రకటించారు.ఈ టోర్నమెంట్‌లో పల్నాడు జిల్లా అధ్యక్షులు చల్లగుంట్ల అజయ్‌బాబు,కార్యదర్శి బోయపాటి రవితేజ,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి,టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ శర్మ (బొప్పూడి) పాల్గొన్నారు.టోర్నమెంట్ చీఫ్ రిఫ్రీగా డిఎస్ఆర్ మూర్తి,అసిస్టెంట్ చీఫ్ రిఫ్రీగా ఎండి సిరాజ్ భాషా వ్యవహరించారు.

**--ఫలితాలు**

**--పురుషులు**
మొదటి స్థానం : సిహెచ్ జనార్ధన్‌రెడ్డి (విశాఖపట్నం)
రెండో స్థానం : బి.రవీంద్రరెడ్డి (గుంటూరు)
మూడవస్థానం : జి.జయకుమార్ (గుంటూరు)
నాల్గవ బహుమతి : కె.ఉమామహేశ్వరరావు (ఎన్టీఆర్)
5వ స్ ్థానం : బి.పవన్‌కుమార్ (అనంతపూర్)
6వ స్థానం : టి.మల్లికార్జున (గుంటూరు)

**--మహిళలు :**
మొదటి స్థానం : ఎంఎస్కే హారిక (విశాఖపట ్నం)
రెండోవ స్థానం : ఎల్.హరిప్రియ (విశాఖపట్నం)
మూడవస్థానం : ఎన్.రాజ్యలక్ష్మి (గుంటూరు )
4వ స్థానం : ఎస్కే హుస్నాసమీరా (విశాఖపట్నం)

## మున్సిపల్ కమీషనర్‌గా సుభాష్‌చంద్రబోస్ బాధ్యతలు స్వీకరణ



**వినుకొండ,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
వినుకొండ మున్సిపల్ కమీషనర్‌గా సుభాష్‌చంద్రబోస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సుభాష్‌చంద్రబోస్ సాధారణ బదిలీపై వినుకొండకు వచ్చారు. ఇప్పటి వరకు మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన టి. కృష్ణవేణి నిడదవోలుకు బదిలీ అయ్యారు.

## సర్వసభ్య సమావేశంకు అధికారులు డుమ్మా...

**శావల్యాపురం,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
మండలకేంద్రమైన శావల్యాపురంలో ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు గౌర్హాజరు అవడంతో ఎంపిడివో సీతారామయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపిపి మాట్లాడుతూ మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రభలేందుకు అవకాశం ఉన్నందున్న నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు, క్రిమి సంహారక మందులు అందుబాటులో ఉండేలా వ్యవసాయాధికారుల చూడాలన్నారు. నిబంధనలు పాటించని దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైస్ ఎంపిపిలు నంబూరి ప్రభావతి, చెన్నైశెట్టి రంగారావు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## వినుకొండ రూరల్ సీఐగా ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ..



**వినుకొండ,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
వినుకొండ రూరల్ సీఐగా బి. ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తుళ్ళూరు ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై వినుకొండకు వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సీఐ ప్రభాకర్‌ను పలువురు రూరల్ ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## డెంగీ,మలేరియా,టైఫాయిడ్‌కు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా చికిత్స..



**వినుకొండ,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
సీజనల్ వ్యాదులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వాటికి ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఉచితంగా టెస్టులు చేసి మందులు అందించడం జరుగుతుందని ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం వినుకొండ కమ్యునిటి హెల్త్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు కల్పింస్తున్న భోజన తదితర సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పథకం ద్వారా అందిస్తున్న సేవలను రోగులకు వివరించి సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## ఎమ్మార్పీకి మించి ఎరువులు విక్రయాలు చేస్తే లైసెన్స్ రద్దు



**వినుకొండ,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
ఎరువుల దుకాణందారులు ఎమ్మార్పీకి మంచి రైతులకు ఎరువులను విక్రయిస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడిఏ రవిబాబు హెచ్చరించారు. బుధవారం ఎంఏవో అంజిబాబుతో కలిసి వినుకొండ సబ్ డివిజనల్ పరిధిలోని హోల్‌సేల్, రిటైల్ లైసెన్స్‌లు కలిగిన అధీకృత డీలర్లుతో సమావేశం నిర్వహించారు. నిబంధనలకు అనుగుణంగా ఎరువులు విక్రయాలు చేయాలని చెప్పారు. ప్రతి గురువారం స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సబ్మిట్ చేయాలని ఎరువులు అమ్మకాలు చేసినప్పుడు రైతులకు బిల్లులు ఇవ్వాలని చెప్పారు. ఎరువులు కొనుగోళ్ళలో ఏమైనా సమస్యలు తలెత్తితే రైతులు ఏడిఏ రవిబాబు సెల్: 8331056959, వినుకొండ వ్యవసాయాధికారి కె. అంజిరెడ్డి సెల్: 8331056960కు తెలియజేయాలని చెప్పారు.

## ఎస్‌కేబీఆర్ కళాశాలలో స్వామి వివేకానంద ఫోటో ఎగ్జిబీషన్



**మాచర్ల, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**
శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యాన బుధవారం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జీవితం, సందేశాలపై ఫోటో ఎగ్జిబీషన్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బాలయ్య ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. స్వామి వివేకానంద కలలు గన్న నవ భారత నిర్మాణం జరగాలంటే విద్యార్థులు నైతిక, ఆధ్యాత్మిక విలువలతోపాటు వివేకానంద భావనలను అలవర్చుకోవాలన్నారు. గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులను ఆదర్శంగా తీసుకొని యువత చాలా రంగాల్లో రాణిస్తున్నారు. యువత వివేకానంద బావనలు, రచనలు, సాహిత్యాన్ని అధ్యాయనం చేసి నవ భారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్గా, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యరపతినేని నిందలు వేస్తే చూస్తూ ఊరుకోం

### - టీడీపీ ఎస్సీ నేతలు



**పిడుగురాళ్ల, (ప్రభాతవార్త):**
శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావుపై నిందలు వేస్తే చూస్తూ ఊరికోమని టీడీపీ నేతలు హెచ్చరించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం పార్టీ ఎస్సీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వణిత రవి, మండలఅధ్యక్షుడు లంబపల్లి కొండలు, పట్టణ అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజులు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పిడుగురాళ్ల మండలం జూలకల్లులో మనీషా అనే మహిళ రేషన్ షాపు నడుపుతున్న అమ్మాయి చనిపోయినట్లు జూలకల్లు గ్రామ వైసీపీ నాయకులే కట్టుకథలు అల్లి టీడీపీ నాయకులపై బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. రేషన్‌షాపు విషయంలో తలెత్తిన వివాదంలో ఎన్‌ఎస్‌పీ కాలువలో దూకి సూసైడ్ చేసుకుంటున్నా అని లెటర్ రాసి వెళ్లిపోయిన మనీషాను నరసరావుపేటలో వైసీపీ నాయకుల సమక్షంలోనే పెట్టుకొని చనిపోయినట్లు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గురజాల నియోజకవర్గంలో ఎన్నో హత్యలు చేయించి నియోజకవర్గంలో ఓడిన తర్వాత కూడా పాతపాటే పాడుతూ శవరాజకీయాలు చేయడం వైసీపీకి వెన్నతోపెట్టిన విద్య అన్నట్లే మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. జూలకల్లులో జరిగిన సంఘటన మనీషా కుటుంబ విషయమని, దానికి జూలకల్లు వైసీపీ నాయకులు రాజకీయ రంగు పులిమారని అన్నారు. ప్రజలు తప్పుదోవ పట్టిస్తూ నిందలు టీడీపీ నాయకుల మీద, పార్టీ మీద వేయడం సమంజసం కాదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో లంబపల్లి లచ్చయ్య, మార్కు, వెంకటేష్, అంకయ్య, రవి, కాపూరి దానియేలు, ఏసుబాబు, నన్నేపొగు కోటేశ్వరరావు, లంబపల్లి మునియ్య, మేదర కృష్ణయ్య, వర్ధనపు, గుండాల ఆనంద్, చల్లగుండ్ల రూబెన్, బొక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మంచికల్లు రాక

**రెంటచింతల, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**
మండలంలోని మంచికల్లు గ్రామంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి గురువారం పర్యటించనున్నారు. ఓ వేడుకలో పాల్గొన్న అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. జూన్ నా ఎన్నికల ఫలితాల అనంతరం బ్రహ్మానందరెడ్డి మంచికల్లు గ్రామానికి రావడం ఇదే ప్రథమం. గత ఎన్నికల్లో ఈ గ్రామంలో టీడీపీకి మంచి మెజార్టీ వచ్చింది.

## ఇరువురు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు

**రెంటచింతల, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**
మద్యం సేవించి ఏర్పడిన వివాదంలో ఓ వ్యక్తిపై దాడి గాయపరిచిన ఇద్దరు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపారు. ఈ ఘటన సోమవారం రాత్రి రెంటాలలో జరిగిందన్నారు. మంచికల్లు గ్రామానికి చెందిన బాధితుడు కె అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు రెంటాలకు చెందిన జనార్ధనరెడ్డి, చెన్నారెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు చెట్లను కాపాడుకుందాం

**దుర్గి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**




పర్యావరణ పరిరక్షణకు చెట్లను కాపాడుకుందాంమని దుర్గి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో విచ్చలవిడిగా చెట్లను నరకటంపై తీర్మానం చేశారు. కొందరు స్వార్థపరులు విచ్చలవిడిడి చెట్లను నరికి సొము్మ చేసుకుంటున్నారని దానిని నివారించాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు. పంచాయితీరాజ్, రెవెన్యూ, ఫారెస్టు, పోలీసుశాఖల సమన్వయంతో చెట్లను నరికే విధానాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు సమావేశంలో తీర్మానం చేద్దామన్నారు. మండల అభివృద్ధికి కృషి చేద్దామని, గ్రామాలలోని మౌలిక అవసరాలను బట్టి పనులు చేపడతామన్నారు. జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లియలమంద మాట్లాడుతూ ధర్మవరం బుగ్గవాగు రక్షిత మంచినీటి పథకం నిలిచిపోవటంతో మండల ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో తరుచూ విద్యుత్ కోతలు ఉంటున్నాయని దాని నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, ఉదో్యగులు బాధ్యతలను గుర్తురెగి పనిచేయాలన్నారు. స్పందించిన ఎంపిడిఓ ప్రస్తుతం ఉన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు సమీకరణ జరుగుతుందని త్వరలోనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యుత్ కోతల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో ఎఈ వెంకటేశ్వరనాయక్, సూచించారు. మండలానికి 25 మినీ గోకులం షెడ్ల నిర్మాణం మంజూరయ్యాయని, మరో 25 యూనిట్లు అవసరమున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని రెండవ విడతలో కూడా 25 యూనిట్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. మండలస్థాయి వివిధశాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతిని వివరించారు. మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు ఫణీంద్రకుమార్, ఏవో శివ ప్రసాద్, మండల వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి, ఎపివో వెంకటేశ్వర్లు, పిఆర్‌ఎఈ హనుమంతరావు, పిహెచ్‌సి వైద్యాధికారి సైదులు, ఆర్టీసి ప్రతినిధి లాలునాయక్,ఎంపిటిసి సభ్యలు, గ్రామ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన్మ ద్వారా చెంచులకు మహర్దశ

**వెల్దుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని హనుమాపురం, రామ చంద్రాపురం తండా చెంచు గూండెలలో ప్రధాన మంత్రి జన్మన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీడీఏ హార్టికల్చర్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చెంచుల వెనుకబాటుతనాన్ని దూరం చేయడానికి జన్మన్ కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గృహాలు, మంచినీటి వసతి, సోలార్ విద్యుత్ సౌకర్యం, ఉచిత రేషన్ పంపిణీ, ఉచిత గ్యాస్, నైపుణ్యవికాసం, జీవన ఉపాధి మెరుగుదల, వైద్యం మొదలగు అవకాశాలను కల్పించడానికి సంకల్పించిందని అన్నారు. ఉపాధిహామీ ద్వారా పని కల్పించి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా చర్యలు ఉంటాయన్నారు. ఏఓ డి.ప్రసాదరావు మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి 8, హనుమాపురం గ్రామానికి 31 ప్రభుత్వ గృహాలు మంజూరయ్యాయని, ఒక్కొక్క ఇంటికి 283 వేల రూపాయలు ఆర్థికసాయం అందుతుందన్నారు. దీనిలో లక్ష రూపాయలను ముందస్తుగా చెల్లించి గృహ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పించే ఈ కార్యక్రమాల ద్వారా చెంచుల పురోగతిని సాధించాలని ఏపీఓ రేఖాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, గిరిజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వాహనదారులు సేఫ్టీ నిబంధనలు పాటించాలి : ఎస్సైసత్యనారాయణ

**వెల్దుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో రోడ్డు సేఫ్టీపై ప్రజలకు అవగాహన సమావేశాన్ని ఎస్సై సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ వాహనాలను నడిపే ప్రతిఒక్కరూ డ్రైవింగ్ నిబంధనలు తెలుసుకోవాలని కోరారు. నిబంధనలు తెలుసుకుంటే ప్రమాదాలు వాటిల్లకుండా జాగ్రత్త పడతారని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకు సంబంధించిన పత్రాలను తమ వెంట ఉంచుకొని ప్రయాణం చేయాలన్నారు. పోలీసు తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## న్యూటన్స్ కళాశాలకు జాతీయ గుర్తింపు

**విజయపురిసౌత్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ గుర్తింపు వచ్చిందని కళాశాల యాజమాన్యం, సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విజయపురిసౌత్ మాచర్ల సమీపంలో గల న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ జూన్ 25, 26 తేదీల్లో ఒరెండు రోజులపాటు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కమిటీ కళాశాలకు వచ్చి కళాశాలలోని తరగతి గదులను, లేబొరేటరీ, గ్రంథాలయాన్ని, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సదుపాయాలను, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్‌ను, పరీక్షా కేంద్రాన్ని, కళాశాల హాస్టల్ సదుపాయాలను, ఆర్వో ప్లాంట్‌ను, హార్వెస్ట్ ప్లాంట్‌లను, సోలార్, బయోగ్యాస్ రెన్వాల్ ఎనర్జీ, కళాశాల ఓపెన్ థియేటర్, కళాశాల పచ్చదనం, తదితర సదుపాయాలను పీర్ కమిటీ నిశితంగా పరిశీలించింది. ఈ కమిటీ వారు న్యూఢిల్లీలోని నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్‌కు తమ నివేదికను సమర్పించారు. దీంతో న్యూటన్స్ కళాశాలకు జాతీయ గుర్తింపును ప్రకటించింది. ఈ సందర్భంగా జున్నా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం శుభపరిణామమని కొనియాడారు. కళాశాలలోని ప్రతి ఒక్కరినీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డా|| జగదీశ్వరరెడ్డి కళాశాల అభివృద్ధికి సహకరించిన పూర్వవిద్యార్థులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని శాఖల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

## మహంకాళి అమ్మవారి దేవస్థానానికి రూ.50,058లు విరాళం

**నరసరావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త**



మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయానికి బుధవారం డి.వెంగళరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు రామ్మోహన్‌రెడ్డి - శ్రీలక్ష్మి దంపతులు రూ.50,058లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి సత్కరించారు. శ్రావణమాసం సందర్భంగా ఈ నెల 30వతేదీ శుక్రవారం అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమం జరుగుతుందని ఈవో తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 29వతేదీలోగా వారి పేర్లను ఆలయంలో నమోదు చేయించుకోవాలన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులకు దేవాలయంలో ఆధ్వర్యంలో ఉచితంగా పూజా సామాగ్రిని అందిస్తామని ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

## బీజేపీ సభ్యుత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలి

**వినుకొండ,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
బీజేపీ సభ్యుత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకుడు, కార్యకర్త చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ మేడం రమేష్ అన్నారు. బుధవారం స్థానిక వెల్లటూరు రోడ్డు నందుగల ఎంపిసి కళ్యాణమండపం నందు బొల్లాపల్లి మండల బీజేపీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడం రమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్న పార్టీ సభుత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని చెప్పారు. బొల్లాపల్లి మండలంలో 15వేల సభ్యుత్వాలు చేయాలని నిర్ణయించారు.సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగంపై సిబ్బందికి శిక్షణ

**గురజాల, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సంధ్యారాణి ఆధ్వర్యాన బుధవారం సిబ్బందికి పంటకోత ప్రయోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పంటకోత ప్రయోగం ప్రాముఖ్యతను తెలిపి ప్రయోగం చేసే విధానాన్ని వివరించారు. పంట కోత ప్రయోగం చేసే సమయంలో సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పల్నాడు జిల్లా పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో ఈ సందర్భంగా ఆయన చర్చించారు. వన మహోత్సవంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. అదే విధంగా జెఎన్‌టియు కళాశాల వద్ద వన మహోత్సవ కార్యక్రమంతో పాటు సభా కార్యక్రమంలోనూ హాజరయ్యే పార్టీ నాయకులు, ప్రజలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. అధికారులతో ఇప్పటికే పలుమార్లు ఏర్పాట్లపై చర్చించడం జరిగిందన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. ప్రజల మనుగడ ప్రకృతితో ముడిపడి ఉంటుందన్నారు. గత ప్రభుత్వం పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేసిందన్నారు. అయితే కోడెల ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. మొక్కలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు నల్లపాటి రాము, వేల్పుల సింహాద్రియాదవ్, కడియాల రమేష్, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, బెల్లంకొండ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవానికి ప్రతిభ చూపిన ఐదు పాఠశాలలు ఎంపిక

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లాలో అత్యుత్తమ క్రీడా ప్రదర్శన చేసిన ఐదు పాఠశాలలను పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారులు ఎంపిక చేశారు. వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలియజేశారు. చిలకలూరిపేట ఏఎంజి పాఠశాల, నందిగామ జెడ్పీ పాఠశాల, పసుమర్రు జెడ్పీ పాఠశాల, సుగాలి (సత్తెనపల్లి) జెడ్పీ పాఠశాల, శావల్యాపురం జెడ్పీ పాఠశాలలను జాతీయ క్రీడా దినోత్సవానికి ఎంపిక చేశారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో వారికి సన్మాన కార్యక్రమం ఉంటుందని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు తెలియజేశారు. ఎంపికైన పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.

## స్పందించిన అధికారులు

### - ఫోటో గ్రాఫర్ల 19మందికి సుమారు రూ.12లక్షలు పంపిణీ



**పొన్నూరు, ఆగస్టు 28,(ప్రభాతవార్త):**
సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో వీడియో కవరేజ్ కోసం నియమించిన ఫోటో గ్రాఫర్లకు ఇవ్వాల్సిన నగదును ఇవ్వకపోవడంతో వారు మంగళవారం ఆందోళన చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో స్పందించిన అధికారులు ఫోటోగ్రాఫర్లకు ఇవ్వాల్సిన నగదును బుధవారం వారికి అందజేశారు. గతంలో ఇచ్చిన అడ్వాన్సులు పోను మిగిన నగదును 19మందికి రూ.12లక్షలు అందజేశారు. దీంతో ఫోటోగ్రాఫర్ల సమస్య పరిష్కారం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తే గాని అధికారులు స్పందించలేదని, గత్యంతరం లేని పరిస్థితుల్లో ధర్నా చేయాల్సి వచ్చిందన్నారు. అందుకు స్పందించి నగదును అందజేసిన అధికారులకు ఫోటోగ్రాఫర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, ఆపరేటర్ సిరాజుద్దీన్ తదితరులున్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఆగస్టు 28,(ప్రభాతవార్త):**



చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నం నాగలక్ష్మికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను అందజేసిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్క్రీనింగ్ అండ్ ఎవాల్యూషన్ ఆఫ్ బయోయాక్టివ్ మెటబోలైట్స్ ఫ్రమ్ కుర్కుమ లోంగ అండ్ టినోస్పోర కార్డిఫోలియా అగెనెస్ట్ పల్మనరీ ఫిబ్రోసిస్ ఇన్ మైస్ అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్టుమెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.కృపానిధి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఇటీవల యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జి పమిడిఘంటం శ్రీనరసింహ చేతుల మీదుగా డాక్టరేట్ ను అందజేశారు. డాక్టరేట్ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నం నాగలక్ష్మిని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఉచిత ఇసుక బుకింగ్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

### - తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి



**పొన్నూరు, ఆగస్టు 28,(ప్రభాతవార్త):**
ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు చేసుకొనే వారి కోసం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉచిత ఇసుక బుకింగ్ కౌంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ఇసుక బుక్ చేసుకోవాలనుకునేవారు కస్టమర్, డ్రైవర్, బండి విరాలను, ట్రాన్స్‌పోర్టు చార్జెస్ కట్టి బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అందుకు సంబంధించి ఏ రోజు, ఏ సమయం అనేది ఆన్‌లైన్‌లో స్లాట్ కేటాయించడం జరుగుతుందన్నారు. కేటాయించిన స్లాట్ సమయానికి ఇసుక స్టాక్‌యార్డు వద్దకు నేరుగా లోడింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఒక వ్యక్తికి రోజుకు 20మెట్రిక్ టన్నుల విసుకను మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. స్లాట్ బుకింగ్ లేని వాహనాలను స్టాక్‌యార్డులోకి అనుమతించరని చెప్పారు.పూర్తి వివరాల కోసం తహశీల్దార్ కార్యాయలంలో ఏర్పాటు చేసిన బుకింగ్ కౌంటర్ వద్ద సంప్రదించాని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, మాదల వెంకటేశ్వరరావు, బండ్ల మూడి బాబూరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తోట ప్రసాద్, ఆకుల సాంబశివరావు, టి.లక్ష్మీనారాయణ చౌదరి, ఆరె ప్రసాద్,చెన్నుపాటి భాస్కర్, జనసేన నాయకులు షేక్ కరీముల్లా,వల్లంశెట్టి శ్రీధర్, తదితరులున్నారు.

## నలుగురు మోటార్‌సైకిళ్ల దొంగలు అరెస్టు

**చిలకలూరిపేట,ఆగస్టు28,(ప్రభాతవార్త):**
చిలకలూరిపేట పట్టణం, నరసరావుపేట పట్టణంలో పలుచోట్ల మోటార్‌సైకిళ్లు దొంగతనం చేసే నలుగురిని చిలకలూరిపేట పట్టణ పోలీసులు బుధవారం సాయంత్రం పట్టణంలోని వైఎస్‌ఆర్ కాలనీ రోడ్‌లో అరెస్ట్‌చేసి వారి వద్దనుంచి 5 మోటారుసైకిళ్లు, కొంత నగదున్లు పట్టణ సిఐ పి రమేష్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్ఐ డి చెన్నకేశవులు తెలిపారు. అరెస్ట్‌చేసిన వారిలో పట్టణంలోని సాంబశివనగర్‌కు చెందిన జూపుడి రాజేష్ (20), మదర్‌థెరిస్సా కాలనీకి చెందిన షేక్ అబ్దుల్‌భాషా(28), పాలడుతు నాగేశ్వరరావు(24), దాసరి వెంకటేశ్వర్లు(21)లు ఉన్నారని పట్టణ ఎస్ఐ తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

## విద్యార్థులకు భవిష్యత్తు అవగాహనపై కార్యక్రమం

**యడ్లపాడు, అగస్టు 28, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులతో భవిష్యత్తు అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై వి బాల కృష్ణ బుధవారం నిర్వహించారు. పాఠశాలలో 8నుండి 10వ తరగతి వరకు ఉన్న 250మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ మంచి, చెడు అలవాట్లు క్రమశిక్షణ, టైంమేనేజ్మెంట్, భవిష్యత్తు ప్రణాళికల లక్ష్యాన్ని నిర్దేశించుకోవటం జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడం, చదవటం మరియు రాయటం మీద భవిష్యత్తు నిర్ణయించుకొనే వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ సినిమా 'భలే ఉన్నాడే'



భలే ఉన్నాడే ఫ్యామిలీ అంతా కలసి చూడదగ్గ బ్యూటిఫుల్ ఎంటర్‌టైనర్: ప్రెస్ మీట్‌లో హీరో రాజ్ తరుణ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్‌కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె.శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్‌బస్టర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వినాయకచవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్‌లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. నేను వర్క్ చేసిన డైరెక్టర్స్‌లో శివసాయి వన్ ఆఫ్ ది బెస్ట్ డైరెక్టర్. తన కన్విక్షన్, సినిమాని చేసే విధానం అద్భుతంగా వుంది. నాకు డైరెక్టర్ అవ్వాలని వుందని ఎప్పుడూ చెబుతుంటాను. ఆయన డైరెక్ట్ చేసిన విధానం చూసిన తర్వాత నేను ఇంకా నేర్చుకోవాల్సింది చాలా వుందని అర్థమైంది. కిరణ్‌గారు చాలా సపోర్ట్ చేశారు. డైరెక్టర్ విజన్‌కి తగ్గట్టు ప్రతిది సమకూర్చారు. మనీషా చక్కగా పెర్ఫార్మ్ చేసింది. తెలుగు నేర్చుకొని డబ్బింగ్ చెప్పింది. శేఖర్‌చంద్రతో ఇది నా మూడో సినిమా. బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. మారుతిగారితో ఎప్పటినుంచో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమాతో కుదిరినందుకు చాలా హ్యాపీగా వుంది. సెప్టెంబర్ 7న సినిమా థియేటర్స్‌లో రిలీజౌతుంది. ఇది ప్రోపర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీ అంతా కలసి చేసేలా తీశాం. బూటిఫుల్ ఎంటర్‌టైనర్, చాలా మంచి ఎమోషన్స్ వుంటాయి. తప్పకుండా థియేటర్స్‌లో సినిమా చూడండి అన్నారు.

హీరోయిన్ మనీషా కంద్కూర్ మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ మూవీ. చాలా ఎక్సయిటింగ్‌గా వుంది. ఇందులో రొమాన్స్, కామెడీ వుంది. మీ అందరికీ నచ్చుతుంది. టీం అంతా చాలా సపోర్ట్ చేశారు. రాజ్ బెస్ట్ కో-స్టార్. దర్శక నిర్మాతలకు థాంక్యూ. శేఖర్‌గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. అందరూ థియేటర్స్‌లో మూవీ చూసి ఎంజాయ్ చేయాలి అని కోరారు.

డైరెక్టర్ శివసాయి వర్ధన్ మాట్లాడుతూ..భలే ఉన్నాడే నా ఫస్ట్ మూవీ. సినిమా కూడా చాలా బావుంటుంది. నాకు అవకాశం ఇచ్చిన మారుతిగారికి థాంక్స్. రాజ్ తరుణ్ ఈ టైటిల్‌కి పర్ఫెక్ట్ యాప్ట్. చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాడు. ఇందులో తను శారీ డ్రాపర్ క్యారెక్టర్‌లో కనిపిస్తాడు. అమ్మాయికి చీర కట్టాలంటే ఒక కంఫర్టబుల్ లెవల్ వుండాలి. దాని ప్రకారం ఈ క్యారెక్టర్ లుక్‌ని డిజైన్ చేశాం. తను ఎందుకు ఇలా వున్నాడనేది సెప్టెంబర్ 7న తెలుస్తుంది. వినాయకచవితి రోజు రిలీజ్ చేస్తున్నాం కాబట్టి మార్నింగ్ పూజ చేసుకొని ఈవెనింగ్, నైట్ షోకి వెళితే హ్యాపీగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా ఇది. చాలా హెల్దీ కామెడీ వుంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.

నిర్మాత కిరణ్ కుమార్..ఇది మా ఫస్ట్ సినిమా. చాలా మంచి సినిమా తీశామనే నమ్మకం వుంది. సినిమా చాలా బావుంటుంది. రాజ్‌గారు, డైరెక్టర్‌గారు, అందరికీ థాంక్యూ. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అందరికీ నచ్చుతుంది అన్నారు.

సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర మాట్లాడుతూ.. ఈ సినిమా సూపర్ ఎక్స్‌పీరియన్స్. చాలా కొత్త జోనర్. సాంగ్స్ డిఫరెంట్‌గా ట్రై చేశాం. రెండు పాటలు విడుదలయ్యాయి. మంచి రెస్పాన్స్ వస్తోంది. మారుతిగారు చాలా మంచి ఐడియాస్ ఇచ్చారు. రాజ్ తరుణ్‌తో ఇది మూడో సినిమా. రాజ్ క్రేజీ ఎనర్జీతో చేశారు. ఆడియన్స్ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు.



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'దేవర' కోసం అందరికీ తెలిసిందే. సెప్టెంబర్ 27న గ్రాండ్‌గా పాన్‌ఇండియా లెవెల్లో సినిమా రిలీజ్ కాబోతుంది.

## గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న 'జనక అయితే గనక'



ఆకట్టుకుంటోన్న సుహాస్, దిల్ రాజు ప్రొడక్షన్స్ 'జనక అయితే గనక' ట్రైలర్..సెప్టెంబరు 7న మూవీ గ్రాండ్ రిలీజ్.

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరోహీరోయిన్లుగా దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. మంగళవారం ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే..సుహాస్‌కు పెళ్లైనప్పటికీ పిల్లలు వద్దని అనుకుంటూ ఉంటాడు. అందుకు కారణం..ఖర్చులు పెరిగిపోతాయని అతని భయం. భార్యకు ఏం చెప్పి మేనేజ్ చేస్తున్నాడనేది ఎవరికీ అర్థంకాదు. అతని కుటుంబ సభ్యులందరూ పిల్లలు కనమని ఎంత బలవంతం చేసినా అందరికీ సర్ది చెప్పేస్తుంటాడనే విషయాలను కామెడీ సన్నివేశాలతో చూపించారు. ఇలాంటి మనస్తత్వమున్న హీరోకి తన భార్య గర్భవతి అని తెలిసినప్పుడు ఏం చేస్తాడు.. మధ్య తరగతి వ్యక్తి అయిన హీరో ఎవరిపై కేసు వేస్తాడు..ఎందుకు? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు.

బలగం వంటి సెన్సేషన్ బ్లాక్‌బస్టర్ సాధించి దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో వస్తోన్న సినిమా ఇది. బలగం సినిమా కంటెంట్‌పై దిల్ రాజు ఎంత నమ్మకంగా ఉన్నారో..అంతే నమ్మకంతో 'జనక అయితే గనక' సినిమాపై నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, నా ఫేవరేట్ నా పెళ్లాం సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ కూడా సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతుంది.

ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ "మధ్య తరగతి తండ్రికి ఉండే కష్టాలను అందరం చూసే ఉంటాం ప్రతి ఇంట్లో ఉండేదే. డైరెక్టర్ సందీప్ తన రియల్ లైఫ్‌లో చూసిన ఇన్సిడెన్స్‌ను బేస్ చేసుకుని కథను తయారు చేశారు. దీన్నిహ్యూమరస్‌గా, మంచి కాన్సెప్ట్‌తో సినిమా చేశారు. సినిమా చూశాను. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమాను మీరు చూడబోతున్నారనే నమ్మకంతో ఉన్నాం. సెప్టెంబర్ 7న సినిమాతో మీ ముందుకు వస్తున్నాం. కావాల్సినంత హ్యూమర్ ఉంటుంది. నాన్ స్టాప్ ఎంటర్‌టైనర్ మూవీ ఇది. సుహాస్, సంగీర్తన జంట ఆన్ స్క్రీన్ చక్కగా ఉంటుంది. సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక' సినిమాతో మీ అందరి ముందుకొస్తున్నాం" అన్నారు.

## క్లాస్ సినిమా 'మత్తు వదలరా2'



క్లాస్ ఎంటర్‌టైన్‌మెంట్, మైత్రీ మూవీ మేకర్స్, శ్రీ సింహా కోడూరి, సత్య, రితేష్ రానా క్రేజీ ఎంటర్‌టైనర్ 'మత్తు వదలరా 2' నుంచి ఫారియా అబ్దుల్లా ఫస్ట్ లుక్ రిలీజ్.

శ్రీ సింహా కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో వచ్చిన సెన్సేషనల్ హిట్ మూవీ 'మత్తు వదలరా'. ఇప్పుడు అదే క్రియేటివ్ టీమ్ సీక్వెల్ 'మత్తు వదలరా 2'తో ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్లకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

'మత్తు వదలారా 2'లో హీరోయిన్ ఫారియా అబ్దుల్లా నిధి పాత్రలో కనిపించనున్నారు. ఈ రోజు మేకర్స్ ఫారియా అబ్దుల్లా ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. గన్ పట్టుకొని ఇంటెన్స్ లుక్‌లో చూస్తున్న ఫారియా యాక్షన్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో సునీల్, వెన్నెల కిషోర్, అజయ్, రోహిణి, రాజా చెంబోలు, ఝాన్సీ, శ్రీనివాస్‌రెడ్డి, గుండు సుదర్శన్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రతి పాత్ర కీలకంగా ఉండబోతోంది. ప్రముఖ నటులు చేరడంతో ఎంటర్‌టైన్‌మెంట్ నెక్స్ట్ లెవల్లో వుండబోతోంది.దీనికి కాల భైరవ సంగీతం అందిస్తుండగా, సురేష్ సారంగం సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.ఈసినిమా సెప్టెంబరు 13న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## అలరిస్తున్న 'ఈసారైనా?' ఫస్ట్‌సాంగ్



"ఈసారైనా" సినిమా నుండి మొదటి పాట ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఈసారైనా సినిమాలోని మొదటి పాట? ఇటీవల విడుదలైంది. యూట్యూబ్ మరియు అన్ని సంగీత ప్లాట్‌ఫారమ్‌లలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. రాకేందు మౌళి రాసిన మనోహరమైన సాహిత్యం మరియు అర్జున్ విజయ్ యొక్క అద్భుతమైన గానంతో ఈ ట్రాక్ యువత నోట ప్రతిధ్వనిస్తోంది.

విప్లవ్ దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రను పోషించాడు. "ఈసారైనా" సినిమా ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ అదేవిధంగా అతని ప్రేమను వెతుక్కునే దిశగా సాగుతుంది. ఈ చిత్రానికి తేజ్ కథలోని ఎమోషన్‌ని పండించేలా అద్భుతమైన సంగీతం అందించారు. సంకీర్త్ కొండ సహనిర్మాతగా అశ్విని అయలూరు ప్రధాన నటిగా నటించారు. ఈ చిత్రం ఈ జనరేషన్‌కి తగినట్టుగ అన్ని ఎమోషన్స్‌ను అందించే ఒక ప్రామిసింగ్ సినిమా.

ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించింది. జనాలను ఆకట్టుకునే టైటిల్‌తో "ఈసారైనా" ఇటీవలి కాలంలో ఎంతగానో ఎదురుచూస్తున్న చిన్న చిత్రంగా దూసుకుపోతోంది.

## ప్రేక్షకులను అలరించనున్న 'అహో! విక్రమార్క'



'అహో! విక్రమార్క' అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. దర్శకుడు పేట త్రికోటి

బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణభారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో ఆకట్టుకున్న దేవ్‌గిల్ ప్రస్తుతం 'అహో! విక్రమార్క' అంటూ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు. రాజమౌళి వద్ద కో డైరెక్టర్‌గా పని చేసిన పేట త్రికోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. దేవ్‌గిల్ ప్రొడక్షన్స్ మీద నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 30న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రదర్శకుడు త్రికోటి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

"నేను మగధీరకు కో డైరెక్టర్‌గా పని చేశాను. ఆ టైంలోనే దేవ్‌గిల్‌తో పరిచయం ఏర్పడింది. ఆ టైంలో నేనే అతనికి డైలాగ్స్ ప్రాక్టీస్ చేయించేవాడిని. అప్పటి నుంచి మా మధ్య మంచి బంధం ఉంది. హీరోగా ఓ సినిమా చేయాలని దేవ్ గిల్ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. కానీ నేను అంత సీరియస్‌గా తీసుకోలేదా. ఆర్‌ఆర్‌ఆర్ కోసం పని చేస్తున్న టైంలో దేవ్ గిల్ సినిమా ప్రపోజల్ తీసుకొచ్చాడు. పూణెలో ఓ ఆఫీస్ కూడా ఓపెన్ చేసేశాడు.

దేవ్ గిల్‌కు విలన్ ఇమేజ్ ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న వ్యక్తిని హీరోగా తెరపైకి తీసుకు రావాలంటే ఎలాంటి జూనర్ చేయాలని చాలా అనుకున్నాం. ఫ్యామిలీ, ఎమోషన్ ఇలా ఏది చేసినా అంత కుదరదని అనుకున్నాం. చివరకు ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రతో కథను నడిపిస్తే బాగుంటుందని ఈ కథను అనుకున్నాం. విజయేంద్ర ప్రసాద్ వద్ద పని చేసిన వర్మ ఈ కథను అద్భుతంగా రాశారు. దేవ్ గిల్ తన ఇన్‌పుట్స్ కూడా ఇస్తుండేవాడు.

ఇందులోని పోలీస్ ఆఫీసర్ ఆంధ్రా నుంచి పుణేకు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. అలా ఈ కథను అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. హిందీ, మరాఠీ, తెలుగు ఇలా అన్ని భాషల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది.

ఇందులో హీరోయిన్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. లెక్చరర్ పాత్రలో హీరోయిన్ కనిపిస్తారు. ఓ తెలుగమ్మాయి అయితో బాగుంటుందని చిత్రా శుక్లాని తీసుకున్నాం. ఆమె చక్కగా నటించారు. ఈ కథ కమర్షియల్‌గా దేవ్ గిల్‌కు ఎలా సెట్ అవుతుందో అలా మలిచాను. నేను చేసిన దిక్కులు చూడకు రామయ్య బాగా ఆడింది. జువ్వా అంతగా ఆకట్టుకోలేదు. ఇది నాకు మూడో సినిమా. దీంతో ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

ఈ సినిమాకు మ్యూజిక్ కోసం ముందుగా చాలా మందిని అనుకున్నాను. బాలీవుడ్ నుంచి, టాలీవుడ్ నుంచి ఇలా అనుకున్నాం. ఒక దశలో కీరవాణిగారిని అడగాలా? వద్దా? అని అనుకున్నాను. కానీ దేవ్ గిల్ తనకున్న పరిచయంతో రవి బస్రూర్‌ను తీసుకొచ్చారు. ఆయన ఈ కథ విని, సినిమా చూసి మంచి కమర్షియల్‌గా ఉందని అన్నారు. కానీ టైం కావాలని అన్నారు. ఆయన అద్భుతమైన మ్యూజిక్, ఆర్‌ఆర్ ఇచ్చారు.

ఓ విలన్ హీరోగా మారితే ఎలా ఉంటుంది అనేది కథ. ఇందులో కాస్త మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా వచ్చాయి. రియల్ సతీష్‌గారు ఫైట్స్ బాగా కంపోజ్ చేశారు. మంచి అవుట్‌పుట్ ఇచ్చారు.




'అహో! విక్రమార్క' అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. దర్శకుడు పేట త్రికోటి బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణభారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో ఆకట్టుకున్న దేవ్‌గిల్ ప్రస్తుతం 'అహో! విక్రమార్క' అంటూ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు.

నాకు మూడో సినిమా. దీంతో ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

ఈ సినిమాకు మ్యూజిక్ కోసం ముందుగా చాలా మందిని అనుకున్నాను. బాలీవుడ్ నుంచి, టాలీవుడ్ నుంచి ఇలా అనుకున్నాం. ఒక దశలో కీరవాణిగారిని అడగాలా? వద్దా? అని

## దసరాకు రానున్న 'మానాన్న సూపర్ హీరో'



రాజమౌళి వద్ద కో డైరెక్టర్‌గా పని చేసిన పేట త్రికోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. దేవ్‌గిల్ ప్రొడక్షన్స్ మీద నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 30న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రదర్శకుడు త్రికోటి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

"నేను మగధీరకు కో డైరెక్టర్‌గా పని చేశాను. ఆ టైంలోనే దేవ్‌గిల్‌తో పరిచయం ఏర్పడింది. ఆ టైంలో నేనే అతనికి డైలాగ్స్ ప్రాక్టీస్ చేయించేవాడిని. అప్పటి నుంచి మా మధ్య మంచి బంధం ఉంది. హీరోగా ఓ సినిమా చేయాలని దేవ్ గిల్ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. కానీ నేను అంత సీరియస్‌గా తీసుకోలేదా. ఆర్‌ఆర్‌ఆర్ కోసం పని చేస్తున్న టైంలో దేవ్ గిల్ సినిమా ప్రపోజల్ తీసుకొచ్చాడు. పూణెలో ఓ ఆఫీస్ కూడా ఓపెన్ చేసేశాడు.దేవ్ గిల్‌కు విలన్ ఇమేజ్ ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న వ్యక్తిని హీరోగా తెరపైకి తీసుకు రావాలంటే ఎలాంటి జూనర్ చేయాలని చాలా అనుకున్నాం. ఫ్యామిలీ, ఎమోషన్ ఇలా ఏది చేసినా అంత కుదరదని అనుకున్నాం. చివరకు ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రతో కథను నడిపిస్తే బాగుంటుందని ఈ కథను అనుకున్నాం. విజయేంద్ర ప్రసాద్ వద్ద పని చేసిన వర్మ ఈ కథను అద్భుతంగా రాశారు. దేవ్ గిల్ తన ఇన్‌పుట్స్ కూడా ఇస్తుండేవాడు.ఇందులోని పోలీస్ ఆఫీసర్ ఆంధ్రా నుంచి పుణేకు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. అలా ఈ కథను అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. హిందీ, మరాఠీ, తెలుగు ఇలా అన్ని భాషల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది.ఇందులో హీరోయిన్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. లెక్చరర్ పాత్రలో హీరోయిన్ కనిపిస్తారు. ఓ తెలుగమ్మాయి అయితో బాగుంటుందని చిత్రా శుక్లాని తీసుకున్నాం. ఆమె చక్కగా నటించారు. ఈ కథ కమర్షియల్‌గా దేవ్ గిల్‌కు ఎలా సెట్ అవుతుందో అలా మలిచాను. నేను చేసిన దిక్కులు చూడకు రామయ్య బాగా ఆడింది. జువ్వా అంతగా ఆకట్టుకోలేదు. ఇది అనుకున్నాను. కానీ దేవ్ గిల్ తనకున్న పరిచయంతో రవి బస్రూర్‌ను తీసుకొచ్చారు. ఆయన ఈ కథ విని, సినిమా చూసి మంచి కమర్షియల్‌గా ఉందని అన్నారు. కానీ టైం కావాలని అన్నారు. ఆయన అద్భుతమైన మ్యూజిక్, ఆర్‌ఆర్ ఇచ్చారు.

ఓ విలన్ హీరోగా మారితే ఎలా ఉంటుంది అనేది కథ. ఇందులో కాస్త మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా వచ్చాయి. రియల్ సతీష్‌గారు ఫైట్స్ బాగా కంపోజ్ చేశారు. మంచి అవుట్‌పుట్ ఇచ్చారు.

29-8pg5exH.qxd:29-8pg5exH.qxd 01/01/01 7:08 AM Page 1



# ఆర్థికాభివృద్ధి లక్ష్యాల 'జన్‌ధన్'కు పదేళ్లు

## లబ్ధిదారులకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి 'జన్‌ధన్‌యోజన' పథకానికి నేటితో పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పడేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారిత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాటలో నడిపేందుకు ఎంతోఉపయోగపడింది అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంక్ ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జనధన్ పథకం ప్రధాన లక్ష్యం. మీలో చాలా మంది ముఖ్యంగా యువత ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందనిఆలోచిస్తారు? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండటం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీనివల్ల సామాన్యులు సొత్తుచోరీ అయ్యే అవకాశాలు ఎక్కువ.

ఆర్థిక భద్రత లేకపోతే ప్రజలు ఆశలు కలలుగా మిగిలేవి అని అన్నారు. జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పుకు దారితీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికిపైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాలో డిపాజిట్ల బ్యాలెన్స్ రూ.2.3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం అని ప్రధాని పేర్కొన్నారు.



# 'అదో భయానక ఘటన'

## బెంగాల్ హత్యాచారంపై రాష్ట్రపతి ఆవేదన

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్య విద్యార్థిని అత్యాచార ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదో భయానక ఘటన అని, తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇటువంటి నేరాలపై యావత్ దేశం ఆగ్రహానికి గురవుతోందని, అందులో తాను కూడా ఉన్నానన్నారు. ఇప్పటివరకు జరిగింది చాలని.. మహిళలపై జరిగే నేరాలపై యావత్ దేశం మేల్కొనాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. ఇలాంటా అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజం అనుమతించదన్నారు. బెంగాల్ ఘటనపై తొలిసారి స్పందించిన రాష్ట్రపతి దేశంలో పలుచోట్ల మహిళలపై జరుగుతోన్న నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు కోల్‌కతాలో విద్యార్థులు, వైద్యులు, పౌరులు ఆందోళనలు చేస్తున్న సమయంలో దేశంలోని పలు ప్రాంతాలలో నేరస్తులు సంచరిస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. బాధితుల్లో నాలుగైదేళ్ల చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల ఓ పాఠశాల విద్యార్థులు తనను కలిసినప్పుడు నిర్భయ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకుండా హామీ ఇవ్వగలరా? అని చిన్నారులు తనను ప్రశ్నించారని గుర్తుచేశారు. నిర్భయ ఘటన తర్వాత దేశంలో లెక్కలేనన్ని విషాద ఘటనలలు చోటుచేసుకున్నాని, వాటిలో కొన్ని మాత్రమే దేశవ్యాప్తదృష్టిని ఆకర్షించాయన్నారు. అనేక అత్యాచార ఘటనలను సమాజం మరిచిపోయిందన్నారు.

సామాజిక దురభిప్రాయలు, కొన్ని ఆచార పద్ధతులు మహిళల హక్కుల విస్తరణను అడ్డుకుంటున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. వాళ్లు పొందిన హక్కులు త్రిచోటపోరాడి తెచ్చుకున్నవేనని అన్నారు. మహిళల ప్రతిభ, శక్తి సామర్థ్యాలను తక్కువగా అంచనా వేసే మనస్తత్వం కొందరి మనసుల్లో బలంగా నాటుకుపోయిందన్నారు. ఎన్నో చట్టాలు ఉన్నా, వివిధ మార్గాల్లో ప్రచారాలు చేస్తు న్నప్పటికీ ఏదో ఒక మార్గంలో మనల్ని వేధిస్తూనే ఉందన్నారు.

చరిత్రను ఎదుర్కొనడానికి భయపడే కొన్ని సమాజాలు ఉష్ట్రపక్షిలాగా తమ తలలను ఇసుకలో పాతిపెట్టడం చూస్తుంటే ఒక్కోసారి బాధేస్తుందన్నారు. మహిళలపై జరుగుతోన్న నేరాలపై ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకోవాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. మహిళలపై వక్రబుద్ధిని ఆరంభం నుంచే అడ్డుకునేందుకు సమగ్ర వ్యూహంతో ముందుకు వెళదామని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.



## మమతాజీ...

# తక్షణమే చర్యలు తీసుకోండి

## బిజెపి ఎంపి హేమమాలిని

**కోల్‌కత్తా, ఆగస్టు 28:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయంచేయాలని బాలివుడ్‌నటి బిజెపి ఎంపి హేమమాలిని సిఎం మమతా బెనర్జీకి విజ్ఞప్తిచేసారు. బెంగాల్‌లో చాలా పెద్ద తప్పు జరిగిందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ బిజెపి నేతలు నిరసనకు దిగారు. వారికితాను మద్దతిస్తున్నట్లు స్పష్టంచేసారు. ఈ ఘటనపై ఆలస్యం మంచిది కాదని మమతాజీ వీలైనంత త్వరగా న్యాయంచేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు. జూనియర్ వైద్యురాలి మృతికి బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడాల్సి ందే. ఆ రోజుకోసం యావత్ దేశం ఎదురుచూస్తోందని హేమమాలిని డిమాండ్‌చేసారు.

కాగా కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలి ఘటన దేశాన్నే కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. ఈఘటనను నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన సచివాలయ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామాచేయాలని డిమాండ్ చేస్తూ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడంతో పాటు భాష్పవాయువు ప్రయోగించారు. ఈచర్యపై మండిపడ్డ బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు నిచ్చింది. ఈ బంద్ హింసాత్మకంగా మారింది. వివిధ ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల కాల్పుల ఘటనలకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## సోషల్‌మీడియాలో తప్పుడు సమాచారం

# పోస్టు చేస్తే జీవిత ఖైదు!

## యుపిలో కొత్త పాలసీ..



**లక్నో, ఆగస్టు 28:** ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా ఎన్నో అంశాలను తెలుసుకుంటున్నాం. ఎంతో మంది నిత్యం ఆయా వేదికలను వినియోగిస్తున్నారు. దీన్ని అదనుగా తీసుకుని కొందరు కేటుగాళ్లు స్వలాభం కోసం తప్పుడు కంటెంట్‌ను ప్రచారం చేస్తుంటారు. అలాంటి వారి ఆటలు కట్టించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతనంగా సోషల్ మీడియా పాలసీని ప్రవేశపెట్టనుంది. ఈ విధానానికి యుపి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో దీన్ని రూపొందించింది. డిజిటల్ ప్లాట్‌ఫాంల దుర్వినియోగం వల్ల జరిగిన నష్టాలను చట్ట పరంగా పరిష్కరించేందుకు కూడా ఈ విధానం ఉపయోగపడుతుంది. ఈ పాలసీ ప్రకారం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. తీవ్రతను బట్టి కనీసం మూడేళ్ల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు విధించే అవకాశం ఉంటుంది. ఏదైనా సంస్థలు అభ్యంతరకర పోస్టులు పెడితే వాటిపై కూడా చర్యలు తీసుకుంటారు. కొత్త పాలసీ ప్రకారం సోషల్ మీడియాలో ప్రకటనలు నిర్వహించడానికి వి ఫారమ్ అనే డిజిటల్ ఏజెన్సీని రూపొందించింది. ఇందులో పోస్టులు, వీడియోలు, రీల్స్‌ల ప్రదర్శనలకు వి ఫారమ్ బాధ్యత వహిస్తుంది. ఈ నేపథ్యంలోనే యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఖాతా హోల్డర్లకు కొన్ని నియమాలను నిర్దేశించింది. ప్రభుత్వ పథకాల ప్రకటనలను తమ ఖాతాల్లో పోస్టు చేసే వారికి చెల్లింపులు చేయనుంది. ఇది ఆ కంటెంట్‌కు వచ్చే వ్యూస్ ఆధారంగా ఉంటుంది.

ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో నకిలీ సమాచారం వ్యాప్తి చెందుతోంది. దీని ద్వారా పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి. దీంతో తప్పుడు సమాచార వ్యాప్తిని నివారించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# పాకిస్థాన్ సరిహద్దులో సయ్యద్ గిలానీ పోస్టర్!

## వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసిన బిఎస్ఎఫ్



**ఛండీఘర్,ఆగస్టు 28:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోని అట్టారి వాఘా వద్ద ఉన్న సమీకృత చెక్‌పోస్టులో పాకిస్తాన్ రేంజర్స్ కాశ్మీరీ వేర్పాటు వాద నేత భారీ పోస్టర్‌ను ప్రదర్శించడంపై సరిహద్దు భద్రతాదళం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌వైపు ఈ సరిహద్దు వద్ద ప్రత్యేకించి సయ్యద్ ఆలీషా గిలానీ ఫోటోతో ఉన్న భారీ పోస్టర్‌ను వేలాడదీసింది. వాఘా పాకిస్థాన్‌వైపు ఉంటే అట్టారి భారత్‌వైపు ఉంటుంది. జాతీయ పతాకాలను అవనతంచేసే ప్రాంతంలో ఈ భారీ ఫోటోను వేలాడదీసారని బిఎస్ఎఫ్ వాదిస్తోంది. పాకిస్థాన్ అధికారులే ఇటీవల కావాలని ఈ ఫోటోను అక్కడ ఉంచారని పాకిస్తానీ రేంజర్స్ వైఖరికి తీవ్ర నిరసన తెలిపింది. ఈప్రాంతంలో తరచూ ఇరువైపులా సాంప్రదాయకబద్ధమైన కార్యక్రమాలకు వేదికగా చేసుకుంటామని అటువంటిది రాజకీయ ప్రయోజనాలకు వినియోగించకూడదని దీనివల్ల ఇరుదేశాల సంబంధాలు మరింత దెబ్బతింటాయని వెంటనే ఈఫోటోను తొలగించాలని సీనియర్ బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు.

బీట్‌ది రిట్రీట్ వేడుకల్లోవచ్చే అతిథులను ప్రభావితంచేసేదిగా ఈ ఫోటోప్రదర్శన ఉందని, అంతర్జాతీయంగా కూడా ప్రభావితంచేస్తుందని బిఎస్ఎఫ్ వెల్లడించింది. అలాగే రెండుదేశాల సరిహద్దుల్లో మరింతగా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేదిగా ఉందని బిఎస్ఎఫ్ పాక్ రేంజర్లకు స్పష్టంచేసింది. సయ్యద్ గిలానీ ప్రముఖ నాయకుడే అయినా వివాదాస్పద నేత అని కాశ్మీరీ వేర్పాటు వాద ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అని బోర్డర్ చెక్‌పోస్టు ప్రాంతంలో ఈ ఉద్యమం బలపరిచేందుకే ఈ ఫోటోను వాడుతున్నారని ఆరోపించారు. ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతలకు తోడు జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేదిగా ఈ పోస్టర్ ఉందని వెంటనే తొలగించాలని డిమాండ్‌ఛేసారు. పంజాబ్ సెక్టార్‌నుంచే డ్రోన్ల ద్వారా నిషేధిత డ్రగ్స్ రవాణా అవుతున్నాయి. బిఎస్ఎఫ్ ఇటీవలికాలంలో 120 డ్రోన్లను రికవరీచేసింది. 107 సార్లు డ్రగ్స్‌ను పట్టుకుంది. మొత్తం 48 కల్వర్టులను రావి, సట్లైజ్ నదులపై నిర్మించింది. వీటిలో 25 ఇప్పటికే పూర్తిచేసినట్లు కూడా పంజాబ్‌ప్రకటించింది. అలాగే బిఎస్ఎఫ్ గస్తీకూడి మరింత పటిష్టంచేయడంతో పాక్ కవ్వింపుచర్యలన్నీ బైటపడుతున్నాయి.

# వచ్చేనెలనుంచి మారుతున్న రూల్స్

## క్రెడిట్‌కార్డులు, ఆధార్ అప్‌డేషన్‌లకు అలర్ట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఏడాదిలో ప్రతినెల ముగుస్తుందనేసరికి కొత్తకొత్త నిబంధనలు అమలులోకి వస్తుంటాయి. ఈసారి కూడా సెప్టెంబరు మొదటి వారంనుంచి కొన్ని నిబంధనలు మారుతున్నాయి. ఎల్పీజీ సిలిండర్‌ధరల సవరణలనుంచి కొత్త క్రెడిట్‌కార్డు నిబంధనలు, ఆధార్ అప్‌డేషన్ వంటివి నిబంధనలు మారుస్తున్నారు. కస్టమర్లుమారుతున్న నిబంధనలకు అనుగుణంగాముందు వెళ్లాల్సి ఉంటుంది. సెప్టెంబరు నెలలో మొత్తం ఐదు మార్పులు వస్తున్నాయి. ఆధార్ కార్డు ఉచిత అప్‌డేషన్‌ను సెప్టెంబరు 14వరకూ పొడిగించింది. ఇకపై అప్‌డేషన్ ఉచిత గడువు ఉండదని, వెంటనే చేసుకోవాలని యుఐడిఎఐ ప్రకటించింది. చిరునామా మార్పుకు సంబంధిత పత్రాలను జోడించి మార్చుకోవచ్చు. అలాగే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో కూడా సవరణలు జరుగుతున్నాయి. దేశీయంగా గృహావసరాల కస్టమర్లకు ఈ మార్పులు ఉంటాయి.

అలాగే వాణిజ్య సిలిండర్లకు కూడా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మార్పులుంటాయి. ఇక సెప్టెంబరు ఒకటవ తేదీనుంచి ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, సిఎన్‌జి, పిఎన్‌జి రేట్లు మారు తున్నాయి. దీనివల్ల రవాణా ఖర్చులపై ఈ పెంపు ప్రభావం ఉంటుంది. వివిధ ఉత్పత్తుల దరలపైనా ప్రభావం పడుతుంది. అలాగే ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను అమలులోకి తెస్తోంది. టెలిమార్కెటింగ్ విభాగం మొత్తం ఒక బ్లాక్‌చెయిన్ ఆధారిత వ్యవస్థలోకి వెళుతుంది. వచ్చేనెల 30వ తేదీనుంచి ఈ వ్యవస్థను అమలుకు తీసుకురావడం వల్ల మరింతగా భద్రత, స్పామ్ కాల్స్ తగ్గించేందుకు దోహదం చేస్తుందనిటెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెల్లడించింది. అలాగే సెప్టెంబరునెల నుంచే కొత్త క్రెడిట్‌కార్డు నిబంధనలు వస్తున్నాయి.

రివార్డు పాయింట్లపై పరిమితులు వస్తున్నాయి. ప్రత్యేకించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వినియోగలావాదేవీల్లోనే అమలుకు వస్తున్నాయి. అలాగే ఐడిఎఫ్‌సి బ్యాంకు చెల్లింపుల షెడ్యూలులో కూడా మార్పులు ప్రవేశపెడుతోంది. కార్డు హోల్డర్లకు ఈ నిబంధనలు వచ్చేనెలనుంచే అమలులోకి వస్తున్నాయి.

# సందీప్ ఘోష్ ఐఎంఎ సభ్యత్వం సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ట్రైనీడాక్టర్ హత్యాచారం కేసుకు సంబంధించి భారతీయ వైద్యులమండలి ఆర్జీకర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సి పల్ సందీప్‌ఘోష్ సభ్యత్వం సస్పెండ్‌చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ డాక్టర్‌ఘోష్‌ను సుదీర్ఘంగా విచారణచేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజులక్రితం నిజనిర్ధారణ పరీక్ష కూడా చేసింది. హత్యాచారం కేసులో నిర్లక్ష్యవైఖరి ప్రదర్శించారన్నఆరోపణలున్నాయి. ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులు ఈకేసును సజావుగా కొనసాగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని ఫిర్యాదులుచేసారని, అత్యంత సున్నితమైన కేసులో సాక్ష్యాలు తారుమారయ్యే కుట్రలు జరిగినా నిర్లక్ష్యం వహించారన్న తల్లితండ్రుల ఫిర్యాదుపైనా స్పందించలేదని ఐఎంఎ ప్రకటించింది. అంతేకాకుండా ప్రిన్సి పాల్‌గా ఆయన పనితీరు వైద్యవృత్తికి అప్రతిష్ట తెచ్చేదిగా నిలిచిందని వైద్యులు పలువురు ఆరోపించినట్లు ఐఎంఎ వెల్లడించింది. అందువల్లనేఐఎంఎ డిసిప్లినరీ కమిటీ నిర్ణయం మేరకు మీ సభ్యత్వాన్ని సస్పెండ్‌చేయడం జరిగిందని ప్రకటన విడుదలచేసింది.

# 9 లక్షల మంది బయోమెట్రిక్‌లను అన్‌బ్లాక్ చేయండి

## ఉడాయ్‌కి కేంద్రం ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు28:** ఈశాన్య రాష్ట్రం అస్సాం వాసులకు సంబంధించిన ఆధార్ నమోదు విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రానికి చెందిన 9,35,682 మంది పౌరుల బయోమెట్రిక్ వివరాలను అన్‌బ్లాక్ చేయాలని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఉడాయ్‌ని ఆదేశించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం బుధవారం దీనిపై ఉత్తర్వులు జారి చేసింది. జాతీయ పౌర నమోదు అప్‌డేషన్ ప్రక్రియలో భాగంగా 2019 ఫిబ్రవరి, ఆగస్టు మధ్యలో ఈ 9.35 లక్షల మంది బయోమెట్రిక్ వివరాలను ఉడాయ్ లాక్ చేసింది. ఆధార్ కార్డు జారీకి వీరు అర్హులేనా కాదా; అనేది తెలుసుకునేందుకు అప్పట్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే వీరి వివరాలను అన్‌బ్లాక్ చేయాలని గత కొంతకాలంగా అస్సాం ప్రభుత్వం, సిఎం హిమంత బిశ్వశర్మ కేంద్రాన్ని కోరుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల సొలిసిటర్ జనరల్ ఈ అంశాన్ని అధ్యయనం చేసి న్యాయశాఖకు పలు సూచనలుచేశారు. వీరికి ఆధార్ కార్డు జారీలో ఎలాంటి చట్టపరమైన అడ్డంకి లేదని ఎస్‌జి గుర్తించారు. ఆ సూచనల మేరకు వారి బయోమెట్రిక్ వివరాలను వెంటనే అన్‌బ్లాక్ చేయాలని ఉడాయ్‌కి సూచించినట్లు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా తమ ఉత్తర్వులో వెల్లడించింది. ఆధార్ చట్టం ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకుని బాధిత అస్సాం పౌరులకు విశిష్ట ప్రాధికార గుర్తింపు కార్డులు జారీచేయాలి అని పేర్కొంది. తాజా నిర్ణయంపై అస్సాం ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది.

# ఎస్‌బిఐ ఛైర్మన్‌గా చల్లాశ్రీనివాసులు శెట్టి




**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఛైర్మన్‌గా ఉన్న దినేశ్‌ఖారా పదవీకాలం పూర్తికావడంతో అంతకుముందే ఎంపికచేసిన శ్రీనివాసులు శెట్టి ఛైర్మన్‌గా నియమితులయిన సంగతి తెలిసిందే. ఈ పదవికి ముందు శెట్టి బ్యాంకులో అత్యంత సీనియర్ అయిన మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. బ్యాంకులో ఉన్న ఇతర మేనేజింగ్ డైరెక్టర్ల జాబితానుంచి శెట్టిని ఎంపికచేసారు. వాస్తవానికి బ్యాంకులో సీనియర్ ఎండియే బ్యాంకు ఛైర్మన్ అవుతారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక టాస్క్‌ఫోర్‌నస కమిటీలకు శెట్టి చీఫ్‌గా కూడా పనిచేసారు. ఎస్‌బిఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ విభాగాన్ని ఆయన పర్యవేక్షించారు. వ్యవసాయ రంగంలో బిఎస్‌సి పట్టభద్రుడయిన శెట్టి భారతీయ బ్యాంకర్ల సంస్థనుంచి సర్టిఫైడ్ అసోసియేట్‌గా గుర్తింపు పొందారు. 1988లో ఎస్‌బిఐలో ప్రొబేషనరీ అధికారిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. మూడుద శాబ్దాలపాటు ఉన్న సర్వీసు అనుభవం కార్పొరేట్, క్రెడిట్ రిటైల్, డిజిటల్, అంతర్జాతీయ బ్యాంకింగ్, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాల్లో మంచి పట్టున్న అధికారిగా గుర్తింపుపొందారు. బ్యాంకులో కూడా సమస్యాత్మ ఆస్తుల పరిష్కార విభాగానికి డిప్యూటి ఎండిగా పనిచేసారు. కార్పొరేట్ ఖాతాల గ్రూప్‌లో సీజీఎం జనరల్ మేనేజర్‌గా పనిచేసారు. వాణిజ్య విభాగం ఇండోర్ బ్రాంచ్‌కు డిజిఎంగాను, న్యూయార్క్ బ్రాంచ్‌కు ఉపాధ్యక్షుడు అధిపతిగా కూడా పనిచేసారు.

# సిబిఐ చేపట్టి 16 రోజులయింది..న్యాయం ఎక్కడ?

## ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసు దర్యాప్తుపై సిఎం మమతా ధ్వజం

**కోల్‌కత్తా,ఆగస్టు 28:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అటు బెంగాల్ రాజకీయాల్లోను ప్రకంపనలు సృష్టించింది. మమతా బెనర్జీ రాజీనామాచేయాలని నబన్నా అభియాన్ ర్యాలీతో విద్యార్థులు పోలీసులమధ్య ఘర్షణలు కూడా పెరిగాయి. ఈసందర్భంగా టిఎంసి ఛాత్రపరిషద్ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని బహిరంగ కార్యక్రమంలో మమత మాట్లాడుతూ సిబిఐ, బిజెపిలపై ధ్వజమెత్తారు. విచారణకోసంతాను ఐదురోజుల సమయం అడిగాను. కానీ కేసును సిబిఐకి అప్పగించారని, వారు న్యాయంతొందరగా అందించాలని కోరుకోవడం లేదని, సిబిఐకి కేసు అప్పగించి 16 రోజులు అవుతోందని న్యాయం ఎక్కడ జరిగిందని మమత ప్రశ్నించారు.

తాము త్వరలో అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చి రేపిస్టులకు మరణశిక్ష విధించాలని డిమాండ్‌చేస్తూ బిల్లునుప్రవేశపెడతామన్నారు. అత్యాచార వ్యతిరేక చట్టాలకు సంబంధించి బిల్లుల్ని ఆమోదిస్తామని వాటిద్వారా నేరం జరిగిన వారం రోజుల్లోనే రేపిస్టుకు మరణశిక్ష పడేలా చూస్తామన్నారు. ఆ బిల్లును గవర్నర్ ఆమోదంకోసం పంపిస్తామని దానికి ఆమోదం లభించకపోతే రాజ్‌భవన్ బయట నిరసన తెలుపుతామని అన్నారు. ఆ బిల్లుకు తప్పక ఆమోదం లభించాలని మమత అన్నారు. హత్యాచార ఘటనపై బిజెపి కుట్రపూరిత రాజకీయాలుచేస్తోందని, రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు



చేయాలనిచూస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉంటే బంద్‌కారణంగా పలుచోట్ల దుకాణాలను మైసివేయిస్తూ బిజెపి ఆందోళన చేపట్టింది. బెంగాల్‌లో పలుచోట్ల రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది.

పట్టాలపై ఆందోళనకారులు నిరసనకు దిగడంతోరైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని బంద్‌కారణంగా విమానయాన సంస్థలు కూడాప్రయాణీకులకు అలర్ట్‌లు జారీచేసినట్లు అధికారులు తెలిపారు. ఆందోళనలనేపథ్యంలో బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి వాహనాలు నడుపుతున్నారు. ఇదిలా ఉంటే మూడునాలుగున ఎలల్లో మహిళలపై నేరాలకు సంబంధించి కాలపరిమితితోకూడిన చట్టాలు తీసుకురావాలని, లేకపోతే టిఎంసి ఢిల్లీవీధుల్లో నిరసనలుచేస్తుందని ఎంపి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మణిపూర్‌లో ఇద్దరుమహిళలను నగ్నంగా ఊరేగించారని, బెంగాల్ బిజెపి నేతలకు దమ్ముంటే మణిపూర్ సీఎం రాజీనామా చేయాలనిడిమాండ్‌చేయాలని, మహిళల భద్రతపై బిజెపి నీతులుమాకవసరం లేదని అన్నారు.




## తమిళనాడు ఎంపికి

# రూ. 908 కోట్లు జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** తమిళనాడులోని అధికార డిఎంకె ఎంపి ఎస్ జగత్రక్షకన్‌కు భారీ షాక్ తగిలింది. విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టం ఫెమా నిబంధనల ఉల్లంగన కేసులో ఎంపితోపాటు ఆయన కుటుంబానికి 908 కోట్లరూపాయలు పెనాల్టీ విదించినట్లు ఈడీ వెల్లడించింది. ఫెమా చట్టంలోని 37ఎ సక్షన్ ప్రకారం 2020 సెప్టెంబరులో స్వాధీనంచేసిన 89.19 కోట్ల మొత్తాన్ని జప్తుచేసినట్లు తెలిపింది. ఈనెల 26న వచ్చిన తీర్పుమేరకు ఈచర్యలు తీసుకున్నామని వివరించారు. వ్యాపార వేత్త అయిన 76 ఏళ్ల జగత్రక్షకన్ ప్రస్తుతం అరక్కోణం లోక్‌సభనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

29-8Pg6exHMNWJQE.qxd:29-8Pg6exHMNWJQE.qxd 01/01/01 7:51 AM Page 1



# గురుకుల పాఠశాల సంఘటనకు కారకులైన వారిపై చర్యలు!



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ఏలేశ్వరం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు అస్వస్థతకు గురికావడం దురదృష్టకరమని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఏలేశ్వరం ప్రభుత్వాసుప త్రిని సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థినులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో నీరు కలుషితమైందా.. విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత లోపించిందా అనే విషయమై టెస్ట్టింగ్ నిమిత్తం శాంపిల్స్‌ను విశాఖపట్నం పంపడం జరిగిందన్నారు. టెస్టుల్లో రిపోర్టులు ఇచ్చిన తర్వాత సంఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పాఠశాల సిబ్బందిపై ఉందన్నారు. సకాలంలో స్పందించి వైద్యులు సిహెచ్‌సి అయిన అదనపు బెడ్డ్‌లు ఏర్పాటు చేసి వైద్యం అందించిన తీరు ప్రశంసనీయమన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 88 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రి వైద్యులతో పాటు కాకినాడ నుండి వచ్చిన వైద్యులు మంచి సేవలు అందించారని కొనియాడారు. కోలుకున్న 52 మంది విద్యార్థులను ఇంటికి పంపడం జరిగిందన్నారు. మరో 33 మంది విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేదని, గురువారం వారిని కూడా పంపించేస్తామని అన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న మాట్లాడారు.

మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు వాంతులు, విరోచనాలతో 88 మంది విద్యార్థులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో చేరగా 10 సంవత్సరాల అమ్మాయికి ఎక్కువ వాంతులు కావడంతో కాకినాడ తరలించడం జరిగిందన్నారు. ఆ అమ్మాయి ఆరోగ్యం కూడా నిలకడగానే ఉందని ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, జ్యోతుల పెదబాబు, బొద్ది రెడ్డి గోపి, మూదీ నారాయణ స్వామి, పెద్దాపురం ఆర్డీఓ జే సీతారామరావు, తహసీల్దార్ ఆర్‌వి వెంకటేశ్వర రావు, ఎంఈఓ బి అబ్బాయి ఉన్నారు.



# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ భక్తుల సౌకర్యార్థం దుర్గాఘాట్లో నూతనంగా నిర్మించతలపెట్టిన కేశఖండన శాలను, సబ్‌వేను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ బుధవారంపరిశీలించారు. ఈసందర్భంగా మాస్టర్ ప్లాన్‌లో పలు సూచనలను కమీషనర్ చేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఛీఫ్ ఇంజనీర్ శేఖర్, ఆర్‌జెసి అజాద్, ఆలయ డిప్యూటి ఇఓ లీలాకుమార్, ఇంజనీరింగ్ అధికారులు ఇఇలు గంగయ్య, వివిస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, డిఇ రవీంద్ర, ఏఇఇ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో ఏపి హైకోర్ట్ న్యాయమూర్తి :** దుర్గమ్మ ను బుధవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి జ్యోతిర్మయి దంపతులు దర్శించుకున్నారు. వారు దుర్గమ్మ వారి పంచహారతుల కార్యక్రమంలో పాల్గొన్నారు.



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

అనంతరం ఆలయ అధికారులు దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- నిత్యానదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎస్ ప్రసాద్‌రెడ్డి రు.1,01,121ల విరాళాన్ని బుధవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- అఖిలాండబ్రహ్మండ రక్షకి దుర్గమ్మ:** సృష్టిలోని అఖిలాండకోటి బ్రహ్మాండాలను దుర్గమ్మ తన కంటిచూపుతో రక్షించి కాపాడుతుందని తెనాలికి చెందిన ప్రముఖ ప్రవచనకర్త ఎం విశ్వనాథ శర్మ ప్రవచించారు. బుదవారం కళావేదికపై ఆయన కనకదుర్గావైభవం పై ప్రవచనామృతాన్ని అందించారు. దుష్టశిక్షణ ధర్మరక్షణ ధ్యేయంగా దుర్గమ్మ ధర్మరక్షణకోసం సాగించిన అవతార పర్వాన్ని ఆయన భక్తజనులకు వీనులవిందుగా అందించారు.



# స్కేటింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** హర్యానాలోని గురుగాన్ లో 19వ జాతీయ ఐస్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులులను విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. లడక్‌లో జరిగిన ఖేలో ఇండియా నేషనల్ గేమ్స్‌లో దేవి చంద్ర తేజస్విని భాయ్ సిల్వర్ పతకాన్ని, హరిహ హర్యానాలోని గుర్గాన్‌లో జరిగిన 19వ జాతీయ ఐస్కేటింగ్ చాంపియన్షిప్ పోటీలలో షేక్ అఫీన్ తబస్సుం రెండు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా మంత్రి ఇరువురిని అభినందించి వారికి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. మరిన్ని పతకాలు సాధించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్కేటింగ్ కోచ్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై మంత్రిగారికి వినతి పత్రం అందజేశారు.

# టోకెన్ల విధానం మళ్లీ గందరగోళమే!

## ఒక్కరోజు అంగప్రదక్షణ టోకెన్లు లక్కీడిప్‌కు !

## ఉచిత టోకెన్లకు రూ.500 డిపాజిట్

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు... అనాధరక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిశనివారం వేకువ జామున స్థానికులు అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్ల విధానం మళ్ళీ గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. సాధారణంగా ఆఫ్‌లైన్‌లో జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లను మూడేళ్ళనుండి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. శనివారం రోజుమాత్రం 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమల, రేణిగుంటవాసులకు అందజేసేవారు. అయితే ఈ విధానాన్ని రెండువారాలుగా మార్పుచేసి ఆన్‌లైన్‌లోఉంచడంతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలో శనివారంరోజు 250 టోకెన్లను మాత్రం ఇప్పుడు తాజాగా లక్కీడిప్‌కు టిటిడి అధికారులు మార్పుచేశారు. అదీ భక్తులు ముందుగా 500 రూపాయలు డిపాజిట్ చేయాలి. లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు రాకుంటే డిపాజిట్ స్థానికేతరులకు తిరిగి ఇవ్వబడదని టిటిడి పేర్కొన్నారు.

ఈ నేపధ్యంలో 250 అంగప్రదక్షణ టోకెన్లకు భక్తులు ఇకనుండి ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వీరికి సాయంత్రం 5గంటలకు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు కేటాయిస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు వారి ఫోన్‌లకు మెసేజ్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచుతారు.

# బ్రాహ్మణులకిచ్చిన హామీలు అమలుకు శ్రీకారం



మీడియాతో మాట్లాడుతున్న సత్యవాడ దుర్గాప్రసాద్

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాత'వార్త' :** కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకిచ్చిన హామీల అమలును అధికారం చేపట్టిన 3నెలల్లోనే శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి యువనేత నారా లోకేష్ లకు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సాధికారిత కమిటీ రాష్ట్ర అధ్యక్షులు టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బుచ్చి రామ్ ప్రసాద్, బ్రాహ్మణ సాధికారిత కమిటీ సంఘం నాయకులు సత్యవాడ దుర్గాప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏబి రమణ లు ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు చొరవతో జరిగిన సమీక్షలో బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారమయ్యాయని, గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలన్నీ పరిష్కారమయ్యాయన్నారు. పురోహితులకు ధూప, దీప నైవేద్యాలకు నిధులు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు కలకాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# రామాలయం గోపుర ప్రారంభోత్సవ వేడుకకు మంత్రులకు ఆహ్వానం



రామాలయం మహారాజా గోపుర ప్రారంభోత్సవ వేడుకకు మంత్రులకు ఆహ్వానం అందిస్తున్న దృశ్యం

**విజయవాడ ఆగస్టు 28 ప్రభతవార్త ప్రతినిధి:**అన్నమయ్య జిల్లా గాలివీడులో సెప్టెంబర్ నెల 4,5,6 తేదీలలో ప్రతిష్టాత్మకంగా శ్రీ రామాలయం మహారాజా గోపుర ప్రారంభోత్సవ వేడుకకు శ్రీ రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి గారిని, రాష్ట్ర రవానా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆహ్వానించారు.మంత్రులను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి సాదరంగా ఆహ్వానించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు తప్పనిసరిగా రావాలని మంత్రులుఆనం రామనారాయణ రెడ్డి రాంప్రసాద్ రెడ్డి గారు కోరారు. ప్రారంభోత్సవానికి విచ్చేసి భక్తుకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ వారికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిసూచన చేశారు.

# అన్నం పెట్టే రైతుకు అండగా ప్రభుత్వం నిలుస్తుంది - మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రతి అడుగులో రైతుని ఆదుకునేందుకు అంకిత భావంతో పని చేస్తుంది. రైతుకి భరోసా ఇచ్చే విధంగా ముందుకు వెళ్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల తయారీదార్లు, డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యూరియా, డిఏపి ఎరువులు ,పురుగు మందుల అమ్మకాల విషయంలో రైతులకు ఇబ్బందులకు కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కొలతలు , ధరల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. రైతు మోసపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు . బరువు, ఎమ్మార్పీల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ జనవరి నుంచి అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూనికలు, కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ శ్రీ. బి రామ్ కుమార్ తూనికలు, కొలతల శాఖలో కొత్తగా వచ్చిన చట్టాలు, నిబంధనలపై శ్రీ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుకి ఎక్కడా ఇబ్బంది కలుగకుండా అన్నదాతకు భరోసా కల్పించే విధంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నాం. ధాన్యం సేకరణ దగ్గర నుంచి కనీస మద్దతు ధర పకడ్బందీగా ప్రతి రైతుకీ అందించే విధంగా ఈ ఖరీఫ్ సమయానికి సిద్ధం అవుతున్నాం. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తూనికలు, కొలతల శాఖ నిర్వహించిన తనిఖీల్లో యూరియా డిఏపీ ధరలు, రొలతల్లో తేడాలు, బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులకు ఇబ్బంది కలుగుతున్న విషయం దృష్టికి వచ్చింది. కొన్ని చోట్ల దుకాణాల వద్ద ఎంఆర్పిని రౌండ్ ఫిగర్ చేసి అమ్ముతున్నారు. రైతులు ఎంత కష్టపడి పంట పండిస్తున్నారో అందరికీ తెలుసు. ఎంఆర్పి కంటే ఎక్కువ ధర తీసుకోవడం అంటే మోసం చేస్తున్నారన్న భావన రైతుల్లో కలుగుతుంది.

# సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక నిపుణుల కమిటీ : వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా, రోగాలను పటిష్ట నియంత్రించేందుకు సంబంధిత శాఖలు చేపట్టాల్సిన చర్యల్ని సూచించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ చైర్మన్ గా వ్యవహరించే ఈ కమిటీలో పంచాయతీరాజ్ కమీషనర్ మునిసిపల్ శాఖ కమిషనర్ ఐటిడిఎ పాడేరు పీఓ, మైక్రోబయాలజిస్ట్ గ్యాస్ట్రోఎంటిరాలజిస్ట్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ ఎక్స్పర్ట్, మరో ఇద్దరు వైద్య నిపుణులు సభ్యులుగా ఉంటారు. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి మెంబర్ కన్వీనర్ వ్యవహరిస్తారు. వెలగపూడిలోని ఏపీ సచివాలయం ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నాడు సీజనల్ వ్యాధులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా తో రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదన్నారు. జిల్లా కలెక్టర్లు వారానికోసారి జ్వరాలు సీజనల్ వ్యాధులపై సమీక్షించాలన్నారు. మునిసిపల్ పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా కలెక్టర్లు వారానికోసారి జ్వరాలు సీజనల్ వ్యాధులపై సమీక్షించాలన్నారు. మునిసిపల్ పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కేసుల్ని గుర్తించడం, రిఫర్ చెయ్యడం, చికిత్స అందించడం, తరచూ విజిట్ చేయడం ఆన్‌లైన్ రిపోర్టింగ్ చేయడం వంటి పనుల్ని నిపుణుల కమిటీ చేపడుతుందన్నారు. విష జ్వరాలు సీజనల్ వ్యాధులపై సమర్థవంతమైన సర్వేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వ్యాధుల ప్రబలిన వెంటనే అప్రమత్తంగా ఉండాలన్నారు. సమర్థవంతమైన పర్యవేక్షన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు ప్రారంభమైన వాటి నుండి సీజనల్ వ్యాదుల ప్రబలే రెండుమూడు నెలల పాటు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల తాను పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించినప్పుడు వార్డుల్లో జ్వర పీడితులుండడం గమనించాన్నారు. విజ జ్వరాల్ని కట్టడి చేయాలన్నారు. కేసులు వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ధికారులు తీసుకెళ్లాలన్నారు. గుర్తించలేని జ్వరాలొస్తున్నట్లు మీడియా ద్వారా తెలుస్తోందని, ఏం చేయగలిగితే వీటిని నియంత్రించగలమన్న దానిపై దృష్టి సారించాలన్నారు. అన్ని సబ్ సంటర్లు పీహెచ్సీలు, యూపిహెచ్సీల పరిధిలో ప్రబలిన జ్వరాల్ని ప్రతిరోజూ రిపోర్టు చెయ్యాలన్నారు. కింది స్థాయి సిబ్బంది కేసుల్నిల గుర్తించిన వెంటనే పరీక్ష చేసిల్యాబ్ లకు పంపించాలన్నారు. పారిశుద్ధ్యం సహాయాన్ని తీసుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుత అనుభవాల్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాదికి మెరుగుపడేలాచర్యలు తీసుకోవాలన్నారు. పలు మార్లు సమీక్షించినా పెద్దగా పురోగతి కనిపించలేదని మంత్రి ఈ సందర్భంగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి కృష్ణబాబు, సెక్రటరీ డాక్టర్ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్రహ్మణ్యేస్వరి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# పోలవరం పూర్తికి కేంద్రమంత్రిమండలి సుముఖత, ప్రతిపాదిత నిధుల మంజూరుకు అంగీకారం !



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి కేంద్రం పూర్తి సుముఖతను వ్యక్తం చేసింది.నేడు జరిగిన కేంద్రమంత్రిమండలి సమావేశం ఆ మేరకు నిర్ణయించినట్లు కీలక సమాచారం. ప్రాజెక్టు పూర్తికి అవసరమైన నిధుల మొత్తాన్ని కేటాయింపుకు ఆమోదం తెలిపినట్లు సమాచారం.,పెండింగ్ సహా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదముద్ర వేసినట్లు సమాచారం.పోలవరం అంశంపై ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్,జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు పలు దపాలుగా చర్చలు జరిపారు.ఢిల్లీ వెళ్ళివారిని కలిసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.30436.95 కోట్లతో డీపీఆర్‌సిద్ధమైంది.ఏపీ ప్రభుత్వం పోలవం ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే క్రమంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటుంది. కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టు వద్ద డిజైన్ మార్చి నూతన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన. ఇటీవల ఢిల్లీ వెళ్లిన సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై ప్రత్యేకంగా కేంద్రమంత్రులు అధికారులతో చర్చించారు. పోలవరం తొలి దశకు అవసరమయ్యే పూర్తి నిధులను అంచనా వేసి ఈ డీపీఆర్‌ను రూపొందించారు.

పోలవరం ప్రాజెక్టు అథారిటీ కేంద్ర జలసంఘం సాంకేతిక సలహామండలి రివైజ్ట్ కాస్ట్ కమిటీ, పెట్టుబడుల అనుమతి మండలి ఈ మొత్తానికి ఆమోదముద్ర వేశాయి. కేంద్ర మంత్రిమండలి ఆమోదిస్తే నిధుల విడుదలకు అవకాశం మార్గం ఏర్పడుతుంది.

ఇప్పుడు కేంద్రమంత్రి వర్గం ఏపీ పోలవరం విషయంలో చేసిన ప్రతిపాదనలను ఆమోదించినట్లు సమాచారం!

# రాష్ట్రంలో విజృంభిస్తున్న విషజ్వరాలు

## రోజురోజుకు పెరుగుతున్న జ్వర బాధితులు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని విష జ్వరాలు వణికిస్తున్నాయి.పసిపిల్లల నుంచి వృద్దులు వరకు ఈ జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ప్రతి జిల్లాలో తరుణవ్యాధులతో పాటు జ్వరాలు విజృంభిస్తున్నాయి .దగ్గు జలుబు, గొంతు నొప్పితో ప్రారంభమై అత్యధికులు జ్వరాల బారిన పడుతున్నారు. జ్వరం తగ్గాక ఒళ్ల నొప్పులతో బాధపడేవారూ ఎక్కువగా ఉంటున్నారు. రోజురోజుకూ రాష్ట్రంలో వైరల్ జ్వరాల కేసుల తీవ్రత పెరుగుతూనే ఉంది. విజయవాడ గుంటూరు, ఏలూరు, విశాఖపట్నం తిరుపతి సహా పెద్ద నగరాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు జ్వర పీడితులతో కిక్కిరిశాయి. ముఖ్యంగా ప్రయాణాలు చేసినవారిలో జ్వరపీడితలు ఎక్కువగా ఉంటున్నారు. మలేరియా, డెంగీ కేసులు అనధికారికంగా మరింత ఎక్కువగా ఉంటూన్నాయి. 104 డిగ్రీల జ్వరంతో బాధపడేవారు సైతం గతేడాది కనిపించారు.ఈ సారి శరీర ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నప్పటికీ విపరీతమైన నీరసం బాధితులను ఇబ్బంది పెడుతోంది. పిల్లల్లో ఎడినో, ఇన్‌ఫ్లూయెంజా వైరస్ జ్వరాలను ఎక్కువగా గుర్తిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలూ కనిపిస్తున్నాయి. జ్వరపీడితులు ఇంట్లో ఇద్దరుంటే చికిత్స కోసం కనీసం రూ.10వేల వరకు ఖర్చవుతోంది. వర్షాకాలానికి తోడు పారిశుద్ధ్య లోపం వల్ల నగరాలు, పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా దోమల బెడద ఎక్కువడా ఉంటోంది. నీరు, గాలి కాలుష్యం తోడై జ్వరాలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ జ్వరాల ప్రభావం ప్రధానంగా జులై నుంచి నవంబరు వరకూ ఉంటుంది. కృష్ణాజిల్లా ఉయ్యూరుకు చెందినరవి చలి జ్వరంతో నీరసించి ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజులపాటు చికిత్స పొందారు. విజయవాడకు చెందిన లక్ష్మికి జ్వరంతో పాటు కాళ్ల నొప్పులు విపరీతంగా బాధించాయి. రాజమహేంద్రవరం కాకినాడ, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, కుక్కునూరు మండలాల్లోను, పార్వతీపురం జ్వర పీడితులు ఎక్కువగా ఉన్నారు. విజయవాడ, ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల్లో జ్వరాలు ఎక్కువగా ఉంటున్నాయి,కృష్ణా ప్రకాశం జిల్లా ల్లో దాదాపు అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో విషజ్వరాలతో చికిత్సలు ఎక్కువ స్థాయిలో పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోకంటే ప్రైవేటు ఆసుపత్రుల్లో చిన్నారులు ఎక్కువగా కనిపిస్తున్నారు. చిన్నారుల ఆసుపత్రుల్లోనూ రద్దీ ఎక్కువగా ఉంటోంది.

# తెలంగాణలో తెగతాగేస్తున్నారు!

> **మద్యంసేవిస్తున్న రాష్ట్రాల్లో రెండోస్థానం**
> **మొదట అరుణాచల్, మూడవ స్థానంలో సిక్కిం**

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** దేశంలో అత్యధికంగా మద్యం సేవిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ మొదటి స్థానంలో నిలవగా మూడో స్థానంలో సిక్కిం, అండమాన్ ఉన్నాయి. దేశంలో జాతీయ కుటుంబ సంక్షేమంపై కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సర్వే చేయించింది. ఈ సర్వేలో మద్యం వినియోగానికి సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మద్యం వినియోగంలో నగరాలు, పట్టణాలకు మధ్య, పురుషులకు స్త్రీలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను ఈ సర్వే వెల్లడించింది. దేశంలో నగరాల్లో కంటే గ్రామాల్లోనే ఎక్కువగా మద్యం సేవిస్తున్నారని సర్వే స్పష్టం చేసింది. ప్రస్తుతం బీహార్, గుజరాత్, మిజోరం, నాగాలాండ్ రాష్ట్రాల్లో మద్యపాన నిషేధం అమలులో ఉంది. మరికొన్ని రాష్ట్రాల్లో కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ మద్య నిషేధం విధించాలన్న డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో జాతీయ కుటుంబ సంక్షేమంపై కేంద్రం చేయించిన సర్వే పలు విషయాలను వెల్లడించింది. మద్యం సేవించే వారిని పురుషులు, మహిళలు అనే రెండు గ్రూపులుగా విభజించింది. ఈ సర్వేలో తేలిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే దేశంలో 15 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పురుషులు 18.7 శాతం, 15 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న స్త్రీలలో 1.3 శాతం మంది మద్యపానం చేస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలుగా విభజించినట్లయితే గ్రామీణ ప్రాంతాల్లోని స్త్రీలలో 1.6 శాతం మంది, పట్టణ ప్రాంత స్త్రీలలో 0.6 శాతం మంది మద్యం సేవిస్తున్నారు. ఇక పురుషుల విషయానికి వస్తే పట్టణ ప్రాంతాలలో 16.5 శాతం మంది, గ్రామీణ ప్రాంతాలలో 19.9 శాతం మంది మద్యం సేవిస్తున్నారు. ఇతర రాష్ట్రాల వారీగా విభజించినప్పుడు దేశంలో అత్యధిక సంఖ్యలో పురుషులు తాగుబోతులుగా ఉన్న రాష్ట్రాలలో అరుణాచల్ ప్రదేశ్‌లో 52.6 శాతం మంది పురుషులు మద్యం ప్రియులు ఉన్నారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రంలో 43.4 శాతం మంది పురుషులు మద్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇక మహిళల పరంగా చూస్తే అత్యధికంగా అరుణాచల్ ప్రదేశ్‌లో 24.2 శాతం మంది మహిళలు మద్యం సేవిస్తుండగా, ఆ తరువాతి స్థానాల్లో సిక్కిం 16.2, అస్సాం 7.3, తెలంగాణ 6.7 శాతంతో వరుస స్థానాల్లో ఉన్నాయి.

# పాస్‌పోర్టు సేవా పోర్టల్‌సేవలకు 3రోజులు బ్రేక్

**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** పాస్‌పోర్టు సేవా పోర్టల్‌సేవలను మూడురోజులపాటు అంతరాయం కలుగుతోంది. ఈనెల 29వ తేదీ అంటే గురువారం రాత్రి ఎనిమిది గంటలనుంచి సెప్టెంబరు రెండో తేదీ అంటే సోమవారం ఉదయం ఆరుగంటలవరకూ ఈ పోర్టల్ సేవలు నిలిపివేస్తున్నట్లు పాస్‌పోర్టుసేవాకేంద్రం పిఎస్‌పి డివిజన్‌ప్రకటించింది.

అన్ని సేవలకు సంబంధించి కూడా లావాదేవీలు నిలిచిపోతాయని,

ఇప్పటికే 30వ తేదీకోసం చేసుకున్న బుకింగ్స్ అన్నింటినీ రీషెడ్యూలుచేసి తదుపరి తేదీలను దరఖాస్తుదారులకు కూడా తెలియజేసినట్లు పాస్‌పోర్టు సేవాకేంద్రం అధికారులు తెలిపారు. గతంలో

మేనెలలో కూడా ఇదేవిధంగా పాస్‌పోర్టుసేవ పోర్టల్ సేవలు మూడురోజులపాటు నిలిపివేసారు.

29-8PDg7exHMNWJQE.qxd:29-8PDg7exHMNWJQE.qxd 01/01/01 7:49 AM Page 1





ఎమ్మెల్యే కాలె యాదయ్య కారుపై దాడి చేస్తున్న నాయకులు

# ఎమ్మెల్యే కారుపై కోడిగుడ్లతో దాడి

## కష్టపడ్డ కాంగ్రెస్‌పార్టీ నాయకులను, కార్యకర్తలని గుర్తించాలని డిమాండ్

**షాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు సొంతపార్టీ నాయకుల నుంచే నిరసన సెగ తగిలింది. బుధవారం ఆయన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసేందుకు షాబాద్ ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. అక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనపై ఒక్కసారిగా తిరగబడ్డారు. ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల నియోజక వర్గం ఇంచార్జ్ పామెన భీంభరత్ వర్గాన్ని తన వెంట కలుపుకుని పోవట్లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుంచి పార్టీలో ఉండి కష్టపడ్డామని నేడు ఎమ్మెల్యే అవ్వగానే పార్టీ మారి, పార్టీలో ఉన్న పాత నాయకులను ఎలా మర్చిపోతారంటూ వారు ప్రశ్నించారు. ఈక్రమంలో ఇరు వర్గాలు బాహాబాహీకి దిగేందుకు ప్రయత్నించగా, సమయానికి అక్కడే ఉన్న పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. భరత్ వర్గీయులు ఎమ్మెల్యే కాలె యాదయ్య వాహనంపై కోడిగుడ్లతో దాడిచేసి, కారు ముందు బైఠాయించారు. తమతో మాట్లాడే వరకు ఆయన్ను రానిచ్చేది లేదంటూ వాహనానికి అడ్డు తగిలారు.

సుమారు గంటకు పైగా కార్యకర్తలు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే మాత్రం కారు దిగిరాలేదు. ఎట్టకేలకు ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి, సీనియర్ నాయకులు తమ్మలి రవీం దర్ ఆందోళన చేస్తున్న పార్టీ నాయకులను సము దాయించి అక్కడినుంచి పంపించారు. అనంతరం ఆయన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

# వేములవాడలో ఇక నిత్యాన్నదాన సత్రం

### ఇప్పటికే బ్రేక్ దర్శనం అమలు చేస్తున్నాం

### ఆలయ అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరు

### వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి



బుధవారం వేములవాడలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**వేములవాడ, ప్రభాతవార్త:** తిరుమల తరహాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి మంత్రి బుధవారం రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనం తరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం, తీర్థ ప్రసా దాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న కార్తీక మాసంలోగా భక్తులకు నిత్యాన్న సత్రం అందుబాటులోకి తీసుకు వచ్చేం దుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు. ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామనిస్పష్టం చేశారు. రాజన్న కోడెల సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తుల కోసం బ్రేక్ దర్శనాన్ని అమలులోకి తీసుకు వచ్చామని పేర్కొన్నారు. ఇప్పటి దాకా 1400 మంది భక్తులు దర్శించుకోగా, దాదాపు రూ. 15లక్షల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. ఇప్పటికే 1500 కోడెల కలెక్టర్ అధికారులతో కలిసి రైతులకు అందజేశామని తెలిపారు. అలాగే కోడెల కోసం మూడు షెడ్లు నిర్మించామని, మరొకటి నూతనంగా నిర్మిస్తున్నామని వివరించారు. కోడెలకు దాణా, పచ్చి గడ్డి అందజేస్తున్నామని తెలిపారు. భక్తులకు వసతి కల్పించేందుకు గదులు నిర్మించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ.50కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మింగి మహేష్, కాంగ్రెస్‌పార్టీనాయకులు వెంకట స్వామి, చిలుకరమేష్, తూము మధు, సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కనికరపు రాకేష్, కమ్మం గణేష్, కార్యకర్తలున్నారు.

# జహీరాబాద్ నిమ్జ్‌లో ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ

### కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

**జహీరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు కానున్న నిమ్జ్ పారిశ్రామిక వాడలో కేంద్ర ప్రభుత్వం ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీని ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్‌లో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. భారత దేశంలో 12ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీలను ఏర్పాటుచేయాలని నిర్ణయించగా అందులో తెలంగాణలో ఏర్పాటు కానున్న నిమ్జ్‌లో నిర్మిస్తామన్నారు. 3425 ఎకరాల్లో 10వేల కోట్ల రూపాయలతో ఇండస్ట్రీయల్ స్మార్ట్‌సిటీని ఏర్పాటు చేయనున్నామన్నారు. స్మార్ట్‌సిటీ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. నిమ్జ్‌లో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి ప్రకటించడంతో జహీరాబాద్ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయడంతో బిజెపి నాయకులు ఢిల్లీ వసంత్ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# లేక్ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి

### నాగర్‌కర్నూలు ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో చెరువుల పరిరక్షణకు నడుం బిగించడం హర్షణీయమని నాగర్‌కర్నూలు ఎంపి మల్లు రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే బంగారు తెలంగాణ అని మాట్లాడిన కేసీఆర్ ఆ విషయాన్నే పట్టించుకోలేదని విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి రంగనాథ్ లాంటి గట్టి ఆఫీసర్‌ని పెట్టడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. లేక్ పరిరక్షణకు ఆయన చేపట్టిన కార్యక్రమాల పట్ల విద్యా సంఘాలు, కుల సంఘాలు, యువత, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని చెప్పారు. అన్ని చోట్ల లేక్ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నో చెరువులను కాపాడవచ్చునీ, అందువల్ల హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని మిగతా జిల్లాలకూ లేక్ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నానన్నారు. కాలేజీలు, స్కూళ్లు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే విద్యార్థులకు సెలవులు ఇచ్చాక వాటిని కూల్చివేయడానికి ఆస్కారం ఉందన్నారు. హైడ్రా వల్ల కొందరికి తాత్కాలికంగా నష్టం కలగవచ్చు కానీ, దీర్ఘకాలంలో ఎన్నో లాభాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు. మూసీ నది సుందరీకరణ తరువాత హైదరాబాద్‌కు దేశంలోని పెద్ద నగరాలు అన్నింటిలోకెలా కొత్త రూపం వస్తుందన్నారు. సీఎం రేవంత్ అందరినీ సమన్వయంతో చూస్తూ క్యాబినెట్‌ని సమర్థవంతంగా నడిపిస్తున్నాడని ఈ సందర్భంగా మల్లు రవి వ్యాఖ్యానించారు.



బుధవారం బషీర్‌బాగ్‌లో విద్యుత్ అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తున్న కూనంనేని సాంబశివరావు తదితరులు

# విద్యుత్ అమర వీరులకు వామపక్షాల ఘన నివాళులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 28 ప్రభాతవార్త:** 2వేల సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమ రులైన అమరవీరుల 24వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం బషీంబాగ్‌లోని షాహిద్ చౌక్ వద్ద విద్యుత్ అమర వీరుల స్థూపానికి వామపక్ష పార్టీల నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఇ.టి. నర్సింహ్మా, సిపిఎం నేతలు జూలకంటి రంగారెడ్డి, డి.జి.నర్సింహారావు, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ నాయకుడు కె.గోవర్ధన్, నేతలు వి.సంధ్య, పివొడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, అరుణ, శ్రీనిఆస్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, ఎఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహ్మా, సిపిఐ నాయకులు కమతం యాదగిరి, స్టాలిన్, నేర్లకంటి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా రాణించాలి

### జగ్గంగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఇస్రో అధికారుల బృందం





మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఇస్రో అధికారుల బృందం, పాల్గొన్న విద్యార్థులు

**శామీర్‌పేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రవేత్తలుగా రాణించాలని, దేశానికి సేవలు అందించాలని ఇస్రో అధికారులు విద్యార్థులకు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామ పరిధిలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలను ఇస్రో అధికారులు సందర్శించి స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియన్ స్పేస్ రిసర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి విజ్ఞానాన్ని పొంది శాస్త్రవేత్తలుగా రాణించాలని సంబంధిత అధికారి ఆరీఫ్ బాబ సూచించారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంగ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న పురోగతి పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించటం, అంతరిక్షం పట్ల అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించిన వివిధ ఉపగ్రహాలను, వాహన నౌకల నమూనాలను విద్యార్థులు వీక్షించారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్నబి వేడుకల నేపథ్యంలో శాంతి, సంక్షేమ సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతున్న కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి

### గణేశ నిమజ్జనం, మిలాద్‌ఉన్నబి వేడుకల నేపథ్యంలో

# శాంతి, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్నబి వేడుకలు సెప్టెంబర్ 17వ తేదీన ఒకే రోజున వస్తుండడంతో దీనిపై ఎలా వ్యవహరించాలనే దానిపై నగరంలోని శాంతి సంఘాలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మత పెద్దలతో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో జరిగిన ఈ భేటీలో అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు), శాంతి, సంక్షేమ సంఘాల ఛైర్మన్ కూడా అయిన విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ చీఫ్ విశ్వ ప్రసాద్, దక్షిణ మండల డిసిపి స్నేహా మెహ్రా, ఎస్‌బి డిసిపి చైతన్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనం సాఫీగా సాగేలా అందరు సహకరించాలని, ఇదే సమయంలో మిలాద్ ఉన్నబి వేడుకలు కూడా ప్ర శాంతంగా జరిగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో పోలీసు శాఖ ఇప్పటి వరకు అనేక చర్యలు తీసుకుందని, అన్నివర్గాల వారిని కలుపుకు పోతోందని ఆ యన అన్నారు. జంట నగరాలలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి ఆటంకం లేకుండా అంద రు తమవంతుగా చేయూతనందించాలని కమిషనర్ కోరారు. సంఘ విద్రోహకుల పట్ల అప్రమత్తంగా వుండాలని, దీనికి సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలని ఆయన కోరారు. గతంలో పండగలు, వేడుకల సమయంలో శాంతి సంఘాలు, సంక్షేమ సంఘాలు చేసిన కృషి, అందించిన చేయూతను కమిషనర్ కొనియాడారు. మరోసారి ఇలాగే అందరు పాటుపడాలని ఆయన కోరారు.

# లిక్కర్ స్కామ్‌లో ఉన్నందుకే కవిత జైలుకెళ్లింది

### హైడ్రా పేరుతో సీఎం రేవంత్ చెరువులను కాపాడుతున్నారు: టిపిసిసి నేత గజ్జెల కాంతం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** కవిత దేశం కోసం త్యాగం చేసి జైలుకు వెళ్లినట్లు బీఆర్ఎస్ నేతలు యాక్షన్ చేస్తున్నారని టి పిసిసి నేత గజ్జెల కాంతం అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసి లిక్కర్ స్కామ్‌లో కవిత జైలుకు వెళ్లిందనీ, కేసు రుజువైతే మళ్లీ జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను దోపిడి చేసిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కూడా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కవిత 18 ఏళ్ల రాజకీయ జీవితం అంటున్నదనీ, ఎక్కడ ఉద్యమం చేసింది ఎక్కడ జైలుకు పోయిందని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో రూ.100 కోట్లు బయటపడ్డది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒకప్పుడు అద్దె ఇంట్లో ఉన్న కవిత రూ.180 కోట్లతో బంజారాహిల్స్‌లో ఇల్లు కట్టింది వాస్తవం కాదా అని సవాల్ విసిరారు. రూ.50 కోట్లతో ఇతర దేశాలలో ఫర్నీచర్ కొనుగోలు చేసిందనీ, అందుకు సంబంధించిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయనీ, నిరూపిస్తానని చెప్పారు.

అలాగే, దుబాయ్‌లో రూ.500 కోట్లతో ప్లాట్లు కొన్నది వాస్తవం కాదా, రూ.10వేల కోట్ల పెట్టుబడులు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మీ అన్న కేటీఆర్ రూ.500 కోట్లతో అండర్ గ్రౌండ్ ఇస్లు కట్టిందనీ, ఈ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టూ బినామీల పేరిట భారీగా ఆస్తులు కూడబెట్టారనీ, తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తన్ని తరిమేశారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహానికి సచివాలయంలో భూమి చేసినందుకు ధన్యవాదాలనీ, ఆయన హైడ్రాపై కఠిన నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌లో ఉన్న చెరువులను కాపాడుతున్నారని ఈ సందర్భంగా గజ్జెల కాంతం పేర్కొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులకే అందాలి

### జాతీయ మైనార్టీ కమిషన్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన లబ్దిదారులకే అందేలా చర్యలు తీసుకోవాలని జాతీయ మైనార్టీ కమిషన్ స్పష్టం చేసింది. ఈ మేరకు కమిషన్ సభ్యులు సయ్యద్ షహేజాది తెలంగాణలోని మైనార్టీ బాలికల గురుకుల విద్యాలయాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. గురుకులాల్లో అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర వాటిని గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల వారి అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40నిష్పత్తితో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న నాణ్యతతో కూడిన భోజనం, విలువలతో కూడిన విద్యను అల్ప సంఖ్యాక వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తెగుళ్ల బారిన మొక్కజొన్న

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో మొక్కజొన్నకు తెగుళ్లు సోకుతున్నాయి. ప్రధానంగా ఈ మొక్కలపై కత్తెర పురుగు కాటేస్తుండటంతో రైతాంగం ఆందోళనవ్యక్తం చేస్తోంది. ఈ సీజనులో మొక్కజొన్న పంటలో తెగులు అధికంగా వ్యాపిస్తోందని వాపోతున్నారు. పురుగు మొక్కకజొన్న చెట్టు కాండం లోపలికి ప్రవేశించి అందులోని గుజ్జుతో పాటు, ఆకులను కూడా వదలకుండా తినేయడంతో పంటఎదుగుదల లేకుండా పోతోందని చెబుతున్నారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు సమస్యగా మారిందని, మందులు పిచికారీ చేస్తున్నా వాటిపై ప్రభావం చూపడంలేదంటున్నారు. దీనివల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# క్రైస్తవుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ యునైటెడ్‌క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ తీర్మానం

### హాజరైన రాష్ట్రంలోని పాస్టర్లు, మతపెద్దలు, ప్రముఖులు





కార్యక్రమంలో పాల్గొన్న క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ చర్చ్ నిర్వాహకులు డాక్టర్ పాల్‌రాజ్, డాక్టర్ కె.సామ్యుల్, టియుసిపిఏ ప్రతినిధులు గోనె సాల్మన్‌రాజ్, తిమోతీ

**హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రైస్తవులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిం చాలని తెలంగాణ యునైటెడ్‌క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసి పిఏ) కోరింది. బుధవారం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ అధ్యక్షతన నగరంలోని నారాయణగూడలోని బాప్టిస్ట్ చర్చ్‌లో సభ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అంకితభావంతో క్రైస్తవ సమాజానికి అండగా ఉంటూ వస్తున్న 500లకుపైగా ఉన్న పాస్టర్‌లను సత్కరించి అభినందించారు. క్రైస్తవ సమాజానికి నిష్కళంకమైన అనుభవంతో నిబద్ధత కలిగిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఆయా ప్రదేశాలలో ప్రభావితం చేస్తున్న వారిని గుర్తించి సత్కరించడం విశేషమన్నారు. వరంగల్ జిల్లా క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ చర్చ్ నిర్వాహకులు డాక్టర్ పాల్ రాజ్ ప్రసంగించారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో క్రిస్టియన్ స్మశానవాటిక నిర్వహణ బాధ్యతలను స్థానిక ఫెలోషిప్‌లకు అప్పగించాలని, ఆలయం, చర్చ్, మసీదులకు ఎల్‌టి-7బి కేటగిరి కింద ఉచితంగా విద్యుత్తును సరఫరా చేయాలని, టిపిసిసి, నామినేటెడ్ పదులు, రాజ్యసభ, ఎమ్మెల్సీ, వైస్‌చైర్మన్, కమిషన్ సభ్యులు, డైరెక్టర్‌లు, కోఆప్షన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు, సంఘం, కాంగ్రెస్ మధ్య వారధిని నిర్మించగల వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. అదే విధంగా న్యాయవ్యవస్థలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రభుత్వ ప్లీడర్, ఏజీపీ వంటి పోస్టులతో పాటు విశ్వవిద్యాలయాల వైస్‌చాన్సలర్, స్టాండింగ్ కౌన్సిల్‌లో రిజర్వేషన్, హోం, ఇతర శాఖలలో క్రైస్తవులకు పోస్టింగులు కేటాయించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్(కరుణపురం) డైరెక్టర్ డాక్టర్ ఎస్.పాల్సన్ రాజ్, డాక్టర్ కె.సామ్యుల్(కరీంనగర్)లను ఈ సందర్భంగా సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మండలస్థాయిలో ఉన్న క్రైస్తవులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను కేటాయిం చడంలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని సమావేశం అసహనం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో టియుసిపిఏ సభ్యులు కె.తిమోతీ(అధ్యక్షుడు), పి.మెన్నోజోయల్(ఉపాధ్యక్షుడు), బెన్ననోయి రిచర్డ్(సహాయ కార్యదర్శి), జయకుమార్ జాక్యూస్(కార్యవర్గసభ్యుడు), కార్యవర్గ సభ్యులు సురేశ్‌మనోహర్, సి.హేమలత, మహిళా ఇంచార్జ్ ఎం.షాలినీ డానియల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మండల పాస్టర్స్ ఫెలోషిప్స్, టియుపిఎస్, బిఎఫ్ఐ, టిసిపిఎల్ఎఫ్, డిఎబిసి, యుపిఎఫ్, టిసిసివై, టిటిఎ, క్రిస్టియన్ ఆర్గనైజేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ ఉద్యోగులకు అన్ని స్థాయిల్లో అవకాశాలు కల్పించాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న ఎస్టీ ఉద్యోగులకు అన్ని స్థాయిల్లో అవసరమైన ప్రమోషన్లు కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. బుధవారం ఎక్సైజ్ భవన్‌లో ఎస్టీ ఉద్యోగులకు అందుతున్న సౌకర్యాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు.

#### తెలంగాణ శాఖ కొత్త కార్యవర్గం

కాగా, ఆఖిల భారత షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ శాఖ కొత్త కార్యవర్గం ఎంపికైంది. తెలంగాణ శాఖ అధ్యక్షునిగా రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ట్రెజరర్‌గా కె.శ్రీనివాస్‌తో పాటు 8 మంది ఉపాధ్యక్షులు, 7 గురు జాయింట్ సెక్రెటరీలు, 6 గురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు, 16 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎన్నికయ్యారు.

# సాంఘిక సంక్షేమ బదలీల్లో సమస్యలు పరిష్కరిస్తాం

### ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీల్లో సమస్యలు ఎదురయ్యాయని, వాటిని వరిష్కరిస్తామని ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఎ వర్షిణి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జీనియార్టీ జాబితాల ఆధారంగా, ఉద్యోగుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని బదిలీలు చేశామన్నారు. అయితే ఈ బదిలీలు, ప్రమోషన్లలో అక్కడక్కడా తప్పులు దొర్లాయని వాటిని సరిదిద్దుతామన్నారు. కాగా గురుకులాల్లో వారంలో రెండు సార్లు మెడిటేషన్ తరగతులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ తరగతుల నిర్వహణకు బ్రహ్మకమారీస్ సంస్థతో తమ సొసైటీ అవగాహన కుదుర్చుకుందని చెప్పారు. తొలుత మెడిటేషన్‌పై గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ సంస్థల వాలంటీర్లతో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామని తెలియ చేశారు.

కాగా 317 జివోకు సంబంధించి 570 మందికి కేటాయింపులు జరిపినట్లు చెప్పారు. ఖా ళీలను బట్టి 555 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 256 మంది అదనపు ఉద్యోగులకు పునఃకేటాయింపులు, 17క్యాడర్లలో 854 మందికి పదోన్నతులు, 1,928 మంది ఉద్యోగుల బదిలీలు, మరో 1,452 మందికి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు.

29-8pg10exHMNWJQE.qxd:29-8pg10exHMNWJQE.qxd 01/01/01 7:12 AM Page 1



ఆట



## ఫస్ట్ రౌండ్‌లోనే నిష్క్రమించిన సుమిత్

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నంబర్ వన్ సుమిత్ నాల్ పురుషుల సింగిల్స్‌లో తొలి రౌండ్‌ను దాట లేకోయాడు. ప్రపంచ 40వ ర్యాంకర్ నెదర్లాండ్స్‌కు చెందిన టాలన్ గ్రీక్‌స్పూర్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 73 ర్యాంకర్ సుమిత్ 1-6, 3-6, 6-7 (6/8)తో ఓడిపోయాడు.

2 గంటల 20 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ రెండు ఏఎస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తన సర్వీస్‌ను ఆరుసార్లు కోల్పోయిన సుమిత్ ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశాడు.

తొలి రౌండ్‌లో ఓడిన సుమిత్‌కు 1,00,000 డాలర్లు (భారత్ కరెన్సీలో 83.90 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. యూఎస్ ఓపెన్‌లో ఆడటం ద్వారా సుమిత్ తన కెరీర్‌లో ఒకే ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో పాల్గొన్నట్లయింది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌లో ఓడిపోయిన సుమిత్ ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.

# ఆటగాళ్లపై కనక వర్షం

### భారీ కొనుగోళ్లకు ఫ్రాంచైజీలు రెడీ

### ఐపిఎల్-2025 మెగా వేలానికి కసరత్తు

### అత్యంత ఖరీదైన ఆటగాడిగా మిచెల్ స్టార్క్



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజనుకు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఇక ఆటగాళ్ల రిటైన్, కొనుగోళ్ల వంటి అంశాలపై ఫ్రాంఛైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఈ కారణంగా ఆటగాళ్లకు భారీ వేలం జరగబోతోంది. కొంత మంది పేరెన్నికగన్న ఆటగాళ్లపై పెద్ద ఎత్తున డబ్బుల వర్షం కురిసే ఛాన్స్ ఉంది. గతంలో కంటే ఈ మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలు కోసం ఈ సారి గట్టి పోటీ నెలకొని ఎక్కువ బిడ్లు వచ్చే అవకాశం ఉందని అంచనా. దీంతో ఆటగాళ్లకు గతంలో కంటే భారీ స్థాయిలో కొనుగోళ్లు జరగనున్నాయనే ఉద్దేశ్యంతో అందుకు అనుగుణంగా ఫ్రాంఛైజీలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకూ అత్యధిక ధరలకు అమ్ముడైన ఆటగాళ్లను చూస్తే ఐపీఎల్ రికార్డులోనే అత్యంత ఖరీదైనదిగా 2024 ఐపీఎల్ సీజను నమోదైంది. ఈ అత్యంత ఖరీదైన వేలంతో గత రికార్డులు అన్నీ బద్దలయ్యాయి. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా రికార్డుల కెక్కాడు. ఆ వేలంలో 24.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసి స్టార్క్‌ను కోల్‌కత్తా నైట్ రైడర్స్ ఫ్రాంఛైజీ తమ జట్టులో చేర్చుకుంది. ఇక ఇదే సీజనులో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్‌పై సైతం డబ్బుల వర్షం కురిసింది ఈ ఆటగాడిని కొనుగోలు చేసేందుకు పలు ఫ్రాంఛైజీలు పోటీ పడ్డాయి. కానీ చివర్లో సన్ రైజర్స్ హైదరాబాద్ 20.5 కోట్ల రూపాయలు పెట్టి పాట్ కమిన్స్‌ను వేలంలో కొనుగోలు చేసింది. గత ఐపీఎల్ సీజన్‌లో కమిన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అలాగే ఐపీఎల్-2023 సీజనుకు సంబంధించి జరిగిన వేలంలో కూడా భారీగా ఆటగాళ్ల కొనుగోలు జరిగింది. ఆ ఏడాది అత్యంత ఖరీదైన వేలం ఇంగ్లండ్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్‌పై జరిగింది. ఈ ఆల్ రౌండర్‌ను పంజాబ్ కింగ్స్ ఫ్రాంఛైజీ 18.5 కోట్ల రూపాయలకు పాడుకుని తమ జట్టులోకి తీసుకుంది. ఐపీఎల్-2024లో దావన్ గాయపడిన తర్వాత, సామ్ కుర్రాన్ పంజాబ్ కింగ్స్‌కు కెప్టెగా కూడా కనిపించాడు. ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ ఐపీఎల్-2023 ఓసం రెండవ అత్యంత ఖరీదైన బిడ్‌ను కలిగి ఉన్నాడు అతడిని 17.5 కోట్ల రూపాయలకు కామెరాన్‌ను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో గ్రీన్ కోసం ప్రత్యేకంగా ఏమీ లేదు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన జట్టులోకి కామెరాన్‌ను చేర్చుకుంది. ఐపీఎల్-2024లో గ్రీన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కోసం ఆడాడు. కాగా 2023 సంవత్సరంలో ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ బైన్ స్టోక్స్‌పై చాలా ఖరీదైన బిడ్ జరిగింది. చెన్నై సూపర్ కింగ్స్ 2023 ఐపీఎల్ మెగా వేలంలో బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అయితే స్టోక్స్ గాయం కారణంగా ఐపీఎల్-2024లో ఆడలేకపోయాడు. ఈ సారి చెన్నై సూపర్ కింగ్స్ అతడిని విడుదల చేసే అవకాశం ఉంది.

# టి 20 సిరీస్ విజేత విండీస్



**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ విజేతగా వెస్టిండీస్ నిలిచింది. దక్షిణాఫ్రికాను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. నామమాత్రపు మూడో టీ20లో వెస్టిండీస్ డక్‌వర్త్ లూయిస్ పద్దతిన 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదుకావడంతో మ్యాచ్‌ను అక్కడితో నిలపివేశారు. అనంతరం వర్షం తగ్గుముఖం పట్టాక డక్‌వర్త్ లూయిస్ పద్దతిన విండీస్ లక్ష్యాన్ని 13 ఓవర్లలో 116 పరుగులుగా నిర్ధారించారు. దీంతో 116 పరుగుల లక్ష్యాన్ని విండీస్ కేవలం 9.2 ఓవర్లలో 2 వికెట్లను మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా రికెట్లన్ 27 పరుగులు, మార్క్రమ్ 20పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 40 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. దీంతో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రొమారియో షెపర్డ్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, 2 వికెట్లు తీసి రాణించాడు. అకీల్ హోసేన్, మాథ్యూ ఫోర్డ్ తలో వికెట్ పడగొట్టారు. ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ దుబారాగా బంతులు వృదా చేశాడు. హెండ్రిక్స్ 20 బంతులు ఎదుర్కొని కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు. ఆఖర్లో స్టబ్స్ వేగంగా పరుగులు చేడంతో దక్షిణాఫ్రికా 100 పరుగుల మార్కును దాటగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ తన కోటా రెండు ఓవర్లలో ఓ మెయిడిన్ వేశాడు. కాగా 109 పరుగుల ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ నికోలస్ పూరన్ 13 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అలాగే షాయ్ హోప్ 24 బంతుల్లో 42 పరుగులు, ఒక ఫోరు, 4సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగిపోయాడు. మరోబ్యాటర్ షిమ్రోన్ హైట్‌మైర్ 17 బంతుల్లో 31 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో విండీస్ సునాయాసంగా విజయతీరాలకు చేరింది.




## అంతర్జాతీయ చెస్ టోర్నమెంటు: భారత్ ఖాతలో ఏడో డ్రా

**ఢిల్లీ:** సింక్ ఫీల్డ్ కప్ అంతర్జాతీయ క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో ఏడో డ్రా నమోదైంది. సెయింట్ లూయిస్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద వరుసగా ఏడో డ్రా నమోదు చేశారు. టాప్ సీడ్, నప్రపంచ మూడో ర్యాంకర్, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాతో జరిగిన గేమ్‌ను గుకేశ్ 60 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. అలాగే రష్యాకు చెందిన ఇయాన్ నిపోమ్‌నిషితో జరిగిన మరో గేమ్‌ను ప్రజ్ఞానంద 19 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజా ఐదు పాయింట్లతో ఒంటరిగా అగ్రస్థానంలో ఉన్నాడు. నాలుగు పాయింట్లతో కరువానా రెండో స్థానంలో నిలిచాడు.

ఇక 3.5 పాయింట్లతో గుకేశ్, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి లాచెర్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్, అమెరికాకు చెందిన వెస్లీ సో, ప్రజ్ఞానంద మూడో స్థానంలో ఉన్నారు.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీకై భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత పురుషుల హాకీ జట్టు ఇప్పుడు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. సెప్టెంబరు 8వ తేదీ నుండి 17వ తేఈ వరకూ చైనాలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ హాకీ జట్టును ఖరారు చేస్తు భారత్ హాకీ సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ టోర్నమెంట్ కోసం బుధవారం 18 మంది సభ్యులతో భారత్ జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌లో పలువురు యువ, కొత్త ఆటగాళ్లకు అవకాశం కల్పించగా, కీలక ప్లేయర్లు అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్దిక్ సింగ్‌కు విశ్రాంతినిచ్చారు.

పారిస్ ఒలింపిక్స్‌లో స్టార్ గోల్ కీపర్ గా వ్యవహరించిన శ్రేజేశ్ ఆటకు వీడ్కోలు పలకడంతో క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాను గోల్ కీపర్లుగా తీసుకున్నారు. మొత్తం మీద పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన వారిలో 10 మందిని ఆసియా టోర్నీకి ఎంపిక చేశారు. భారత్‌లో క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరా (గోల్ కీపర్స్), జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రతీ సింగ్ (కెప్టెన్), జుగ్‌రాజ్ సింగ్, సంజయ్, సుమిత్ (డిఫెండర్స్) రాజ్ కుమార్ పాల్, నీలకంఠ శర్మ, వివేక్ సాగ్ ప్రసాద్ (వైస్ కెప్టెన్). మహ్మద్ రహేల్ మౌసీస్ (మిడ్ ఫీల్డర్స్), అభిషేక్, సుఖ్‌జిత్ సింగ్, అరైజీత్ సింగ్ హుందాల్, ఉత్తమ్ సింగ్, గురోజత్ సింగ్ (ఫార్వర్డ్స్) ఉన్నారు. కాగా ఆతిథ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్ ఈ టోర్నీలో పోటీ పడనున్నాయి. సెప్టెంబరు 8వ తేదీన భారత్ తన తొలి మ్యాచ్‌లో చైనాతో తలపడనుంది.

## లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా జహీర్ ఖాన్



**ఢిల్లీ:** భారత్ మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) అడుగు పెట్టాడు. అతడిని మెంటార్‌గా లక్నోసూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ నియమించుకుంది. ఈ మేరకు లక్నో సూపర్ జెయింట్స్ బుధవారం అధికారికంగా వెల్లడించింది. 2025 ఐపీఎల్ సీజన్ నుండి జహీర్ ఖాన్ ఈకొత్త బాధ్యతలు స్వీకరించనున్నాడు ఎంతో అనుభవం ఉన్న జహీర్ రాక జట్టులో కొత్త ఉత్సాహానికి ఇస్తుందని ఆ ఫ్రాంచైజీ ధీమా వ్యక్తం చేస్తోంది. భారత్ క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా పేరు సంపాదించిన జహీర్‌కు ఐపీఎల్‌లో ఆడిన అనుభవం ఉంది. ముంబాయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజెర్స్ బెంగుళూరు, దిల్లీ డేర్ డేవిల్స్ తరపున ఆడాడే. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టిన ట్రాక్ రికార్డు ఉంది. 2017లో అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి వైదొలగిన జహీర్ ఖాన్ 2018 నుండి 2022 వరకూ ముంబాయి ఇండియన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశాడు.

# పదోరోజూ స్వల్పలాభాలతోనే సరి!




## సెన్సెక్స్, నిఫ్టీలకు పరిమిత లాభాలే..

**ముంబయి,ఆగస్టు 28:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 25,050 స్థాయివద్దట్రేడింగ్‌నిలిపివేసింది. ఐటి ఫార్మా రంగ షేర్లు ముందుకు వెళితే మీడియా, పిఎస్‌యుబ్యాంక్, ఎఫ్ఎంసిజి స్టాక్స్ క్షీణించాయి. ముగింపు డేటా ప్రకారం చూస్తే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్73.80 పాయింట్లు పెరిగి 81,785.56వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 34.60 పాయింట్లుపెరిగి 25,052.35 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్టానికి ఇంట్రాడే ట్రేడింగ్‌లో నమోదయింది. 25,129.60 పాయింట్లకు చేరింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.04 శాతం,స్మాల్‌క్యాప్‌సూచీ 0.12శాతం పెరిగాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌సూచీలు ఆల్‌టైమ్ గరిష్టం నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇక ట్రేడింగ్‌పరంగా బిఎస్ఇలో 1825 కంపెనీలషేర్లు పెరిగాయి. 2138 షేర్ల క్షీణిస్తే 93 షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. కొత్త లిస్టింగ్‌లపరంగాచూసేనత ఓరియంట్ టెక్నాలజీస్ 304.45వద్ద ముగిసింది. ఇక ఐపిఒలపరంగా ఇకోస్ ఇండియా సంస్థకు రెట్టింపు బిడ్లు దాఖలయ్యాయి. 1,26 లక్షలకుగాను 2,94,04,716 బిడ్లు దాఖలయ్యాయి. ప్రీమియర్ ఎనర్జీస్‌కు కూడా 4,46,40,825 షేర్లకుగాను 29,589,22,662 బిడ్లు వచ్చాయి. బిడ్లు ఆశాజనకంగా దాఖలు కావడంతోకంపెనీకి భవిష్యత్తు ఉందని ట్రేడర్ల అంచనా. ఇక నిఫ్టీలో ఐటి సూచీ 1.64శాతం, ఎల్అండ్‌టి మైండ్‌ట్రీ 6.51శాతం, ఎల్అండ్ టి టెక్నాజీ 3.45ఇప్రో 3.32 కాఫరఫ్జ్ 2.73, ఎంఫసిస్ 1.92,ఇన్ఫోసిస్ 1.91శాతం, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 1.65శాతం, హెచ్‌సిఎల్ టెక్ 0.37శాతం, టిసిఎస్ 0.09శాతం, టెక్‌మహీంద్రలు 0.08శాతంపెరిగాయి. గ్లోబల్ మార్కెట్లపరంగాచూస్తేయూరోపియన్ మార్కెట్లు ఆశాజనకంగా పరుగులుతీసాయి. ఆసియా మార్కెట్లలో మాత్రం మిశ్రమ ఫలితాలే కనిపించాయి. ఆస్ట్రేలియా వినియోగరంగ ధరలసూచీ 3.5శాతంపెరిగింది. ఇక వాల్‌స్ట్రీట్ మేజర్ సూచీలు సరికొత్త గరిష్టాలను నమోదుచేసాయి.నాస్‌డాక్ కాంపోజిట్ సూచీ కొంతమేర తగ్గింది. ఎన్‌విడియాస్ లాభాలప్రకటనతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అంతేకాకుండా ఫెడ్ రిజర్వు తక్కువ వడ్డీరేట్లుప్రకటిస్తుందన్న అంచనాలున్నాయి. టెక్నాలజీ స్టాక్స్‌నుంచి ఆర్థికంగా ప్రభావితంచేసే రంగాలవైపు ఇన్వెస్టర్లు చూపు మళ్లించారు. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 0.02శాతం, ఎస్అండ్‌పి 500 సూచీ 0.16శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 0.17శాతంచొప్పున పెరిగాయి.

## 190 బిలియన్ డాలర్లకు భారత్ ఫిన్‌టెక్స్ రాబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత్‌లోని ఫిన్‌టెక్ కంపెనీల రాబడులు 2030 నాటికి 190 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని, మొత్తంగా అన్ని బ్యాంకింగ్ లావాదేవీల రాబడులు 20శాతం వరకూ పెరుగుతాయని అంచనాలున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్‌గ్రూప్ నిర్వహించిన అధ్యయన నివేదికలో ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత్ మూడో ర్యాంకులో నిలిచింది. ఫిన్‌టెక్స్, ఫిన్‌టెక్ యూనికార్న్ కంపెనీలపరంగా కూడా భారత్ వృద్ధిలో ఉంది. భారతీయ ఫిన్‌టెక్ కంపెనీలు 50శాతం రాబడుల్లో వృద్ధిరేటుతో ఉన్నాయని తెలిపింది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా 1.0 ఆధార్,యుపిఐ వంటివి ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌కు భారత్‌లో నాందిపలికాయి. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే గ్లోబల్ ఫిన్‌టెక్ రంగం 1.5 లక్షలకోట్లకు రానున్న ఐదేళ్లలో నమోదుచేస్తుందని ఆసియా పసిఫిక్, ఉత్తర అమెరికా ప్రాంతాల్లో మంచి వృద్ధితో ఉంటాయని తేలింది. మూడురెట్లు రాబడులు పెంచుకోగలవని కూడా బోస్టన్‌గ్రూప్ అంచనావేసింది. ఇపుడు భారత ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయంగా విస్తరించే లక్ష్యంతో ఉన్నట్లు బోస్టన్‌గ్రూప్ చెపుతోంది. 25శాతం భారత్ ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లనుంచి తమ రాబడుల్లో 25శాతం ఆర్జిస్తున్నాయి.

## పసిడి మార్కెట్‌కు అజ ఏకాదశి డిమాండ్


### పదిగ్రాముల బంగారం 73,250

### కిలో వెండి రూ.85,000

**బెంగళూరు, ఆగస్టు 28:** పసిడిధరలు ఈ నెలలోనే అత్యంత గరిష్టస్థాయిని నమోదు చేసాయి. 22కేరట్లు, 24 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారం ధరలు అజ ఏకాదశి సందర్భంగా గణనీయంగాపెరిగాయి. 24 క్యారెట్ల బంగారం బెంగళూరులో 100 గ్రాములకు 2200 పెరిగి 7,32,500గా చేరింది. పదిగ్రాములకు 220 పెరిగింది. ఎనిమిది గ్రాములకు 176 పెరిగి 58,600వద్ద ముగిసింది. ఒక గ్రాముపరిగణనలోనికి తీసుకుంటే ఏకంగా 22 రూపాయలు పెరిగింది. ఇక 22 కేరట్ల బంగారం వందగ్రాములకు 2100 పెరిగి 6,71,500గా నిలిచింది. పదిగ్రాములు 210 పెరిగి 67,150వద్ద ముగిసింది. ఎనిమిది గ్రాములకు 168 రూపాయలు పెరిగి 53,720గా నడిచింది. ఇపుడు ఒకగ్రాము బంగారం 21 రూపాయలుపెరిగి 6715గా నడిచిందని బులియన్‌ట్రేడర్లు చెపుతున్నారు. 18 క్యారెట్ల బంగారంపరిధిలో వందగ్రాములకు 1700 పెరిగి 5.49,400గా ఉంది. పదిగ్రాములు 170 రూపాయలుపెరిగి 54,940 కాగా ఎనిమిది గ్రాములు 136 పెరిగి 43,952గా ఉంది. ఒకగ్రాము బంగారం అయితే 17 రూపాయలుపెరిగి 5494గా నడిచింది. అలాగే కిలోకు వెయ్యిరూపాయలుపెరిగి 85 వేలుగా నమోదయింది. అజ ఏకాదశి సందర్భంగానే ఈ కొనుగోళ్లకు డిమాండ్ ఏర్పడింది.

## అపోలో మైక్రో షేర్లు 1.86% జూమ్

**ముంబయి, ఆగస్టు 28:** ఏరోస్పేస్ డిఫెన్స్ రంగంలో కొనసాగుతున్న స్మాల్‌క్యాప్ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ షేర్లు 1.86రెట్లుపెరిగాయి. ఒక్కొ షేరు 106.90 రూపాయలుచొప్పున ట్రేడ్ అయింది. కంపెనీకి భారత్ డైనమిక్స్‌నుంచి కొత్త ఆర్డరు లభించడమే ఇందుక ఉకారణం. ఆర్డర్ విలువ 10.90కోట్లుగా ఉంది. అపోలో మైక్రోసిస్టమ్స్ షేర్లు గతనెలలో 11.60శాతం క్షీణించాయి. గడచిన రెండేళ్లలో కూడా 661శాతం లాభాల్లోనే ముగిసాయి. కంపెనీ మార్కెట్ విలువలు 3276.37 కోట్లుగా ఉంది. డిఆర్‌డిఒ సౌజన్యంతో కొత్త టెక్నాలజీని వృద్ధిచేసామని,ఇందుకోసం బిడిఎల్‌నుంచే కొత్త ఆర్డరు వచ్చిందని కంపెనీ స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదికిచ్చింది. ఇప్పటివరకూ తేలికపాటి టార్పెడోలకోసం కొత్త టెక్నాలజీని భారత్ డైనమిక్స్ సాయంతో అమలుచేసినట్లు తెలిపింది. 1985లో స్థాపించిన కంపెనీ డిజైన్ అభివృద్ధి, అసెంబ్లింగ్ రంగాల్లో మంచి అనుభవాన్ని సాధించింది. కస్టమ్స్ బిల్ట్ ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రో మెకానికల్ సొల్యూషన్స్‌లో చురుగ్గా పనిచేస్తోంది. ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ స్పేస్ రంగాలు ప్రైమరీ కస్టమర్లు కాగా రైల్వేలు, ఆటోమోటివ్, హోంల్యాండ్ సెక్యూరిటీ మార్కెట్లకు సేవలందిస్తోంది.




## రిలయన్స్ హాట్‌స్టార్ డీల్ ఒకే!

### రూ.70,350 కోట్ల డీల్‌ను ఖరారు చేసిన సిసిఐ

**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** రిలయన్స్ ఇండస్ట్రీస్, డిస్నీ భారత మీడియా ఆస్తులు కొనుగోలుకు జరిగిన డీల్‌ను కాంపిటీషన్‌కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదించింది. మొత్తం 70,350 కోట్ల డీల్ పూర్తిచేసుకోవచ్చని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనితో దేశంలోని వినోదరంగంలో భారీ మార్పులు, సవరణలు వస్తాయన్న అంచనాలుపెరిగాయి. రిలయన్స్ 47వ వార్షిక సమావేశానికి ఒకరోజు ముందే ఈ డీల్ ఖరారుకావడం విశేషం. రిలయన్స్, వయాకామ్ 18 మీడియా, డిజిటల్ 18 మీడియా, స్టార్ ఇండియా, స్టార్ టెలివిజన్‌సంస్థల విలీనానికి స్పష్టత ఏర్పడుతుంది. ఈ భారీ విలీనంతో భారత్‌లోనే అతిపెద్ద డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుంది. ఈజాయింట్ వెంచర్ మొత్తం 70,350 కోట్లుగా ఉంది. అంటే 8.5 బిలియన్ డాలర్లు. రిలయన్స్ ఈ కంపెనీలో అదనంగా 11,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చింది. దీనివల్ల కంపెనీ విస్తరణ అవకాశాలు కూడా పెరుగుతాయని చెపుతోంది. ఈ భారీ విలీనంతో ఇపుడు అంతర్జాతీయ సంస్థలయిన సోని, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ వంటి సంస్థలకు గట్టిపోటీ ఇస్తుందని నిపుణుల అంచనా. ఈ కొత్త కంపెనీకి నీతా అంబాని ఛైర్‌పర్సన్‌గా ఉంటారని, వాల్ట్‌డిస్నీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన ఉదయ్‌శంకర్ కొత్త వెంచర్‌లో వైస్‌ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని వినిపిస్తోంది. కొత్తకంపెనీలో పదిమంది సభ్యులుంటారు. రిలయన్స్ ఐదుగురు, డిస్నీ ముగ్గురు, ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్లు ఉంటారు. జాయింట్ వెంచర్‌ను రిలయన్స్ కంట్రోల్‌లోనే ఉంటుంది. 16.34శాతం రిలయన్స్, 46.82శాతం వయాకామ్18, 36.84శాతం డిస్నీ కంపెనీలకు వాటాలుంటాయి. కొత్తజాయింట్ వెంచర్‌లో సుమారు 120కిపైగా టివిఛానళ్లు, రెండు స్ట్రీమింగ్‌సర్వీసెస్ ఉంటాయి. అయితే సిసిఐ ప్రకటన రిల్ షేర్లపై పెద్దగా ప్రభావంచూపించలేదు. బుధవారం 2999వద్ద షేర్లుముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14